LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

www.localguidenews.com

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,271 | పేజీలు -12 | సోమవారం - 26 - అక్టోబర్ - 2026 | వెల రూ.2/-

సామాన్యుల కృషికి వందనం చేయడమే 'మన్ కీ బాత్'.. ఇది ఒక తీర్థయాత్ర లాంటిది: 12 ఏళ్ల ప్రస్థానంపై ప్రధాని మోదీ



12 ఏళ్లు పూర్తి చేసుకున్న 'మన్ కీ బాత్' రేడియో కార్యక్రమం

ఈ ప్రయాణం ఒక తీర్థయాత్ర లాంటిదని అభివర్ణించిన మోదీ

సామాన్యుల అసాధారణ కృషిని దేశం ముందుంచే గొప్ప అవకాశమని వెల్లడి

యుద్ధమా.. శాంతా?.. ఇరాన్ విషయంలో ట్రంప్ మాటలతో పెరిగిన ఉత్కంఠ!

ఇరాన్‌పై ఆదివారం రోజే దాడి చేసే అవకాశం ఉందన్న ట్రంప్

అదే సమయంలో ఓ మంచి ఒప్పందం కూడా సాధ్యమేనని వ్యాఖ్య

ఢిల్లీ,: అమెరికా, ఇరాన్ మధ్య కొనసాగుతున్న తీవ్ర ఉద్రిక్తతల నడుమ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై ఆదివారం సైనిక దాడి చేసే అవకాశం ఉందని,

30 నుంచి ఢిల్లీలో ఉండాలంటూ కాంగ్రెస్ ఎంపీలకు ఆదేశం

న్యూఢిల్లీ: ఓటర్ల జాబితాల్లో అక్రమాలు జరిగాయంటూ ప్రతిపక్ష ఇండియా కూటమి చేపడుతున్న నిరసనలను ఉధృతం చేసేందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక నిర్ణయం తీసుకున్నారు. అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1 వరకు మూడు రోజుల పాటు ఢిల్లీలోనే అందుబాటులో ఉండాలని పార్టీ ఎంపీలను కోరారు. భారత ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పనితీరుపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఈ ఆదేశాలు జారీ చేశారు.

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విదేశాల్లోనూ ఆదరణ పెరుగుతోంది – ఎంపీ రఘునందన్

సిద్దిపేటజిల్లా, : భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విదేశాల్లోనూ ఆదరణ పెరుగుతోందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. అమెరికాలోనూ అయ్యప్ప భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని పత్రికల్లో కథనాలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఆదివారం సిద్దిపేటలో ఘనంగా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించారు.

'ఓటును రక్షించండి, దేశాన్ని కాపాడండి'.. రాహుల్ పిలుపు

దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు నవంబర్ 1న ఢిల్లీలోని మెగా ర్యాలీ

లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు

ఈ మార్చ్ గురించి ప్రజలకు విస్తృతంగా తెలియజేసేలా ఉత్సాహంగా ప్రచారం

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వంపై 'ఓటు చోరీ' ఆరోపణలు చేస్తూ, దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదాన్ వేదికగా ఇండియా కూటమి నిర్వహించ తలపెట్టిన మెగా ర్యాలీలో పాల్గొనాలని కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. ఈ ర్యాలీకి విద్యార్థులు, రైతులు, కార్మికులు,

ఎల్‌నినో ప్రభావంతో ఎండలు 50 డిగ్రీలకు చేరే అవకాశం: మంత్రి తుమ్మల

- తాగునీటి కష్టాలు తలెత్తకుండా తమ ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కారానికి ముందస్తు చర్యలు చేపట్టాము
- దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నీటి నిల్వ పనులను మంత్రి తుమ్మల పరిశీలన
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాగునీటి గండం లేకుండా గోదావరి నీటిని నిల్వచేస్తున్నాము
- ఎల్‌నినో ప్రభావంతో ఎండలు 50 డిగ్రీలు చేరే అవకాశం ఉందని చెప్పారు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, : తాగునీటి కష్టాలు తలెత్తకుండా తమ ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఎల్‌నినో ప్రభావంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కారానికి ముందస్తు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఆదివారం దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నీటి నిల్వ పనులను మంత్రి తుమ్మల పరిశీలించారు. కుమ్మరి గూడెం వైపు ఒడ్డు నుంచి దుమ్ముగూడెం అవతల ఒడ్డుకు బోటులో చేరుకున్నారు. ఆనకట్టపైన ఒక మీటర్ ఎత్తున ఏర్పాటు చేస్తున్న ఇసుక బస్తాల పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. సూపర్ ఎల్‌నినో ప్రపంచానికి విపత్తులా మారిందని వెల్లడించారు.

గోదావరి నీటిని నిల్వచేస్తున్నాం..

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాగునీటి గండం లేకుండా గోదావరి నీటిని నిల్వచేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు. దుమ్ముగూడెం ఆనకట్టపై మీటర్ ఎత్తున నీరు నిలిచేలా ఇసుక బస్తాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఒక టీఎంసీ నీళ్లు నిల్వ చేసేలా పనులు సాగుతున్నాయని అన్నారు. ఎగువ నుంచి వరద ఉధృతి ఉన్నా ఇసుక బస్తాలు దెబ్బ తినకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.

ఎంతటి లక్ష్యమైనా భారత బలగాలను దాటిపోలేదు ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్

భారత బలగాలకు అందని లక్ష్యం లేదని ఎయిర్ చీఫ్ ఏపీ సింగ్ స్పష్టీకరణ

'ఆపరేషన్ సిందూర్'తో ఈ విషయం స్పష్టంగా నిరూపితమైందని వెల్లడి

స్వదేశీ ఆయుధాల శక్తి ప్రపంచానికి తెలిసివచ్చిందని వ్యాఖ్య

ఇండో-పసిఫిక్‌లో చైనా కదలికలపై నిరంతర నిఘా ఉంచామన్న ఎయిర్ చీఫ్

2047 నాటికి ఐఏఎఫ్ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన దళంగా మారుతుందని ధీమా

ఢిల్లీ,: భారత సాయుధ దళాలకు అందని లక్ష్యమంటూ ఏదీ లేదని, ఏ శత్రువైనా, ఏ ప్రాంతమైనా మన బలగాల పరిధిలోనే ఉందని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ స్పష్టం చేశారు. గతేడాది పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' ఈ విషయాన్ని

పాలమూరు ప్రాజెక్టు.. డీకే అరుణకి గుత్తా కీలక సూచన..

ఏపీకి 'అర్ణబ్' తుపాను ముప్పు.. యంత్రాంగం ఐదు రోజులు అప్రమత్తంగా ఉండాలి

'అర్ణబ్' తుపాను నేపథ్యంలో ఏపీకి హెచ్చరిక

వచ్చే ఐదు రోజులు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి ఆదేశం

కోస్తాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం

బుధవారం బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటనున్న తుపాను

ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని హోంమంత్రి అనిత విజ్ఞప్తి

అమరావతి,: ఏపీకి 'అర్ణబ్' తుపాను ముప్పు పొంచి ఉన్నందున రాష్ట్ర యంత్రాంగం రాబోయే ఐదు రోజుల పాటు పూర్తి అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. నేటి నుంచి కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని,

ఇప్పుడు స్థానిక ఎన్నికల పేరుమీద జరుగుతున్నది గ్యాంగ్ వార్ మాత్రమే



- రెండు కుటుంబాలకు చెందిన గ్యాంగులు రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నాయన్న విజయసాయి
- అధికార పార్టీ, పోలీసులు, రెవెన్యూ అధికారులు నామినేషన్లు చించేస్తున్నారని ఆరోపణ
- 2021 నాటి వైసీపీ అరాచకం కంటే పదింతల అరాచకం ఇప్పుడుందని విమర్శలు

జడ్పీ పీఠాలపై కూటమి కసరత్తు.. చంద్రబాబుతో భేటీ తర్వాతే క్లారిటీ!

- స్థానిక సంస్థల ఎన్నికలపై కూటమి పక్షాల సర్దుబాటు చర్చలు
- సీఎం చంద్రబాబు ఢిల్లీ నుంచి వచ్చిన తర్వాత జనసేన, బీజేపీ నేతలతో సమావేశం
- జడ్పీ ఛైర్మన్ స్థానాలపై రాష్ట్రస్థాయిలో సర్దుబాటు చర్చలు
- మొత్తం 28 జడ్పీ ఛైర్మన్, 659 జడ్పీటీసీ స్థానాలపై కూటమి కసరత్తు

అమరావతి, : స్థానిక సంస్థల ఎన్నికలపై కూటమి పక్షాల సర్దుబాటు చర్చలు కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో జడ్పీటీసీ, ఎంపీటీసీ సీట్ల సర్దుబాటుపై కూటమి నేతలు కసరత్తు చేస్తున్నారు. సీఎం చంద్రబాబు ఢిల్లీ నుంచి వచ్చిన తర్వాత జనసేన, బీజేపీ నేతలతో సమావేశమై ఈ విషయంపై చర్చించనున్నారు. ఈ భేటీ తర్వాత ఆయా పదవులపై ఓ క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంది. జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల సర్దుబాటు బాధ్యతను స్థానిక నేతలకు రాష్ట్ర నాయకులు అప్పగించారు. జడ్పీ ఛైర్మన్ స్థానాలపై రాష్ట్రస్థాయిలోసర్దుబాటు చర్చలు జరుగుతున్నాయి. తమకు ఎనిమిది జడ్పీ స్థానాలు కావాలని జనసేన కోరిన విషయం తెలిసిందే. జనసేనకు 6 జడ్పీ ఛైర్మన్ స్థానాలు కేటాయించే

ఏపీ వైపు దూసుకొస్తున్న 'అర్ణబ్'.. అధికారులను అప్రమత్తం చేసిన చంద్రబాబు



ఏపీకి 'అర్ణబ్' తుపాను ముప్పు

అక్టోబర్ 28న బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం

తీరం దాటే సమయంలో

గంటకు 140 కి.మీ వేగంతో పెనుగాలులు

భారీ వర్ష సూచనతో అప్రమత్తమైన ప్రభుత్వం,

రంగంలోకి ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు

తుఫాను సన్నద్ధతపై సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష

అమరావతి, : బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం 'అర్ణబ్' తుపానుగా బలపడుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, సహాయక కార్యక్రమాలపై ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, డీజీపీ హరీశ్ గుప్తా, వివిధ జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీ అధికారులతో పాటు వ్యవసాయ, విద్యుత్, ఇరిగేషన్, హోం, వైద్యారోగ్య, పౌరసరఫరాలు, పురపాలక, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

విశాఖకు 870 కి.మీ దూరంలో తీవ్ర వాయుగుండం.. ఐఎండీ అప్ డేట్



- బంగాళాఖాతంలో బలపడిన వాయుగుండం
- దశలవారీగా బలపడి అతి తీవ్ర తుపానుగా మారే అవకాశం
- అక్టోబర్ 28న బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే సూచన
- గంటకు 140 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని అంచనా
- మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ప్రభుత్వం హెచ్చరిక

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ బ్యిభాషా దినపత్రిక
www.localguidenews.com

సామాన్యుల కృషికి వందనం చేయడమే 'మన్ కీ బాత్'.. ఇది ఒక తీర్థయాత్ర లాంటిది: 12 ఏళ్ల ప్రస్థానంపై ప్రధాని మోదీ

ఢిల్లీ,: తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన అనుభవాలను పంచుకున్నారు. ఈ ప్రయాణం తనకు ఒక 'తీర్థయాత్ర' లాంటిదని, దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో సామాన్యులు చేస్తున్న అసాధారణమైన కృషిని గౌరవించుకునే మార్గమని ఆయన అభివర్ణించారు. నేడు ప్రసారమైన 139వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో మాట్లాడుతూ, ఈ ప్రయాణంలో తనకు తోడుగా నిలిచి, స్ఫూర్తినిచ్చిన శ్రోతలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "పన్నెండేళ్ల క్రితం, విజయదశమి పర్వదినాన మనం 'మన్ కీ బాత్' ప్రారంభించాం. అప్పటి నుంచి మన ప్రయాణం నిరంతరాయంగా కొనసాగుతోంది. ఈ ప్రయాణంలో మీరంతా సహ ప్రయాణికులుగా, స్ఫూర్తిదాతలుగా ఉన్నారు. శతాబ్దాలుగా మన దేశంలో తీర్థయాత్రల సంప్రదాయం ఉంది. దేశ ప్రజల కృషిని దగ్గర నుంచి అర్థం చేసుకోవడానికి, వారి సేవలకు వందనం చేయడానికి 'మన్ కీ బాత్' నాకు ఒక తీర్థయాత్ర కన్నా తక్కువేమీ కాదు. సమాజం కోసం, దేశం కోసం జీవించే వ్యక్తులు స్వయంగా పుణ్యక్షేత్రాల వంటివారు " అని ప్రధాని పేర్కొన్నారు. దేశంలోని సామాన్య ప్రజల కృషినీ, ధైర్యాన్ని, అంకితభావాన్ని, సేవా స్ఫూర్తిని చాటి చెప్పేందుకు 'మన్ కీ బాత్' ఒక అద్భుతమైన అవకాశమని ప్రధాని వివరించారు. ఈ 12 ఏళ్లలో, సమాజం దృష్టికి రాని ఎందరో మహానుభావుల అసాధారణమైన పనులను ఈ కార్యక్రమం ద్వారా దేశం ముందుంచామని గుర్తుచేశారు. "ఈ కార్యక్రమం ద్వారా నేను ఒకరకంగా మన దేశ ప్రజల శక్తికి నివాళులు అర్పిస్తున్నాను. దేశంలోని ప్రతి కుటుంబంతోనూ అనుబంధం పెంచుకునే అవకాశం నాకు లభించింది" అని తెలిపారు. చాలా మంది ప్రజలు తనకు సందేశాలు పంపుతూ.. 'మన్ కీ బాత్' వింటున్నప్పుడు, తమ మధ్యలో ఒక కుటుంబ సభ్యుడిగా కూర్చుని మాట్లాడుతున్నట్లు అనిపిస్తుందని చెబుతుంటారని మోదీ ఆనందం వ్యక్తం చేశారు. "శ్రోతలైన మీ అందరి ఆత్మీయత, అనురాగం నాకు నిజంగా అమూల్యమైన ఆస్తి" అని ప్రధాని భావోద్వేగంగా అన్నారు. తొలి 'మన్ కీ బాత్' కార్యక్రమం 2014 అక్టోబర్ 3న విజయదశమి రోజున ఆకాశవాణి, దూరదర్శన్ నెట్‌వర్క్‌లలో ప్రసారమైన విషయం తెలిసిందే.

యుద్ధమా.. శాంతా?.. ఇరాన్ విషయంలో ట్రంప్ మాటలతో పెరిగిన ఉత్కంఠ!

మొదటి పేజీ తరువాయి

ఇరాన్‌పై ఆదివారం సైనిక దాడి చేసే అవకాశం ఉందని, అదే సమయంలో ఓ పెద్ద దౌత్య ఒప్పందం కుదిరేందుకూ ఆస్కారం ఉందని పేర్కొన్నారు. ఆయన మాటలతో రాబోయే పరిణామాలపై ప్రపంచవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ఫ్లోరిడాలో మధ్యంతర ఎన్నికల్లో తన ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. ఇరాన్‌పై దాడి చేసే ప్రణాళికలు ఏమైనా ఉన్నాయా అని విలేకరులు ప్రశ్నించగా.. ఆయన ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. "సైనిక ప్రణాళికల గురించి నేను బయటకు చెప్పను. కానీ, బహుశా రేపే దాడి ఉండొచ్చు. నాకు ఆ అవకాశం ఉంది. అదే సమయంలో, ఓ మంచి, పెద్ద, అందమైన ఒప్పందం కుదిరేందుకూ ఆస్కారం ఉంది" అని ట్రంప్ తెలిపారు. ఇరాన్ ఒక ఒప్పందం చేసుకోవాలని కోరుకుంటోందని, అయితే ఆ ఒప్పందానికి వారు కట్టుబడి ఉంటారా అన్నదే అసలు సమస్య అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఒకరోజు ముందే ట్రంప్ మాట్లాడుతూ.. ఇరాన్‌పై గతంలో అమెరికా నిర్వహించిన సైనిక ఆపరేషన్ల పేరును ప్రస్తావిస్తూ "మరో చిన్న 'ఎపిక్ ఫ్యూరీ' ఉండొచ్చు" అని సంకేతాలు ఇచ్చారు. వారాంతంలో దాడి జరిగే అవకాశం ఉందని ఒక అమెరికా రాయబారి కూడా సూచించడం ఈ వ్యాఖ్యలకు బలం చేకూర్చింది. ఈ ఏడాది ప్రారంభంలో అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై ఉమ్మడిగా దాడులు చేయడంతో ఈ ఘర్షణ వాతావరణం మొదలైంది. అనంతరం జూన్‌లో ఇరు దేశాల మధ్య కుదిరిన ఒక తాత్కాలిక ఒప్పందం విఫలం కావడంతో అప్పటి నుంచి ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయిలో కొనసాగుతున్నాయి. ఇరాన్ అణ్వాయుధాన్ని సొంతం చేసుకోకుండా నిరోధించడమే తమ ప్రధాన లక్ష్యమని, గతంలో తీసుకున్న చర్యలు కూడా అందులో భాగమేనని ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు.

30 నుంచి ఢిల్లీలో ఉండాలంటూ కాంగ్రెస్ ఎంపీలకు ఆదేశం

మొదటి పేజీ తరువాయి

భారత ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పనితీరుపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఈ ఆదేశాలు జారీ చేశారు. పార్టీ ఎంపీలకు పంపిన సందేశంలో అక్టోబర్ 30, 31, నవంబర్ 1 తేదీల్లో ఢిల్లీలో ఉండాలని ఖర్గే సూచించారు. 'ఓటు చోరీ' ఆరోపణలు, భారత ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు సంబంధించి వెలుగులోకి వచ్చినట్లు ప్రతిపక్షాలు పేర్కొంటున్న అక్రమాలపై కొనసాగుతున్న నిరసనల నేపథ్యంలో ఎంపీలంతా అందుబాటులో ఉండాలని ఆ సందేశంలో పేర్కొన్నారు. నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో 'ఓటును కాపాడండి.. దేశాన్ని కాపాడండి' నినాదంతో భారీ ర్యాలీ నిర్వహించేందుకు కాంగ్రెస్, ఇండియా కూటమి సిద్ధమవుతున్నాయి. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలను సమీకరించాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది.

నవంబర్ 1న 'ఢిల్లీ చలో' మార్చ్

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించిన వివరాల ప్రకారం, అక్టోబర్ 30న ఢిల్లీలో ప్రతిపక్ష నేతలు, ఎంపీలతో కలిసి ఒక మాక్ పార్లమెంట్ నిర్వహించనున్నారు. ఇందులో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై ప్రతిపక్షాలు తమ అభ్యంతరాలను వ్యక్తం చేయనున్నాయి. అనంతరం నవంబర్ 1న 'ఢిల్లీ చలో' మార్చ్ నిర్వహించి రామ్‌లీలా మైదానంలో జరిగే భారీ సభలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో కనీసం 10 లక్షల మంది పాల్గొనేలా సమీకరణ చేపట్టాలని కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా ఈ ర్యాలీలో పాల్గొనాలని విద్యార్థులు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత, వ్యాపారులకు పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాల నుంచి పేర్లను తొలగించారని, నిబంధనలు ఉల్లంఘించారని ఆయన ఆరోపించారు. ఈ అంశాలపై ప్రశ్నించిన వారిపై బలప్రయోగం జరిగిందని కూడా పేర్కొన్నారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ, ఎన్నికల నిర్వహణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ఎన్నికల సంఘం నుంచి జవాబుదారీతనం కోరుతూ ఇండియా కూటమి ఈ నిరసనలను కొనసాగిస్తోంది. నవంబర్ 1న జరగనున్న ర్యాలీకి వివిధ ప్రతిపక్ష పార్టీల మద్దతు, ప్రజల స్పందన ఎలా ఉంటాయన్నది రాజకీయంగా కీలకంగా మారనుంది.

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విదేశాల్లోనూ ఆదరణ పెరుగుతోంది - ఎంపీ రఘునందన్

మొదటి పేజీ తరువాయి

ఆదివారం సిద్దిపేటలో ఘనంగా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించారు. కొండ మల్లయ్య గార్డెన్‌లో బీజేపీ సీనియర్ నేత దూది శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంపీ రఘునందన్ రావు పాల్గొని, మాట్లాడారు. భారతదేశం అంటేనే గొప్ప సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా అందరూ ఒక్కచోట చేరడం సంతోషకరమని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌కే పరిమితం కాకుండా బైర్-2 నగరాల్లోనూ అలయ్ బలయ్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా కలిసి మెలిసి ఉండటమే అలయ్ బలయ్ స్ఫూర్తి అని చెప్పారు. ఇస్లామిక్ దేశాలైన గల్ఫ్ దేశాల్లోనూ బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. దేశాలు మారినా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అభిమానం తగ్గడం లేదని ఎంపీ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయ సంస్కృతి విస్తరిస్తుండటం మనకు గర్వకారణమని అన్నారు. కుల, మత భేదాలు పక్కనపెట్టి ప్రజల మధ్య ఆత్మీయతను పెంచే కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.

'ఓటును రక్షించండి, దేశాన్ని కాపాడండి'.. రాహుల్ పిలుపు

మొదటి పేజీ తరువాయి



ఈ ర్యాలీకి విద్యార్థులు, రైతులు, కార్మికులు, మహిళలు, యువకులు, వ్యాపారులు అందరూ తరలిరావాలని కోరారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించారని, నిబంధనలు ఉల్లంఘించారని, ప్రశ్నలు అడిగిన వారిపై లాఠీచార్జీలు చేశారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఓట్లు దొంగిలిస్తున్నారని, ఏ పరిస్థితుల్లోనూ దీన్ని సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మార్చ్ గురించి ప్రజలకు విస్తృతంగా తెలియజేసేలా ఉత్సాహంగా ప్రచారం చేస్తున్నందుకు బీజేపీకి, దాని మిత్రపక్షాలకు ఆయన వ్యంగ్యంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో అవకతవకలు జరిగాయని 'ఓటు చోరీ'కి పాల్పడ్డారంటూ నిరసిస్తూ నిర్వహిస్తున్న 'ఢిల్లీ చలో' మార్చ్ ముగింపు వేడుకగానే ఈ మెగా ర్యాలీ ఉంటుందని ప్రతిపక్ష నేతలు తెలిపారు. ఈ ర్యాలీలో కనీసం లక్ష మందికి పైగా పాల్గొంటారని, ప్రజాస్వామ్యాన్ని అణచివేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఇది బలమైన సందేశాన్ని ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. మరోవైపు నవంబర్ 1న ఈ ర్యాలీ నిర్వహించడంపై బీజేపీ తీవ్రంగా మండిపడింది. 1984 నాటి సిక్కు వ్యతిరేక అల్లర్ల బాధితుల క్షతగాత్ర హృదయాలపై రాహుల్ గాంధీ ఉప్పు చల్లుతున్నారని, సిక్కుల మనోభావాలతో క్రూరమైన చెలగాటం ఆడుతున్నారని బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. అంతేకాకుండా ఈ మార్చ్ వల్ల తమ వ్యాపారాలకు నష్టం వాటిల్లుతుందని కొన్ని వ్యాపార వర్గాలు కోరినప్పటికీ రాహుల్ గాంధీ పట్టించుకోకుండా దీన్ని కొనసాగిస్తున్నారని బీజేపీ ఆరోపించింది.

ఎంతటి లక్ష్యమైనా భారత బలగాలను దాటిపోలేదు -ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్

మొదటి పేజీ తరువాయి

గతేడాది పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' ఈ విషయాన్ని ప్రపంచానికి స్పష్టంగా నిరూపించిందని ఆయన అన్నారు. అక్టోబర్ 31న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో పీటీఐకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఆపరేషన్‌తో భారత వాయుసేన వ్యూహాత్మకంగా ముందడుగు వేసి, ఉగ్రవాదులను కోలుకోలేని దెబ్బ తీసిందని ఆయన వివరించారు. గతేడాది మే నెలలో పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టామని ఏపీ సింగ్ గుర్తుచేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా 1,200 కిలోమీటర్ల వెడల్పు, 200 కిలోమీటర్ల లోతు వరకు విస్తరించి ఉన్న ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై నిర్దిష్ట దాడులు చేశామని తెలిపారు. ఈ దాడుల ద్వారా ఏ ప్రదేశమైనా ఐఏఎఫ్ పరిధికి అతీతం కాదని తేల్చిచెప్పినట్లు అయిందన్నారు. ఆపరేషన్‌లో ఒక్క సామాన్య పౌరుడికి కూడా హాని కలగకుండా 'జీరో కొలేటరల్ డ్యామేజ్' సూత్రాన్ని కచ్చితంగా పాటించామని ఆయన గర్వంగా చెప్పారు. ఈ ఆపరేషన్ విజయవంతం కావడం వెనుక కేవలం ఒక ఆయుధం లేదా ఒక విమానం మాత్రమే లేదని, కచ్చితమైన ఇంటెలిజెన్స్, నెట్‌వర్క్డ్ ఆపరేషన్స్, స్టాండ్-ఆఫ్ ఆయుధాలు, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్, బహుళ-స్థాయి గగనతల రక్షణ వ్యవస్థల సమన్వయం ఉందని ఏపీ సింగ్ విశ్లేషించారు. ముఖ్యంగా, పాకిస్తాన్ సైన్యం ప్రయోగించిన డ్రోన్లు, ఇతర ఆయుధాలను మన స్వదేశీ గగనతల రక్షణ వ్యవస్థ సమర్థవంతంగా ఎదుర్కొందని అన్నారు. ఈ ఆపరేషన్‌లో కొన్ని స్వదేశీ ఆయుధ వ్యవస్థలు అద్భుతంగా పనిచేసి, శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లి పెను నష్టాన్ని కలిగించాయని తెలిపారు. స్వదేశీ ఉత్పత్తి రక్షణ రంగాన్ని ఆధునికీకరించడమే కాకుండా, భారతదేశ వ్యూహాత్మక స్వావలంబనను బలోపేతం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రపంచ అనిశ్చితి నేపథ్యంలో, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారతదేశ సామర్థ్యాలను ప్రదర్శించడం జాతీయ భద్రతకు చాలా కీలకమని ఎయిర్ చీఫ్ మార్షల్ అభిప్రాయపడ్డారు. ఆ వనరులు అధికంగా ఉండే ప్రాంతంలో చైనా సైనిక విస్తరణపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళన పెరుగుతోందని, ఈ నేపథ్యంలో భారత వాయుసేన పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని చెప్పారు. ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని కాపాడటానికి క్వాడ్ భాగస్వాములైన అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్‌లతో కలిసి భారత్ పనిచేస్తోందని తెలిపారు. ఇటీవల ఆస్ట్రేలియా, మలేషియా, థాయ్‌లాండ్‌లలో ఐఏఎఫ్ జరిపిన విన్యాసాలు సుదూర, సముద్ర గగనతల కార్యకలాపాలలో అమూల్యమైన అనుభవాన్ని అందించాయని ఆయన వివరించారు. 'వికసిత భారత్ 2047' జాతీయ దార్శనికతకు అనుగుణంగా ఐఏఎఫ్ దీర్ఘకాలిక ప్రణాళికలు ఉన్నాయని ఏపీ సింగ్ తెలిపారు. 2047 నాటికి భారత వాయుసేనను ప్రపంచంలోనే అత్యంత సమర్థవంతమైన, వినూత్నమైన, సాంకేతికంగా స్వావలంబన కలిగిన బహుళ-డొమైన్ ఏరోస్పేస్ శక్తిగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశానికి రక్షణ, భద్రత పునాదులని, ఆ లక్ష్య సాధనలో ఐఏఎఫ్ తన పూర్తి పాత్రను పోషిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఏపీ వైపు దూసుకొస్తున్న 'అర్ణబ్'.. అధికారులను అప్రమత్తం చేసిన చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, డీజీపీ హరీశ్ గుప్తా, వివిధ జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీ అధికారులతో పాటు వ్యవసాయ, విద్యుత్, ఇరిగేషన్, హోం, వైద్యారోగ్య, పౌరసరఫరాలు, పురపాలక, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, పక్కా ప్రణాళికతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, ప్రస్తుతం విశాఖపట్నానికి తూర్పు ఆగ్నేయంగా 850 కిలోమీటర్లు, కాకినాడకు 930 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్న వాయుగుండం వేగంగా బలపడుతోంది. ఇది అక్టోబర్ 26 ఉదయానికి తుపానుగా, అదే రోజు రాత్రికి తీవ్ర తుపానుగా, 27వ తేదీ నాటికి అతి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అక్టోబర్ 28న ఉదయం నుంచి మధ్యాహ్నం లోగా బాపట్ల--విశాఖపట్నం మధ్య తీరం దాటవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుత అంచనాల ప్రకారం కోనసీమ--యానాం--కాకినాడ తీర ప్రాంతంలో తీరం దాటే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. తుపాను తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని, కొన్ని సందర్భాల్లో గాలి వేగం గంటకు 140 కిలోమీటర్ల వరకు చేరవచ్చని హెచ్చరించారు.

భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు

తుపాను ప్రభావంతో అక్టోబర్ 27, 28 తేదీల్లో ఉత్తరాంధ్ర, మధ్య కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలపై గాలులు, వర్షాల ప్రభావం తీవ్రంగా ఉంటుందని అంచనా వేశారు. అనకాపల్లి జిల్లాలో అత్యధికంగా సగటున 292.55 మి.మీ., అల్లూరి సీతారామరాజు జిల్లాలో 281.17 మి.మీ., విశాఖపట్నంలో 253.87 మి.మీ., శ్రీకాకుళంలో 249.18 మి.మీ. వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఐదు రోజుల సగటు వర్షపాతం 95 మి.మీ.గా ఉంటుందని అంచనా వేశారు.

చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

సమీక్ష సందర్భంగా సీఎం చంద్రబాబు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారుల బోట్లన్నీ వెంటనే తీరానికి తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సహాయక చర్యల కోసం రాష్ట్రంలో 10 ఎన్‌డీఆర్ఎఫ్, 11 ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు అధికారులు తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యుత్ పునరుద్ధరణకు అవసరమైన సామగ్రితో బృందాలను సిద్ధంగా ఉంచాలన్నారు. భారీ వర్షాల వల్ల వచ్చే వరద నీటిని రిజర్వాయర్లలోకి మళ్లించి, నీటిని నిల్వ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. తుపాను తీవ్రత దృష్ట్యా ప్రజలు, అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, సముద్రం అల్లకల్లోలంగా ఉంటున్నందున ఎవరూ వేటకు వెళ్లవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

పాలమూరు ప్రాజెక్టు.. డీకే అరుణకి గుత్తా కీలక సూచన..

నల్లగొండ: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించేలా బీజేపీ ఎంపీ డీకే అరుణ కృషి చేయాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. ఈ ప్రాజెక్టు విషయంలో డీకే అరుణ మాట్లాడిన మాటలు సరికావని విమర్శలు గుప్పించారు. నల్లగొండలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా.. ఏ జిల్లా నీరు ఆ జిల్లాకే పరిమితం కావాలంటే కర్ణాటక నుంచి దిగువకు చుక్క నీరు కూడా రాదని గుత్తా వ్యాఖ్యానించారు. ఏఎంఆర్పీ ద్వారా ఏడాది పొడవునా 30 టీఎంసీల నీటిని హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల్లో దశాబ్దాలుగా వేధిస్తున్న ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించేందుకు డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును చేపట్టినట్లు గుత్తా పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సూచనల మేరకే ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు కృష్ణా పరివాహక ప్రాంతంలోని ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యం వహించాయని విమర్శించారు. నీటి పంపకాల విషయంలో వివాదాలకు దిగితే నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల రైతాంగమే నష్టపోతుందని గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.

ఏపీకి 'అర్ణబ్' తుపాను ముప్పు.. యంత్రాంగం ఐదు రోజులు అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

నేటి నుంచి కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు, అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. అమరావతిలో మాట్లాడిన మంత్రి అనిత.. తుపాను తీరుతెన్నులను వివరించారు. ఈ తుపాను బుధవారం బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉందని, ఆ సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని తెలిపారు. మంగళ, బుధవారాల్లో వర్షాల తీవ్రత అధికంగా ఉంటుందని పేర్కొన్నారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. ప్రమాదకరమైన హోర్డింగులను వెంటనే తొలగించాలని, తీరప్రాంత ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని, పర్యాటకులను బీచ్‌లకు అనుమతించవద్దని స్పష్టం చేశారు. రైతులు, సాధారణ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హోంమంత్రి విజ్ఞప్తి చేశారు. సముద్రపు అలల వద్ద సెల్ఫీలు వంటి సాహసాలు చేయవద్దని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని, కేవలం విపత్తుల నిర్వహణ సంస్థ జారీచేసే అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని కోరారు.

జడ్పీ పీఠాలపై కూటమి కసరత్తు.. - చంద్రబాబుతో భేటీ తర్వాతే క్లారిటీ!

మొదటి పేజీ తరువాయి

తమకు ఎనిమిది జడ్పీ స్థానాలు కావాలని జనసేన కోరిన విషయం తెలిసిందే. జనసేనకు 6 జడ్పీ ఛైర్మన్ స్థానాలు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. తమకు రెండు స్థానాలు ఇవ్వాలని బీజేపీ కోరుతోంది. బీజేపీకి జడ్పీ ఛైర్మన్ స్థానాలు దక్కే అవకాశం లేదని ప్రచారం జరుగుతోంది. మొత్తం 28 జడ్పీ ఛైర్మన్, 659 జడ్పీటీసీ స్థానాలపై కూటమి కసరత్తు చేస్తోంది. 660 ఎంపీపీ, 9,829 ఎంపీటీసీ స్థానాలపై అవగాహన కుదరాల్సి ఉంది. అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జడ్పీ స్థానాలను జనసేనకు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. మరో 4 జడ్పీ ఛైర్మన్ స్థానాలను కూడా జనసేనకు కేటాయించే ఛాన్స్ ఉంది. ఆదివారం రాత్రికి కూటమి పక్షాలు పోటీ చేసే జాబితాపై ఉమ్మడిగా ప్రకటన చేసే అవకాశాలు ఉన్నాయి.

ఇప్పుడు స్థానిక ఎన్నికల పేరుమీద జరుగుతున్నది గ్యాంగ్ వార్ మాత్రమే



అమరావతి,: ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల పేరుతో జరుగుతున్నది ఎన్నికలు కాదని, కేవలం గ్యాంగ్ వార్ మాత్రమేనని ఆయన ధ్వజమెత్తారు. రెండు కుటుంబాలకు చెందిన గ్యాంగులు రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తున్నాయని ఆరోపించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల పేరుమీద జరుగుతున్నది గ్యాంగ్ వార్ మాత్రమే. బీహార్‌ను మించి పోయి, రెండు కుటుంబాలకు చెందిన ఒక హిందూ కుల గ్యాంగ్, మరో మైనారిటీ మతానికి చెందిన గ్యాంగ్‌లు మన రాష్ట్రాన్ని రావణ కాష్టం చేస్తున్నాయి" అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రెండు కుటుంబ గ్యాంగులకు అధికారం దక్కకుండా చేస్తే తప్ప ఏపీలో ప్రజలకు రక్షణ ఉండదని స్పష్టం చేశారు. రాష్ట్రానికి అభివృద్ధి కేవలం మూడవ ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ వలనే సాధ్యమవుతుందని, అదే ఏపీకి శరణ్యమని విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. "అధికార పార్టీ, పోలీసులు, రెవెన్యూ అధికారులు.. ఈ ముగ్గురు కలిసి ఒక కూటమిగా ఏర్పడి, స్థానిక ఎన్నికల్లో పోటీపడి నామినేషన్లు చించేస్తున్నారు" అని విమర్శించారు. 2021లో వైసీపీ చేసిన అరాచకం కంటే పదింతలు ఎక్కువ అరాచకం ఈ రోజు స్థానిక సంస్థల ఎన్నికల్లో కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు.

విశాఖకు 870 కి.మీ దూరంలో తీవ్ర వాయుగుండం.. ఐఎండీ అప్ డేట్

అమరావతి,: ఆగ్నేయ, తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారింది. ఇది దశలవారీగా బలపడి "అతి తీవ్ర తుపాను"గా మారి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొచ్చే ప్రమాదం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నెల 28వ తేదీ ఉదయం బా

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకమల్ల రెండెడ్డి

బ్రాహ్మణ నాయకత్వం అంటే అత్యంత విలువైన సంస్కార వంతమైన ప్రవర్తన కలిగి ఉండాలి

బ్రాహ్మణ ఆదబిడ్డల ఆత్మగౌరవ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ.

సమాజ హితమే బ్రాహ్మణ అభిమతం.

మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజ్ శ్రీనివాస్ అనుచిత ప్రవర్తన పట్ల సమాజంలో వ్యతిరేకతకు సంబంధించి బ్రాహ్మణ, తదితర సామాజిక సంఘాలతో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సుదీర్ఘమైన చర్చలు చేశారు.దాదాపు గంటన్నరకు పైగా సాగిన ఈ సమీక్షా కార్యక్రమంలో సామాజిక సమరసత పూర్వ అధ్యక్షులు డా,, వంశ తిలక్, జాంబవ సేన అధ్యక్షులు చింత స్వామి మాదిగ డా.,యజ్ఞం పవన్ కుమార్ శర్మ, పోచంపల్లి రమణారావు ,రజినిరావు , జ్యోతి కులకర్ణి, ఆవునూరి రమణారావు, నైషధం సత్యనారాయణమూర్తి , గుడా రాజేశ్వరరావు, రుద్రవీణ బాలసుబ్రమణ్యం , గంపరామారావ్, వురే ప్రసాద్ రావు, , రవికిరణ్ , గూడ జయరాం, బాలు మహేంద్ర తదితర నాయకులు పాల్గొన్నారు.ఇటీవల కాలంలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసరాజ్ శ్రీనివాస్ చేసినటువంటి అసభ్యకర అవమానకర వ్యాఖ్యల పట్ల మన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు స్పందిస్తూ ఇటువంటి అనాగరిక ప్రవర్తనలను తాను సమర్థించనని..ఒక పదవి వచ్చిన వ్యక్తి హుందాగా అందరిని కలుపుకుపోతూ... గౌరవప్రదంగా ప్రజలకు సేవ చేయాలనీ..బ్రాహ్మణ నాయకత్వం అంటే అత్యంత విలువైన, సంస్కారవంతమైన ప్రవర్తన కలిగి ఉండాలని అన్నారు. ఇటువంటి తప్పుడు జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేసిన బసవరాజ్ శ్రీనివాస్ విషయంలో తప్పకుండా చర్యలు ఉంటాయని ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బ్రాహ్మణుల స మగ్ర అభివృద్ధి కోసం, వారి ఆత్మ గౌరవం నిలబెట్టడం కోసం, బ్రాహ్మణులు మళ్లీ వారి పూర్వ వైభవం సాధించడానికి అహర్నిశలు కృషి చేస్తుందని... ఈ క్రమంలో సమాజ హితమే బ్రాహ్మణ అభిమతం అని చాటి చెప్పే దిశలో తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదిక , తెలంగాణ లీడర్స్ కౌన్సిల్, మరికొన్ని సంస్థల పక్షాన డాక్టర్ యజ్ఞం పవన్ కుమార్ శర్మ తదితర మిత్రులు చేపట్టిన ఆడబిడ్డల ఆత్మగౌరవ యాత్రకి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందనని తెలియజేస్తూ.. ఆడబిడ్డల ఆత్మగౌరవ యాత్ర పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. భవిష్యత్తులో ఏ రకమైనటువంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలననీ... ఎవరు హద్దు దాటి ప్రవర్తించినా.అనుచితంగా ప్రవర్తించినా తాను సహించనీ... బ్రాహ్మణుల గౌరవ పరిరక్షణకు తాను కట్టుబడి ఉన్నాననీ..ఈ విషయంలో ఎవరు పొరపాటు చేసినా క్షమించేది లేదని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

అమెరికాలో రెండు పతకాలు సాధించిన భద్రాచలం పవర్లిఫ్టర్‌కు ఘన స్వాగతం

శంషాబాద్ విమానాశ్రయంలో డీ వీ శంకర్రావుకు ఆత్మీయ సత్కారం

భద్రాచలం, లోకల్ గైడ్ న్యూస్ : అమెరికాలో జరిగిన ప్రపంచ పవర్లిఫ్టింగ్ పోటీల్లో రెండు పతకాలు సాధించి భారతదేశ కీర్తి ప్రతిష్ఠలను అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన పవర్లిఫ్టింగ్ క్రీడాకారుడు డి.వి. శంకర్రావుకు స్వదేశానికి తిరిగి రాగానే శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ఆయన కోచ్ జి.వి. రామిరెడ్డి, కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు విమానాశ్రయానికి చేరుకుని పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. 74 ఏళ్ల వయస్సులోనూ అసాధారణ క్రీడా ప్రతిభను ప్రదర్శించిన శంకర్రావు అమెరికాలో జరిగిన ప్రపంచ క్లాసిక్ పవర్లిఫ్టింగ్ పోటీల్లో కాంస్య పతకాన్ని, ప్రపంచ ఎక్విప్డ్ పవర్లిఫ్టింగ్ పోటీల్లో రజత పతకాన్ని సాధించి సత్తా చాటారు. వయస్సుతో సంబంధం లేకుండా పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధనతో అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం ఆయన అంకితభావానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా శంకర్రావు సాధించిన విజయాల పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అంతర్జాతీయ వేదికపై భారతదేశ పతాకాన్ని గౌరవంగా నిలబెట్టి రెండు పతకాలతో స్వదేశానికి తిరిగి రావడం భద్రాచలం ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు. శంకర్రావు విజయాల్లో ఆయన కఠోర శ్రమతో పాటు కోచ్ జి.వి. రామిరెడ్డి అందించిన శిక్షణ, మార్గదర్శకత్వం కీలక పాత్ర పోషించాయని పలువురు అభినందించారు. క్రీడాకారుడిలోని ప్రతిభను గుర్తించి అంతర్జాతీయ పోటీలకు సిద్ధం చేయడంలో కోచ్ అందించిన ప్రోత్సాహం ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులోనూ శంకర్రావు మరిన్ని విజయాలు సాధించి భద్రాచలం ప్రాంతానికి మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని సిటీ స్టైల్ జిమ్ సభ్యులు, క్రీడాభిమానులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షించారు. విజయానికి వయస్సు అడ్డంకి కాదని శంకర్రావు నిరూపించారని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు.

31 గిన్నిస్ ప్రపంచ రికార్డులతో చరిత్ర సృష్టించిన..గీతం పూర్వ విద్యార్థిని

-ఒరిగామి, పేపర్ ఆర్ట్‌లో అసాధారణ ప్రతిభ.. కుటుంబ సభ్యులతో కలిసి ప్రపంచ రికార్డుల పరంపర

పఠాన్ చేరు, అక్టోబర్ 25 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లోని స్కూల్ ఆఫ్ టెక్నాలజీ పూర్వ విద్యార్థిని శివాలి శ్రీవాస్తవ (2016–2020 బ్యాచ్) అసాధారణ ఘనతను సాధించారు. ఆమె ఇప్పటివరకు మొత్తం 31 గిన్నిస్ ప్రపంచ రికార్డులను సాధించి అరుదైన మైలురాయిని చేరుకున్నట్లు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. శివాలి తన తల్లిదండ్రులు కవితా శ్రీవాస్తవ, అనిల్ శ్రీవాస్తవలతో కలిసి ఇటీవల మరో గిన్నిస్ ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నారు. చేతితో తయారు చేసిన 3 వేల కాగితపు బొమ్మల అతిపెద్ద ప్రదర్శనకు సంబంధించిన ఈ రికార్డు అధికారికంగా గుర్తింపు పొందింది. దీంతో శ్రీవాస్తవ కుటుంబం సాధించిన గిన్నిస్ ప్రపంచ రికార్డుల సంఖ్య 31కి చేరింది. ఈ ఘనతతో శివాలి భారతదేశంలో అత్యధిక గిన్నిస్ ప్రపంచ రికార్డులు సాధించిన వ్యక్తిగా నిలిచారని ప్రకటన పేర్కొంది. ఒరిగామి, పేపర్ ఆర్ట్‌లో తన అసాధారణ ప్రతిభకు గుర్తింపు పొందిన శివాలి.. సృజనాత్మకతను అంకితభావం, కచ్చితత్వం, పట్టుదలతో మేళవిస్తూ విజయవంతమైన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. తల్లిదండ్రులతో కలిసి ఎంతో శ్రమతో లక్షలాది కాగితపు కళాఖండాలను చేతితో రూపొందిస్తూ తన కళాత్మక నైపుణ్యానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. శ్రీవాస్తవ కుటుంబం సాధించిన ఈ విజయాలు కేవలం ప్రపంచ రికార్డులకే పరిమితం కాకుండా.. సహనం, కళాత్మక అభిరుచి, కఠోర శ్రమ, కుటుంబ సహకారం వంటి విలువలకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఈ చారిత్రాత్మక ఘనత సాధించిన శివాలి శ్రీవాస్తవ, ఆమె కుటుంబ సభ్యులకు గీతం నాయకత్వం, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కళ, ఆవిష్కరణ, సృజనాత్మకతకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకువస్తున్న శివాలి విజయాల పట్ల గీతం వర్సిటీ వర్గాలు గర్వం వ్యక్తం చేశాయి. ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

మన్ కీ బాత్ వీక్షించిన కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు

నారాయణపేట అక్టోబర్ 25: దేశ ప్రధాని నరేంద్రమోడీ ప్రతి నెల చివరి వారంలో నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం నారాయణపేట లోని తన నివాసంలో కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామా జీ వీక్షించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడ తు ప్రతి అంశంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడు తు సంక్షేమ పథకాల అమ లు లో దేశ ప్రగతిలో పాలు పంచుకునే లా మన్ కి బాత్ కార్యక్రమం నిర్వహి స్తున్న ఏకైక ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల స్ఫూర్తితో రక్తదాన కార్యక్రమం..

రక్తదానం మహాదానం .

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రక్తదాన కార్యక్రమాలు నిర్వహించగా, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతోమందిని రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ప్రధాన ఉద్దేశం దేశం కోసం, ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించి అమరులైన వారి త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. వారి స్ఫూర్తితో నిర్వహిస్తున్న రక్తదాన కార్యక్రమం ద్వారా ఆపదలో ఉన్నవారికి ప్రాణదానం చేయడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు.ఒకరు స్వచ్ఛందంగా ఇచ్చే రక్తం ప్రమాదాల్లో గాయపడిన వారికి, శస్త్రచికిత్సలు చేయించుకునే రోగులకు, ప్రసవ సమయంలో అధిక రక్తస్రావంతో బాధపడే మహిళలకు, ఇతర అత్యవసర వైద్య చికిత్సలు పొందుతున్న వారికి ఎంతో ఉపయోగపడుతుందని ఎస్పీ వివరించారు. రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, అవసరమైన సమయంలో సకాలంలో రక్తం అందించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల సమాజానికి సేవ చేయడంతో పాటు మానవత్వాన్ని చాటుకునే అవకాశం లభిస్తుందని అన్నారు.యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని, రక్తదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి మరింత అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. ఆరోగ్యంగా ఉన్న అర్హులైన వ్యక్తులు వైద్యుల సూచనల మేరకు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. రక్తదానం చేయడం వల్ల మరొకరి కుటుంబంలో ఆనందాన్ని నింపడంతో పాటు, ఆ కుటుంబానికి కొత్త ఆశను అందించినవారమవుతామని తెలిపారు.పోలీస్ అమరవీరుల స్ఫూర్తితో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన అమ్మ ఫౌండేషన్ సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, ఇతర యువతను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సమాజ సేవ పట్ల యువత చూపుతున్న ఆసక్తి అభినందనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్పీ డీఎస్పీ మల్లారెడ్డి, నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి, సీఐలు ఆదిరెడ్డి, నాగరాజు, శ్రీను నాయక్, మంజుల, ఆర్ఐలు సంతోష్, సూరపు నాయుడు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, అమ్మ ఫౌండేషన్ సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, యువత తదితరులు పాల్గొన్నారు.

డిండి ప్రాజెక్టుకు 0.6 టీఎంసీల నీటి కేటాయింపు నిర్ణయం హర్షణీయం

ఎంపి డీకే అరుణ డిండి ప్రాజెక్టును రద్దు చేయాలనే వ్యాఖ్యలు సరికాదు.

పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించేందుకు ఎంపీ డీకే అరుణ కృషి చేయాలి.

నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల రైతాంగ ప్రయోజనాలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.

కృష్ణా బేసిన్‌లో పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి .

శాసన మండలి చైర్మన్‌గుత్తా సుఖేందర్ రెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో నేడు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు, డిండి ఎత్తిపోతల పథకం, పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా జలాల వినియోగం తదితర అంశాలపై ఆయన మాట్లాడారు.డిండి ఎత్తిపోతల ప్రాజెక్టుకు 0.6 టీఎంసీల నీటిని కేటాయించేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షించదగిన పరిణామమని పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ముందడుగు పడిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.డిండి ఎత్తిపోతల ప్రాజెక్టుపై మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణ చేసిన వ్యాఖ్యలు సరికావని అభిప్రాయపడ్డారు.డిండి ప్రాజెక్టును రద్దు చేయాలని మాట్లాడటం సమంజసం కాదన్నారు. జాతీయ పార్టీలో కీలక నాయకురాలిగా, బీజేపీ ఎంపీగా ఉన్న ఆమె ప్రాంతాల మధ్య విభేదాలకు బదులుగా సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ముఖ్యంగా పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ ప్రాజెక్టు హోదా సాధించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. తద్వారా ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులు సమకూరి, పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తయ్యే అవకాశం ఉంటుందన్నారు. డీకే అరుణ పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావాలని ఆయన చెప్పారు. డిండి ఎత్తిపోతల పథకం కేవలం సాగునీటి ప్రాజెక్టు మాత్రమే కాదని, దశాబ్దాలుగా ఫ్లోరైడ్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొన్న దేవరకొండ, మునుగోడు ప్రాంతాల ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో చేపట్టిన అత్యంత కీలకమైన ప్రాజెక్టు అని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనలను పరిగణనలోకి తీసుకొని ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు సురక్షితమైన నీటిని అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రాజెక్టును రూపొందించారని పేర్కొన్నారు.నీటి వనరులను ప్రాంతాలవారీగా విభజించి వివాదాలు సృష్టించడం మంచిది కాదన్నారు. ఏ జిల్లా నీరు ఆ జిల్లాలోనే వినియోగించుకోవాలనే వాదన సరైనది కాదని, అదే విధానాన్ని ఇతర రాష్ట్రాలు అనుసరిస్తే కర్ణాటక నుంచి తెలంగాణకు చుక్క నీరు కూడా రాదని వ్యాఖ్యానించారు.ఏఎంఆర్పీ ద్వారా హైదరాబాద్ నగరానికి 30 టీఎంసీల నీటిని అందిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. నీటి వినియోగంలో ప్రాంతీయ విభేదాలకు తావులేకుండా సమగ్ర రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రతిపాదిత సాగునీటి ప్రాజెక్టుల ద్వారా సుమారు 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యం ఉండగా, 7.78 లక్షల ఎకరాల ఆయకట్టుకు సంబంధించిన సాగునీటి సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు.అలాగే ఎస్ఎల్బీసీ, ఉదయసముద్రం, డిండి, దేవాదుల వంటి ప్రాజెక్టుల ద్వారా 7.58 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే ప్రతిపాదనలు ఉన్నప్పటికీ, ఆయా ప్రాజెక్టుల పనులు పూర్తిస్థాయిలో పూర్తి కాలేదని తెలిపారు.గత ప్రభుత్వాల హయాంలో కృష్ణా బేసిన్‌లోని సాగునీటి ప్రాజెక్టులకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై ఖర్చు చేసిన నిధుల్లో సగం మొత్తాన్ని కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు కేటాయించి ఉంటే అనేక ప్రాజెక్టులు పూర్తయ్యేవని అభిప్రాయపడ్డారు.ఎస్ఎల్బీసీ టన్నెల్‌కు ప్రత్యేకమైన ఆయకట్టు లేదని, టన్నెల్ నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రత్యామ్నాయంగా లిఫ్ట్ ద్వారా నీటిని అందించాలనే ప్రతిపాదన ఉన్నట్లు వివరించారు. ప్రజలకు వీలైనంత త్వరగా సాగునీరు అందించేందుకు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సుమారు 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే ప్రతిపాదనలు ఉండగా, 8.50 లక్షల ఎకరాలకు సంబంధించిన సాగునీటి సదుపాయాలు ఉన్నాయని తెలిపారు.పాలమూరు ప్రాంతంలో దశాబ్దాలుగా కొనసాగిన వలసలను నివారించాలంటే రైతాంగానికి సాగునీరు అందించడం అత్యంత అవసరమన్నారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయితే ఆ ప్రాంత రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజలు నీటి కోసం పరస్పరం వివాదాలు పెట్టుకోవడం వల్ల రెండు ప్రాంతాలకూ నష్టం జరుగుతుందన్నారు. ఇరు జిల్లాల రైతాంగానికి న్యాయం జరగాలన్నదే తమ ఆకాంక్ష అని స్పష్టం చేశారు.రాష్ట్రాల మధ్య జలవనరులకు సంబంధించిన సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు .మహారాష్ట్ర ప్రభుత్వంతో తెలంగాణ ప్రభుత్వం జరుపుతున్న చర్చలు సఫలమై రాష్ట్ర ప్రయోజనాలకు అనుకూలమైన ఫలితాలు రావాలని ఆకాంక్షించారు.సాగునీటి ప్రాజెక్టుల పురోగతి కోసం నిరంతరం కృషి చేసిన సీపీఐ, సీపీఎం పార్టీల నాయకులతో పాటు వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులను ఈ సందర్భంగా అభినందించారు. ప్రజల ప్రయోజనాల కోసం పార్టీలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో నెలకొన్న వాస్తవ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పుల వల్ల నీటి లభ్యతపై ఏర్పడే పరిస్థితులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించారని పేర్కొన్నారు.రాష్ట్రంలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.ముఖ్యంగా కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టుల పూర్తికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు.రాజకీయాలకు, ప్రాంతీయ విభేదాలకు అతీతంగా నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల రైతాంగ ప్రయోజనాలను కాపాడేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కోరారు.

116 రోజులకు చేరిన లయన్స్ క్లబ్ నిత్య 'అన్న దానం'



నారాయణపేట అక్టోబర్ 25 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణ పేట ఆధ్వ ర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ములో భాగంగా ఆదివారం వారం నాటికి 116 రోజులకు చేరింది. ఈ రోజు మాజీ కౌన్సిలర్ గోవింద్ పసారి తల్లి పుష్ప వర్ధంతి సందర్భంగా అన్నదానం స్పాన్సర్ చేశారు.ఈ అన్నదాన కార్యక్రమాన్ని సత్యనారా యణ స్వామి చౌరస్త వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబిం చారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ.లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ సరిత బట్టాడ్ , శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పేటను కరువు జిల్లాగా ప్రక టించాలనీ నేడు టి ఆర్ఎస్ ధర్నా

విజయవంతం చేయండి గవినోళ్ల వినతి



నారాయణపేట అక్టోబర్ 25: నారాయణపేట జిల్లా ను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించి, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ఈ నెల26న నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ తెలి పారు.జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, సాగునీటి కొరత, పంటల సాగు, దిగుబడులకు సంబంధించిన ఇబ్బందుల తో రైతులు తీవ్ర ఆందోళన కు గురవుతున్నారని ఆయ న పేర్కొన్నారు. వ్యవసా యంపై ఆధారపడి జీవిస్తు న్న రైతులు పెట్టుబడుల భారంతో సతమతమ వుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతుల కు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల ప్రయోజనాల కోసం నిర్వహిస్తున్న ఈ ధర్నాలో ప్రజలు, తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, ప్రజాస్వామికవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్క రూ ముందుకు వచ్చి ఈ పోరాటానికి మద్దతు తెల పాలని కోరారు.

అభివృద్ధి జీర్ణించుకోలేక సంఘవిద్రోహ శక్తులతో కలిసి కాంగ్రెస్ కుట్రలు

మన్ కి బాత్ వీక్షించిన ఎంపీ అరుణ

నారాయణపేట అక్టోబర్ 25 : భారత దేశం ప్రపంచ దేశాలను అధిగమించే అభివృద్ధిని జీర్ణించుకోలేని కాంగ్రెస్ దేశ విచ్ఛిన్నకర శక్తులతో చేతులు కలిపి కుట్రలు చేస్తున్నదని పాల మూరు పార్లమెంట్ ఎంపి డి కే అరుణ అన్నారు. ఆదివారంకొండంగల్ నియో జకవర్గంలో దౌల్తాబాద్ మండలం గోకఫసాల్ వాద గ్రామంలో ప్రధాన మంత్రి 139వ మన్ కీ బాత్ కార్య క్రమం స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలసి వీక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డోకూర్ పవన్ కుమార్ రెడ్డి, రతంగ్ పాండు రెడ్డి, పగడాకుల శ్రీనివాస్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రమేష్ కుమార్, ప్రతాప్ రెడ్డి, పూనంచంద్ లహుటి, కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షులు అశోక్, సతీష్, బస్వరాజు, కేశవ రెడ్డి, శంకర్,బుగ్గప్ప,మురళీధర్,రాజశేఖర్, మహబూబ్ అలీ, కేశవ్ రెడ్డి,రాఘవేంద్ర, భాస్కర్, వివిధ మండలాల ముఖ్య నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ త్వరలో గ్రామ గ్రామాన పర్యటించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నా నన్నారు.దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఉత్పత్తి అవు తున్న ఉత్పత్తులు, వస్తా ల,వస్తువుల విశేషాల గురించి దేశం మొత్తానికి మన్ కీ బాత్ లో తెలియ జేస్తున్నారన్నారు.భారతదేశం వైపు ప్రపంచ దేశాలు చూసేలా పరిపాలన నరేంద్ర మోదీ గారు చేస్తున్నారు. దీనిని కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక పోతుంద నారు.ప్రధాన మంత్రి గా నరేంద్ర మోదీ భారతదేశ ఆర్థిక వ్యవస్థను 4వ స్థానంలో నిలబెట్టారన్నారు. విదేశీ వేదికల పై భారతద

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రాంరెడ్డి

మద్దూరు లో గుర్తు తెలి యని యువకుని వ్యక్తి మృతదేహం లభ్యం

సమాచారం ఇవ్వండి ఎస్ఐ విజయ్ కుమార్

నారాయణపేట అక్టోబర్ 25: మద్దూర్ మున్సిపాలిటీ పరిధిలోని రెనివట్ల రోడ్డు మార్గంలో దినేష్ రైస్ మిల్ సమీపంలో ఆదివారం ఉద యం సుమారు 6 గంటల సమయంలో విద్యుత్ స్తంభానికి ఉరివేసుకున్న స్థితిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనిపిం చింది అని ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. మృతు డి వయస్సు సుమారు 30 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండవచ్చని, మృతుడి వద్ద ఎలాంటి మొబైల్ ఫోన్, ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు పత్రా లు ఏమి లభించలేదని తెలిపారు.మృతుడిని ఎవ రైనా గుర్తించినట్లయితే లేదా అతని కుటుంబ సభ్యులు, బంధువుల వివరాలు తెలిసినట్లయితే వెంటనే మద్దూర్ ఎస్సై ఫోన్ నంబర్ 87126 70407 లేదా 871267 1026 మద్దూర్ పోలీస్ స్టేషన్ కిప్రజలు ఈ సమాచారాన్ని ఇవ్వాలని ఎస్ఐ విజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

సర్ ను ప్రక్రియను రద్దు చేయాలి

మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

నారాయణపేట అక్టోబర్ 25: లోపభూయిష్టంగా ఉన్న ఎస్ ఐ ఆర్ ను రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య,మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగయ్య డిమాండ్ చేశారు.ఆదివారందామరగిద్ద మండలం ఉద్మల్ గిద్ద గ్రామాన్ని సందర్శించడానికి వచ్చిన సందర్భంగా మాస్ లైన్ పార్టీ, పి వై ఎల్,పి డి ఎస్ యు ఆధ్వర్యంలో నర్వహించిన సభకు అధ్య క్షత పెద్దింటి రామకృష్ణ వహించగా ముఖ్య వక్తలుగా వచ్చిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య,పోటు రంగారావు భగత్ సింగ్ భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి యువకు లను విద్యార్థులను, ప్రజల ను ఉద్దేశించి మాట్లాడు తూ భారతదేశంలో ప్రజా స్వామ్య విలువలు, రాజ్యాంగ హక్కులు, సామాజిక న్యాయం పరిర క్షణ కోసం యువతరం చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు ప్రస్తుతం దేశంలో ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కు ను కోల్పోకుండా పటిష్ట మైన రక్షణలు కల్పించాలి. సరైన సమాచారం, పారద ర్శకత, న్యాయమైన విధా నాలకు హామీ ఇవ్వాల న్నారు. ప్రజల ఓటు హక్కుకు ఆటంకం కలిగించే పరిస్థితులు ఏర్పడితే వాటిని నివారించాలి. ఈ నేపథ్యంలో సర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ విధానాల ను విమర్శనాత్మకంగా పరిశీలించి, ప్రజలకు నష్టం కలిగించే విధానాలపై సంఘటితంగా నిరసన తెలియజేయాలన్నారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ, నిరుద్యోగం, ధరల పెరుగుదల, విద్యా-వైద్య రంగాల్లో అసమానతలు, కార్మికుల సమస్యలు, రైతుల ఇబ్బందుల పరిష్కారానికి ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. అధికార కేంద్రీకరణకు బదులుగా ప్రజాస్వామ్య విలువలు, జవాబుదారీ తనం, పౌర హక్కులకు ప్రాధాన్యత ఇవ్వాలనీ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యం హన్మేష్, ప్రభాకర్, రామకృష్ణ, పుల్లయ్య, రామయ్య, అశోక్, నారాయణ పేట జిల్లా కార్యదర్శి బి రాము, డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, ప్రముఖ అడ్వాకెట్ కాలేశ్వర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు నర్సింహా, కొండా నర్సిములు, గ్రామ ఉపసర్పంచ్ మాస్ లైన్ పార్టీ గ్రామ కార్యదర్శి పి తాయప్ప,సి పి ఎం పార్టీ గ్రామ కార్యదర్శి గొర్ల పెంటప్ప నాయకులు సాయి, మధు, మహేష్, పి ప్రకాష్, మల్లేష్, రవి, భీమేష్, వార్డు సభ్యులు భీంశాప్ప, హన్మంతు, నారాయణ, గొల్ల భీమేష్,భరత్, గోవింద్, కృష్ణ, అంజి, ఆనంద్,శ్రీను, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పాదుపు పేరుతో రైతులపై భారం వద్దు

కేసీఆర్ హయాంలో రైతులకు నిరంతర విద్యుత్ అందించాం

-బిఆర్ఎస్ సీనియర్ నాయకులు.. మారబోయిన రవి యాదవ్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): విద్యుత్ పొదుపు పేరుతో రైతులపై భారం మోపవద్దని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మారబోయిన రవి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పగటిపూట ప్రభుత్వ కార్యాలయాలలో అవసరం లేని లైట్లు ఆపాలని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని, కానీ చేతగాని పాలన వల్ల రైతులకు కరెంటు కోతలు తప్పడం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. గతంలో సీఎం కేసీఆర్ హయాంలో ఎంత ఖర్చయినా సరే రైతులకు 24 గంటల ఉచిత, నిరంతర విద్యుత్ అందించామని గుర్తుచేశారు. కేసీఆర్ రైతు సంక్షేమాన్నే ప్రధాన ఎజెండాగా పెట్టుకుని పనిచేశారని కొనియాడారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఉచిత విద్యుత్ విషయంలో చేతులెత్తేసిందని, బిల్లుల భారం రైతులపై వేసేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. రైతు సంక్షేమం కోసం రూ.10 వేల కోట్లు కాకుండా అవసరమైతే రూ.12 వేల కోట్లు, రూ.15 వేల కోట్లు అయినా ప్రభుత్వమే భరించాలని, ఉచిత విద్యుత్ తో పాటు ఉచిత లిఫ్ట్ ఇరిగేషన్ నీరు, పెట్టుబడి సాయం కొనసాగించాలని డిమాండ్ చేశారు. రైతులు అప్పులపాలు కాకుండా ప్రభుత్వం అండగా నిలవాలని, రైతు సంక్షేమాన్ని రాజకీయాలకు అతీతంగా చూడాలని ఆయన కోరారు.

పూసల సంఘం భవన నిర్మాణానికి ఎంపీ నిధుల కేటాయిస్తా

బోర్వెల్ కూడా వేయిస్తా ఎంపీ గడ్డం వంశీ

పూసల సంఘం నూతన అధ్యక్షుడు కుమారస్వామికి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అభినందనలు

పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 25 (లోకల్ గైడ్) : సుల్తానాబాద్ మండలంలోని పూసల గ్రామంలో పూసల సంఘం నూతన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న కుమారస్వామి కి, నూతన కార్యవర్గ సభ్యులందరికీ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పూసల సంఘం ప్రతినిధులతో సమావేశమైన ఎంపీ గడ్డం వంశీకృష్ణ, సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, భవన నిర్మాణానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. గతంలో పూసల సంఘం భవన నిర్మాణం కోసం సంఘం ప్రతినిధులు చేసిన విజ్ఞప్తిని గుర్తుచేస్తూ, పూసల సంఘం భవన నిర్మాణానికి ఎంపీ నిధుల నుంచి అవసరమైన నిధులనుకేటాయించేందుకు కృషి చేస్తానని, సంఘం అవసరాల దృష్ట్యా బోర్వెల్ కూడా వేయిస్తానని హామీ ఇచ్చారు.పూసల సంఘం సభ్యుల ఐక్యత, సంఘం అభివృద్ధి ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, నూతన కార్యవర్గం సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. పూసల సంఘం అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.సంఘం అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం చేస్తున్న కృషికి తన మద్దతు ఉంటుందని తెలిపారు.

అబుదాబి--దుబాయ్‌లో ఘనంగా తెలుగు డాక్టర్ల కార్యక్రమం

ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పుట్ట మధు

కార్యక్రమ విజయవంతానికి ఎస్ఎల్ఎన్ బృందం విశేష కృషి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 25 (లోకల్ గైడ్ ప్రతినిధి) : అబుదాబి--దుబాయ్‌లో తెలుగు వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం ఘన విజయాన్ని సాధించింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పుట్ట మధు ముఖ్య అతిథులుగా హాజరై సందడి చేశారు.ఈ సందర్భంగా తెలుగు వైద్యులు, నిర్వాహకులు, ఇతర ప్రముఖుల సమక్షంలో కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. తెలుగు వైద్యులను ఒక వేదికపైకితీసుకురావడం,పరస్పరపరిచయాలు,స్నేహసంబంధాలను బలోపేతం చేసుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఎస్ఎల్ఎన్ బృందం సభ్యులు విశేష కృషి చేశారు. కార్యక్రమ ఏర్పాట్ల నుంచి నిర్వహణ వరకు బృంద సభ్యులు ఎంతో శ్రమించి, కార్యక్రమం ఘన విజయాన్ని సాధించేలా కృషి చేశారు. వారి సమష్టి కృషి పట్ల పలువురు అభినందనలు తెలిపారు.విదేశాల్లో ఉంటూ వివిధ రంగాల్లో రాణిస్తున్న తెలుగు వారిని ఒకచోట చేర్చి, తెలుగు సమాజ ఐక్యతను చాటిచెప్పేలా ఈ కార్యక్రమం నిలిచింది. ముఖ్య అతిథుల హాజరు, ఎస్ఎల్ఎన్ బృందం కృషితో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

కుంరం భీం 86వ వర్ధంతి సందర్భంగా

జోడేఘాట్‌కు బయలుదేరిన కుంరం భీశీ కుటుంబ సభ్యులు

ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 25 : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, సిర్పూర్ (యు) మండలం: పెద్ద దొబ గ్రామం ఆదివాసీ పోరాట యోధుడు, జల్--జంగల్--జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన అమరజీవి కొమరం భీం 86వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు, కొమరం భీం వారసులు జోడేఘాట్‌కు బయలుదేరారు.అక్టోబర్ 26న జోడేఘాట్‌లో నిర్వహించనున్న కుంరం భీం 86వ వర్ధంతి రాష్ట్ర పండుగలో పాల్గొని, అమరవీరుడు కుంరం భీంకు ఘనంగా నివాళులర్పించేందుకు కుటుంబ సభ్యులు, వారసులు తరలివెళ్తున్నారు. ఈ సందర్భంగా కుంరం భీం వారసులు కుంరం సోనేరావు కుంరం భీంరావ్ ఆదివాసీల హక్కులు, భూమి, అడవి, నీటి కోసం పోరాడిన మహనీయుడు కుంరం భీం త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కోరారు. అక్టోబర్ 26న జరిగే వర్ధంతి కార్యక్రమానికి ఆదివాసీ సంఘాల నాయకులు, యువకులు, మహిళలు, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆత్రం మీరు బాయి ఆత్రం జలింసావ్ గ్రామ పెద్దలు సోము రాంశావ్ నాగోరావ్ ఆత్రం ఆనంద్ రావు గ్రామ , ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

దుబాయ్‌లో ప్లాట్ నంబర్ 313 ఒరిజినల్ డాక్యుమెంట్లు అందజేత

కస్టమర్ నాగశేషద్రి కి పత్రాలు అందించిన ఎస్ఎల్ఎన్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ కిరణ్

మై, ఎస్ ఎల్ ఎన్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ జాలిగం రాకేష్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 25 (లోకల్ ప్రతినిధి) : ఎస్ఎల్ఎన్ గ్రూప్స్ తమ కస్టమర్లకు అందిస్తున్న సేవల్లో భాగంగా ప్లాట్ నంబర్ 313కు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లను కస్టమర్ నాగశేషద్రి గారికి దుబాయ్‌లో అందజేశారు. ఎస్ఎల్ఎన్ గ్రూప్స్‌కు చెందిన టాపర్స్ టీమ్ ఈ కార్యక్రమంలో పాల్గొని పత్రాలను అందించింది.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, కస్టమర్ల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం, పారదర్శకతతో సేవలు అందించడం, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండటం తమ ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో వినియోగదారులతో నమ్మకమైన సంబంధాలను కొనసాగిస్తూ, వారికి అవసరమైన సేవలను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్లాట్‌కు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లను అందజేసిన సందర్భంగా నాగశేషద్రి గారు తమపై ఉంచిన నమ్మకం, సహకారానికి ఎస్ఎల్ఎన్ గ్రూప్స్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.కస్టమర్ల నమ్మకమే తమకు ప్రధానమని, పారదర్శకత, నిబద్ధతతో రియల్ ఎస్టేట్ సేవలను అందించడమే ఎస్ఎల్ఎన్ గ్రూప్స్ లక్ష్యమని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

లింగంపల్లిలో ఘనంగా ఫ్రెష్ టిఫిన్స్ సెంటర్ ప్రారంభోత్సవం

-నాణ్యమైన ఆహారాన్ని అందించి ప్రజల మన్ననలు పొందాలి..రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి రైల్వే స్టేషన్ (బృందావనం కాలనీ) మెయిన్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్రెష్ టిఫిన్స్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హాజరై రిబ్బన్ కట్ చేసి ఫ్రెష్ టిఫిన్స్ సెంటర్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. నూతనంగా వ్యాపారం ప్రారంభించడం అభినందనీయమన్నారు. ప్రజలకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని సరసమైన ధరలకు అందించి వారి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. నూతన వ్యాపార సంస్థ దినదినాభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం ఫ్రెష్ టిఫిన్స్ సెంటర్ యాజమాన్యులు సంపత్, మల్లికార్జున్‌తో పాటు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కే. ఎల్లేష్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, ఎస్ఎల్ విడిసి ప్రెసిడెంట్ రవి యాదవ్, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, శ్రీకాంత్ దేవులపల్లి, కిషోర్, ప్రదీప్, కిరణ్ యాదవ్, ముక్రమ్, సమీర్, అజార్, షైబాజ్, దావుద్, కుమార్, రేవంత్, భరత్ గౌడ్, హరీష్, మల్లేష్, రఘు, మహేష్, విజయ్, నాందేవ్, సురేష్ తదితర స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

అందరికీ విజయదశమి శుభాకాంక్షలు

రవి యాదవ్‌ను కలిసిన పాపిరెడ్డి కాలనీ బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజలు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మరబోయిన రవి యాదవ్‌ను పాపిరెడ్డి కాలనీ బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజలు, మిత్రులు పెద్ద సంఖ్యలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం సాయి నందన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆత్మీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి యాదవ్‌కు పుష్పగుచ్ఛాలు అందించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అందరూ కలిసి అలాయ్ బలాయ్ నిర్వహిస్తూ పండుగ సంతోషాలను పరస్పరం పంచుకున్నారు. నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, మిత్రుల రాకతో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పలువురు నాయకులు రవి యాదవ్‌కు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మరబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ..తనపై చూపుతున్న ఆప్యాయత, అభిమానాలు, ఆశీస్సులు, స్నేహం, సహకారం ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయని అన్నారు. తనను కలసి దసరా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాలలో విజయదశమి కొత్త ఆశలు, ఆనందాలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు రవి యాదవ్ తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, మిత్రులందరికీ ఆయన హృదయపూర్వక విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాంత యాదవ్, వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు వేగవంతం చెయ్యాలి..

బీజేపీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలి

ఎన్నికల ఇంచార్జి బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి

నారాయణపేట అక్టోబర్ 25: ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదును వేగవంతం చేయాలని బిజెపి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని బిజెపి మక్తల్ ఎన్నికల ఇంఛార్జి బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి కార్యకర్తలకుపిలుపునిచ్చారు.ఆదివారంనర్వ మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను పరిశీలించి నర్వ మండలం లో ముమ్మరంగా ఎన్రోల్మెంట్ చేయించాలని సూచించి అవగాహన కల్పించి పలువురికి ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ చేయించారు.ఈ కార్య క్రమం లో నర్వ మండల బీజేపీ అధ్యక్షులు అజిత్ సింహా రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి విజయ్ రామ్ , జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బొజ్జన్న , బీజేవైఎం జిల్లా కార్యదర్శి అయ్యప్ప స్వామి , నర్వ మాజీ సర్పంచ్ డా వెంకటేశ్వర్ రావు , మండల బీజేపీ నాయకులు వావిళ్ళ వెంకటేశ్వర రెడ్డి , నర్వ బూత్ అధ్యక్షులు కిస్టారెడ్డి అయ్యన్న హనుమంత్ రెడ్డి రామ్ రెడ్డి బుచ్చి రెడ్డి రామచంద్రి , బోయ పెద్ద అంజి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాగనూరు ఎస్సై నీ సన్మానించి బి ఆర్ ఎస్ నాయకులు

నారాయణపేట అక్టోబర్ 25 : మాగనూరు మండల ఎస్సైగా నూతనంగా వచ్చిన ఎస్సై మహేందర్ రెడ్డిని ఆదివారం ఉమ్మడి మాగనూరు మండల పి ర్ సి ఎస్ చైర్మన్ కొత్తపల్లి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులుసన్మానించారు. కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ బాబు, అమ్మపల్లి సర్పంచ్ నర్సింలు, గురవు లింగంపల్లి సర్పంచ్ వెంకట య్య గౌడ్ అదేవిధంగా మాగనూర్ మండల యూత్ అధ్యక్షులు పల్లె మారెప్ప పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అశోక్ గౌడ్ , ఏగనూర్ వెంకటేష్, కురువమారెప్ప ,అచ్చంపేట పరుషరాములు కిష్టయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు.. రామచందర్ రావు

-రామచంద్ర రావును శాలువాతో సత్కరించిన..బోయిని మహేష్ యాదవ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మయూరి నగర్‌లోని లక్ష్మీ ఎంపీరియల్ గేటెడ్ కమ్యూనిటీలో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమ వీక్షణతో పాటు హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా బోయిని మహేష్ యాదవ్ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావును శాలువాతో సత్కరించి ఘనంగా గౌరవించారు. మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సమాజంలో సానుకూల మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అర్హులైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో కీలకమని అన్నారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు చేరువగా ఉంటూ బీజేపీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సహ ఇన్‌చార్జ్, రాజ్యసభ సభ్యురాలు రేఖా శర్మ, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జ్ రవికుమార్ యాదవ్, జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులు, పార్టీ పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తం

పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 25 (లోకల్ గైడ్) : ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సూచించారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం, దానిని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.తెలంగాణతో పాటు ప్రపంచవ్యాప్తంగా 81కు పైగా దేశాలు ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వరికి బదులుగా ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు నెలకొంటే విద్యుత్ వినియోగం పెరిగే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా విద్యుత్‌ను పొదుపు చేయాలని కోరారు. నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు.ప్రతి పౌరుడి బాధ్యతే కీలకం నీరు, విద్యుత్ వంటి సహజ వనరులను పొదుపుగా వినియోగిస్తూ ఎల్‌నినో ప్రభావాన్ని సమిష్టిగా ఎదుర్కోవాలని అంతటి అన్నయ్య గౌడ్ పిలుపునిచ్చారు. ప్రజలందరూ తమ వంతు బాధ్యతగా ప్రభుత్వానికి సహకరించి, ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు.

ఎమ్మెల్సీ నాగర కుంట నవీన్ కుమార్ రెడ్డి..

చేతుల మీదుగా కుంగ్ పూ,కరాటే గోడ పత్రిక విడుదల..

కేకే మాస్టర్స్ ఆధ్వర్యంలో డిసెంబర్ 06 న న్యూ మాక్స్ కుంఫూ కరాటే,టోర్నమెంట్..

సేవ స్ఫూర్తితో ముందుకు తీసుకుపోతున్న సర్పంచ్ చౌడాపురం ప్రభాకర్..

లోకల్ గైడ్ న్యూస్ 25.కొందుర్గ్...: యువతలో విభిన్న రీతులలో ప్రత్యేక నైపుణ్యాన్ని పెంపొందించడంలో కరాటే కుంఫూ, చాలా ప్రత్యేకత కలిగిఉంది. కొందుర్గ్ మండల కేంద్రంలో వచ్చేనెల డిసెంబర్ 06 ,కేకే మాస్టర్స్ ఆధ్వర్యములో , రాష్ట్ర స్థాయిలో టోర్నమెంట్ నిర్వహించ తలపెట్టారు ఈ ప్రత్యేక కార్యాలయానికి ,గత నెలలో ప్రముకులచే,ఈ టోర్నమెంట్ కర పత్రాలు విడుదల చేయగా,నేడు ఉమ్మడి జిల్లా పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి స్వగృహంలో కలుసుకొని ఈ గోడ పత్రికను విడుదల చేశారు..ఈ సందర్భంగా నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కుంఫూ కరాటే మార్షల్ ఆర్ట్స్,లాంటివి నేర్చుకోవడం వల్ల శారీరకంగా మానసికంగా అనేక అద్భుతమైన ప్రయోజనాలున్నాయి. ఇవి కేవలం ఆత్మరక్షణ కోసమే కాకుండా,ఒక వ్యక్తి యొక్క పూర్తి జీవనశైలిని మెరుగుపరచడానికి శారీరక ఆరోగ్య దృఢత్వం: నిరంతర సాధన వల్ల కండరాలు బలంగా మారుతాయి శరీరానికి మంచి ఆకృతినీ అందాన్ని ఆత్మరక్షణ, అనుకోని ప్రమాదాలు దాడుల నుండి స్వయాన కాపాడుకునే నైపుణ్యం లభిస్తుంది.శరీర సమతుల్యత జీవన విధానం చాలా బాగుంటుంది అని అన్నారు ఈకార్యక్రమంలొ కొందుర్గ సర్పంచ్ చౌ

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటప్రి రెండెన్

షాద్ నగర్ లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశం

రాజ్యాంగ సంస్థలపై కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి: రాజభూపాల్ గౌడ్

నవంబర్ 6లోగా గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలి: నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

(లోకల్ గైడ్ షాద్ నగర్) : మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో షాద్‌నగర్‌లో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ నాయకుడు దేపల్లి అశోక్ గౌడ్ అధ్యక్షత వహించగా, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజభూపాల్ గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజభూపాల్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టు వంటి రాజ్యాంగ సంస్థలపై ఆరోపణలు చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టించడం సరికాదని విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం ఉండాలని, రాజకీయ విమర్శలు వాస్తవాల ఆధారంగా ఉండాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొంటూ, నవంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బీజేపీ మహాపాదయాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అర్హులైన పట్టభద్రులు నవంబర్ 6వ తేదీలోగా ఫారం-18 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పట్టభద్రులకు అవగాహన కల్పించి ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కక్కునూరు వెంకటేష్ గుప్తా వెంకటేష్ గుప్తా, కందూరి మనోహర్ రెడ్డి, కమ్మరి భూపాల్ చారి, ఇస్నత్ శ్రీనివాస్, విఠల నరసింహ, మోహన్ సింగ్, జిల్లా ఎన్నికల సహ కన్వీనర్ ప్యాట అశోక్ ఎన్నికల సహ కన్వీనర్ లు వంశీకృష్ణ, చట్ల వెంకటేష్, ఉమా మహేశ్వరి, శ్యామ్ సుందర్, బోయ అశోక్, రాజ్ నాయక్‌తో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల మండల కమిటీ సభ్యులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలి

ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

అయ్యప్ప ఫార్మసీని ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

(లోకల్ గైడ్ షాద్ నగర్) : షాద్ నగర్ పట్టణంలోని విజయ్ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన అయ్యప్ప ఫార్మసీ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పట్టణ ప్రజలకు అందుబాటులో, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి ఫార్మసీలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన మందులను విక్రయించాలని మరియు స్థానికులకు మెరుగైన సేవలు అందించాలని ఫార్మసీ నిర్వాహకులకు ఆయన సూచిస్తూ శుభాకాంక్షలు తెపలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అనిత రఘునాథ్ యాదవ్,వాని పాండురంగ రెడ్డి,మాజీ కౌన్సిలర్ చిన్న యాదగిరి,కంటెస్టెడ్ కౌన్సిలర్ రాజేందర్ సింగ్,నాయకులు శ్రీకాంత్ గౌడ్,కంసాన్ పల్లి బాల్ రాజ్,కాట సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

తుఫాను ఎఫెక్ట్‌తో ఏపీకి భారీ వర్ష సూచన.. అధికారులకు చంద్రబాబు కీలక ఆదేశాలు!



బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తుఫానుగా బలపడే అవకాశం ఉండటంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. అర్నబ్ తుఫాను ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. తుఫాను ముప్పును ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు అత్యున్నత స్థాయి సన్నద్ధతతో ఉండాలని, ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని ఆదేశించారు.అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తుఫానుగా బలపడే అవకాశం ఉండటంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. అర్నబ్ తుఫాను ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. తుఫాను ముప్పును ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు అత్యున్నత స్థాయి సన్నద్ధతతో ఉండాలని, ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటంతో పాటు ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.పది శాఖల అధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన ఈ సమీక్షలో తుఫాను అంచనాలు, భారీ వర్షాలు, గాలుల తీవ్రత, సహాయక చర్యలపై చర్చించారు. శాటిలైట్ సమాచారం, శాస్త్రీయ డేటా ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రతి నాలుగు గంటలకు తుఫానుకు సంబంధించిన తాజా బులెటిన్ విడుదల చేయాలని ఆదేశించారు. ప్రజల మొబైల్ ఫోన్లకు ఎప్పటికప్పుడు హెచ్చరిక సందేశాలు పంపిస్తూ అప్రమత్తం చేయాలని, తీరప్రాంత గ్రామాల్లో ప్రజలకు ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు.

అక్టోబర్ 28న తీరం దాటే అవకాశం!

అధికారుల అంచనాల ప్రకారం, అక్టోబర్ 28వ తేదీ మధ్యాహ్నంలోగా బాపట్ల-విశాఖపట్నం మధ్య తుఫాను తీరం దాటే అవకాశం ఉంది. కోనసీమ, యానాం, కాకినాడ పరిసర ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. అక్టోబర్ 26 ఉదయానికి తుఫానుగా, అదే రోజు రాత్రికి తీవ్ర తుఫానుగా, 27వ తేదీ నాటికి అతి తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉందని అధికారులు వివరించారు. తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, కొన్ని సందర్భాల్లో గాలి వేగం గంటకు 140 కిలోమీటర్లకు చేరవచ్చని అంచనా వేశారు.

ఉత్తరాంధ్ర, కోస్తాకు భారీ వర్ష సూచన!

అక్టోబర్ 27, 28 తేదీల్లో ఉత్తరాంధ్ర, మధ్య కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షాలు నమోదయ్యే సూచనలు ఉన్నాయని అధికారులు తెలిపారు. అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. ప్రభావిత జిల్లాల్లో సగటున 22 నుంచి 29 సెంటీమీటర్ల వర్షపాతం కురిసే అవకాశం ఉందని వివరించారు.

గర్భిణీల తరలింపు.. సహాయక కేంద్రాలు సిద్ధం!

తుఫాను ప్రభావంతో రాకపోకలకు అంతరాయం కలిగే అవకాశం ఉన్నందున, ఈ వారంలో ప్రసవం జరగనున్న గర్భిణీలను ముందుగానే ఆసుపత్రులకు తరలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. సముద్రంలో చేపల వేటకు వెళ్లిన బోట్లు తీరానికి చేరేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సరఫరా దెబ్బతింటే వెంటనే పునరుద్ధరించేలా సిబ్బందిని సిద్ధం చేయాలని సూచించారు. అలాగే తాగునీరు, ఆహార నిల్వలు సిద్ధం చేయడంతో పాటు పునరావాస కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలని, నిధుల కొరత లేకుండా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మొబైల్ నెట్‌వర్క్ దెబ్బతిన్నా త్వరగా పునరుద్ధరించేలా సంబంధిత సంస్థలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. జీరో ఇన్సిడెంట్స్ లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు.కాగా, తుఫాను మార్గం, తీవ్రత, తీరం దాటే సమయం వాతావరణ పరిస్థితులను బట్టి మారవచ్చు. ప్రజలు అధికారిక వాతావరణ హెచ్చరికలు, జిల్లా యంత్రాంగం సూచనలను అనుసరించాలి.

రంగస్థలమే జీవితం.. నాటకమే శ్వాస!

-ఐదు దశాబ్దాలుగా కళామతల్లికి విశేష సేవలు

-15 వందలకు పైగా నాటక ప్రదర్శనలు.. ఎన్నో పురస్కారాలు

-నంది నాటకోత్సవాలకు తుది న్యాయనిర్ణేతగా బాధ్యతలు

-వేలాది మంది ఔత్సాహిక కళాకారులకు శిక్షణ

-చిన్ననాటి మిత్రుడు విశ్రాంత అగ్నిమాపక శాఖ అధికారి..

బి.నారాయణ, కె. చెన్నారెడ్డి

హన్వాడ, అక్టోబర్ 25 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): 75 ఏళ్ల వయసులోనూ పద్య నాటక రంగానికి విశేష సేవలందిస్తూ, రంగస్థల కళకు పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సీనియర్ రంగస్థల కళాకారుడు, విశ్రాంత ఎంపీడీవో వి. నారాయణ చారి. హన్వాడ మండలం ఇబ్రాహీంబాద్‌కు చెందిన ఆయన ఐదు దశాబ్దాలుగా నాటక రంగంతో అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు. నటుడిగా, దర్శకుడిగా, వ్యాఖ్యాతగా తనదైన ముద్ర వేసిన ఆయన ఇప్పటివరకు 15 వందలకు పైగా నాటక ప్రదర్శనలు ఇచ్చారు. 1978లో పద్య నాటక రంగ ప్రవేశం: చిన్ననాటి నుంచే నాటకాలపై ఆసక్తి పెంచుకున్న నారాయణ చారి 1978లో 'గయోపాఖ్యానం' నాటకంలో శ్రీకృష్ణుడి పాత్రతో పద్య నాటక రంగంలోకి ప్రవేశించారు. అనంతరం సత్యహరిశ్చంద్రుడు, శ్రీకృష్ణుడు, అర్జునుడు, శ్రీరాముడు, వీరభద్రేంద్రస్వామి, శివుడు, బిల్వమంగళుడు, నారదుడు, శ్రీకృష్ణదేవరాయలు, రఘునాథరావు తదితర పాత్రలలో నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి, త్యాగరాయ గానసభ, సుందరయ్య కళాక్షేత్రంతో పాటు ఏలూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, వరంగల్, నల్లగొండ, కరీంనగర్, సిరిసిల్ల తదితర ప్రాంతాల్లో నాటక ప్రదర్శనలు ఇచ్చారు. అనేక పురస్కారాలతో గౌరవం: జిల్లా, రాష్ట్రస్థాయిలో అనేక అవార్డులు, పురస్కారాలు అందుకున్నారు. 2002లో తెలుగు యూనివర్సిటీ నుంచి కీర్తి పురస్కారం, 2003లో కళావాచస్పతి, స్వర్ణ కంకణ పురస్కారాలు పొందారు. 2016లో తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ఉత్తమ రంగస్థల నటుడిగా అవార్డు అందుకున్నారు. 2018లో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో ఘంటసాల జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించారు. నటనాతపస్వి, నాటకకళా ప్రపూర్ణ, పాలమూరు గానసుధ, గుర్రం జాషువా స్మారక అవార్డు, నాటకరంగ రత్న, పాలమూరు కళారత్న తదితర పురస్కారాలు అందుకున్నారు. నంది నాటకోత్సవాలకు తుది న్యాయనిర్ణేత: 2010లో నంద్యాలలో, 2012లో విజయనగరంలో నిర్వహించిన నంది నాటకోత్సవాలకు తుది న్యాయనిర్ణేతగా బాధ్యతలు నిర్వర్తించారు. 1985లో 'శ్రీమిత్ర కళానాట్య మండలి'ని స్థాపించి నాటక ప్రదర్శనలతో పాటు కళా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వేలాది కళాకారులకు శిక్షణ: ఉమ్మడి జిల్లాలో వేలాది మంది ఔత్సాహిక కళాకారులకు శిక్షణ అందించి నాటక రంగంలో రాణించేలా ప్రోత్సహించారు. నిరుపేద వృద్ధ కళాకారులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు భూకంపాలు, వరద బాధితుల సహాయార్థం పలు సందర్భాలలో నాటక ప్రదర్శనలు నిర్వహించి విరాళాలు సేకరించారు. కవి సమ్మేళనాలు, పుస్తకావిష్కరణలు వంటి సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించారు. చిన్ననాటి మిత్రుడి అభినందన: వి. నారాయణ చారి చిన్ననాటి మిత్రులు అయిన ప్రభుత్వ అగ్నిమాపక శాఖ అధికారి బి.నారాయణ, బిజినెస్ మ్యాన్ కె.చెన్నారెడ్డి ఇద్దరు మిత్రులు మాట్లాడుతూ.. చిన్ననాటి నుంచే నారాయణ చారికి నాటకాలంటే ఎంతో ఆసక్తి ఉండేదని తెలిపారు. ఉద్యోగ బాధ్యతలలో ఉన్న సమయంలో కూడా కళారంగంపై ఉన్న మక్కువను వదులుకోకుండా నాటక ప్రదర్శనలు కొనసాగించారని గుర్తు చేశారు. పద్య నాటకాలపై ఆయనకున్న అపారమైన ప్రేమ, పాత్రకు అనుగుణంగా పరకాయ ప్రవేశం చేసే నటనా ప్రతిభ, తోటి కళాకారులను ప్రోత్సహించే స్వభావం ఆయనను ప్రత్యేక కళాకారుడిగా నిలబెట్టాయని పేర్కొన్నారు. ఐదు దశాబ్దాలుగా నాటక రంగానికి ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ ఎంపీడీవోగా పదవీ విరమణ చేసినప్పటికీ వి.నారాయణ చారి కళామతల్లికి సేవ చేయాలనే తన సంకల్పాన్ని కొనసాగిస్తున్నారు. "రంగస్థలమే నా జీవితం.. నాటకమే నా శ్వాస. నాటక కళాభివృద్ధి, తోటి కళాకారులను ప్రోత్సహించడం కోసం జీవితాంతం కృషి చేస్తా" అని ఆయన తెలిపారు.

పత్తి చేనులో అంతర పంటగా గంజాయి సాగు

బోథ్ మండలం పట్నాపూర్ శివారులో రెండు వేర్వేరు కేసుల్లో 33 గంజాయి మొక్కలు స్వాధీనం

స్వాధీనం చేసుకున్న గంజాయి మొక్కల విలువ రూ.3.30 లక్షలు

గంజాయి సాగు, విక్రయాలు, అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు -- ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి

ఆదిలాబాద్ జిల్లా లోకల్ గైడ్ అక్టోబర్ 25 బోథ్ : బోథ్ మండలం పట్నాపూర్ గ్రామ శివారులోని వ్యవసాయ భూముల్లో పత్తి పంట మధ్య అంతర పంటగా అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై బోథ్ పోలీసులు రెండు వేర్వేరు కేసులు నమోదు చేసి, మొత్తం 33 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి మొక్కల విలువ సుమారు రూ.3,30,000 ఉంటుందని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు.

మొదటి కేసు వివరాలు:

ఈ నెల 24వ తేదీ ఉదయం అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బోథ్ ఎస్ఐ వి. పురుషోత్తం సిబ్బందితో కలిసి పట్నాపూర్ గ్రామ శివారులోని వ్యవసాయ భూమిలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పత్తి చేనులో గంజాయి మొక్కలు సాగు చేస్తున్న నిందితుడు రాములు కొమ్రం ను గుర్తించారు. ఈ కేసులో మొత్తం 17 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 8 మొక్కలు ఐదు అడుగుల ఎత్తు, 7 మొక్కలు నాలుగు అడుగుల ఎత్తు, 2 మొక్కలు మూడు అడుగుల ఎత్తు ఉన్నాయి. ఒక్కో మొక్క విలువ సుమారు రూ.10,000 చొప్పున మొత్తం రూ.1,70,000 విలువైన గంజాయి మొక్కలను సీజ్ చేశారు.

రెండో కేసు వివరాలు:

అదే రోజు మధ్యాహ్నం అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బోథ్ ఎస్ఐ వి. పురుషోత్తం పోలీసు సిబ్బంది పట్నాపూర్ గ్రామ శివారులోని మరో వ్యవసాయ భూమిలో తనిఖీలు నిర్వహించారు. అక్కడ పత్తి చేనులో గంజాయి మొక్కలు సాగు చేస్తున్న నిందితుడు సిదం చిత్రు ను గుర్తించారు. ఈ కేసులో మొత్తం 16 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 7 మొక్కలు ఐదు అడుగుల ఎత్తు, 9 మొక్కలు నాలుగు అడుగుల ఎత్తు ఉన్నాయి. ఒక్కో మొక్క విలువ సుమారు రూ.10,000 చొప్పున మొత్తం రూ.1,60,000 విలువైన గంజాయి మొక్కలను సీజ్ చేశారు.

నిందితుల వివరాలు:

1. రాములు కొమ్రం(37), ం/శీ గంగారాం, పట్నాపూర్ గ్రామం, బోథ్ మండలం, ఆదిలాబాద్ జిల్లా.2. సిదం చిత్రు (50), సిదం జంగు, తాకిగూడ గ్రామం, గుడిహత్నూర్, ప్రస్తుతం పట్నాపూర్ గ్రామం, బోథ్ మండలం.విచారణలో రెండో కేసులోని నిందితుడు పట్నాపూర్ గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నట్లు, తన బంధువుకు చెందిన వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నట్లు తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. గంజాయి వినియోగించే అలవాటు ఉండటంతో, గంజాయి నుంచి సేకరించిన విత్తనాలను ఉపయోగించి డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో పత్తి చేనులో ఎవరికీ తెలియకుండా గంజాయి సాగు చేసినట్లు విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి మాట్లాడుతూ, గంజాయి సాగు చేయడం, వినియోగించడం, విక్రయించడం, అక్రమ రవాణాకు పాల్పడటం చట్టరీత్యా నేరమని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా గంజాయి సాగు చేస్తున్నట్లు లేదా విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ కార్యకలాపాలపై జిల్లా పోలీసు శాఖ నిరంతరం నిఘా కొనసాగిస్తుందని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ దాడుల్లో బోథ్ ఎస్ఐ వి. పురుషోత్తం, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎల్నినో ఎఫెక్ట్ తో దసరా సెలవులు పొడిగింపు..!

గోదావరి నుండి నిలిచిన నీటి సరఫరా..!

ఇంటిదారి పట్టిన 9 వేల మంది స్టూడెంట్స్..!

అదిలాబాద్ జిల్లా లోకల్ గైడ్ అక్టోబర్ 25 (బాసర) : చదువుల తల్లి కొలువైన బాసర బాసర రాజీవ్ గాంధీ నైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ట్రిపుల్ ఐటీ) క్యాంపస్లో ఎబినినో సిగ విద్యార్థుల చదువులపై ప్రభావం చూపుతోంది. ఈసారి వర్షా భావ దుర్భిక్షం, వేసవిని తలపిస్తున్న ఎండల కారణంగా జీవనదిగా పేరున్న బాసర వద్ద గోదావరి ఎదారిని తలపిస్తోంది. మహారాష్ట్ర నుండి బాసరలో ప్రవేశించే గోదావరి ఈసారి అడుగంటిపోయి తాగునీటికి వెంపర్లాడే పరిస్థితి నెలకొంది. ఇక్కడినుండే బాసర ట్రిపుల్ ఐటీ క్యాంపస్ కు నీటిని ప్రత్యేక పైప్ లైన్ ద్వారా సమీప చెరువులో దంప్ చేసి వేలాదిమంది విద్యార్థుల నిత్య కృత్యాలకు, తాగునీటి అవసరాలకు విని యోగిస్తారు. అయితే గడిచిన నెల రోజుల నుండి తీవ్ర వర్షాభావ పరిస్థితులతో భూగర్భ జలాలు అడుగంటిపోయి గోదావరి తో పాటు పరిసర చెరువుల్లో కూడా నీటి కరువు కలవర పెట్టిస్తోంది. దసరా సెలవుల వరకు నెట్టుకొచ్చిన విద్యార్థులు ఇక తాగునీటి అవసరాలకు కూడా నీరు దొరకని పరిస్థితి

విద్యార్థుల చదువులపై ప్రభావం

దసరా సెలవులు పొడగింపు...!

త్రిబుల్ ఐటీ లో దసరా సెలవుల అనంతరం శుక్రవారం పునుసా రంభం కావాల్సిన క్యాంపస్ లో నీటి కొరత కారణంగా విద్యార్థుల హాజరు పడిపోవడంతో యూచీవ ర్సిటీ వైస్ ఛాన్స్ లర్ తాత్కాలి కంగా సెలవులు పొడగిస్తున్నట్లు ప్రకటించారు. తర్వాత తేదీ ప్రకటించే వరకు మరికొన్ని రోజులు సెలవులు ఉంటాయని వైస్ ఛాన్స్ లర్ పేర్కొన్నారు.

క్యాంపస్ లో రోజుకు 25 లక్షల లీటర్ల అవసరం..!

బాసర ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లో 9 వేల మందికి పైగా విద్యార్థులు చదువులు కొనసాగిస్తు న్నారు. మరో 2వేల మంది బోధన, బోధనేతర సిబ్బంది అవసరాలకు కలిపి ప్రతిరోజూ సుమారు 25 లక్షల లీటర్ల నీరు ఇక్కడ అవసరమవుతోంది. అయితే ప్రస్తుతం సుమారు 14 లక్షల లీటర్ల నీరు మాత్రమే సరఫరా అవుతున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. దీంతో రోజుకు సుమారు 10 నుండి 12 లక్షల లీటర్ల నీటి కొరత ఏర్పడు తోంది. విద్యార్థులంతా క్యాంపస్ కు తిరిగి చేరితే తాగునీటితోపాటు స్నానాలు, వంటశాల, పారిశుద్ధ్య నిత్యకృత్య అవసరాలకు నీటి సరఫరా ఏ మాత్రం సరిపోదని అధి కారులు భావిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో తరగతులను ప్రారంభించడం కష్టమని పేర్కొం టున్నారు. ఎలినినో తెచ్చిన కష్టాల నేపథ్యం లో సెలవులను పొడిగించాలనీ నిర్ణయిం చారు. మునుపెన్నడూ ఇలాంటి పరిస్థితి ఏర్పడలేదని విద్యార్థులు పేర్కొంటున్నారు.

ప్రత్యామ్నాయ నీటి అవసరాలపై కసరత్తు..!

క్యాంపస్లో నీటి సమస్యను అధిగమించేందుకు అధికా రులు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారు. గోదావరి నది నుంచి క్యాంపస్ కు నేరుగా నీటిని సరఫరా చేసే అవకాశాలను పరిశీలిస్తు అవసరమైన ప్రత్యా మ్నాయ చర్యలు చేపట్టారు. రోజువారీ నీటి అవసరాలకు సరిపడా సరఫరా పునరుద్ధరించడమే లక్ష్యంగా ప్రయత్నా లు కొనసాగుతున్నాయి. కనీసం రోజుకు 25 లక్షల లీటర్లకు పైగా నీరు అందుబాటులోకి వచ్చిన తర్వాతే తర గతులను తిరిగి ప్రారంభించే అవకాశాలున్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

పునఃప్రారంభంపై ఉత్కంద..!

దసరా సెలవుల అనంతరం క్యాంపస్ తెరుచుకుంటుందని ఆశించిన విద్యార్థులు, తల్లిదండ్రులకు నీటి కొరత కారణంగా సెలవుల పొడిగింపు ప్రకటన వెలువడటంతో మరికొంతకాలం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. నీటి సరఫరా సమస్య పరిష్కారమై, విద్యార్థులకు అవసర మైన కనీస వసతులు అందుబాటులోకి వచ్చిన తర్వాతే క్యాంపస్ పునఃప్రారంభంపై తుది నిర్ణయం తీసుకోను న్నారు. ఈమేరకు వైస్ ఛాన్సలర్ త్వరలో తదుపరి ప్రకటన చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే జ్ఞాన సరస్వతి కొలువైన బాసర ప్రాంగణంలోనూ భక్తులు తాగునీటి సమస్య తో గడ్డు పరిస్థితులు ఎదుర్కొనే అవకాశం ఉంది. వచ్చే వచ్చే జూన్ లో గోదావరి పుష్కరాలు అధికార యంత్రం గానికి అగ్నిపరీక్షగా మారనున్నాయి./రి

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెక్కి

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అక్టోబర్ 28న అక్కడక్కడా అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం

రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

ఉరుములు, మెరుపులు, ఈదురుగాలుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

ఖమ్మం, అక్టోబర్-25: లోకల్ గైడ్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఖమ్మం జిల్లాలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత వాతావరణ శాఖ అక్టోబర్ 25న జారీ చేసిన వాతావరణ బులెటిన్ ప్రకారం ఈ నెల 27న జిల్లాలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 28న జిల్లాలో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలతో పాటు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిందని పేర్కొన్నారు. అక్టోబర్ 29న కూడా అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. వర్షాల నేపథ్యంలో రైతులు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని, చెట్ల క్రింద, విద్యుత్ స్తంభాల సమీపలో ఆశ్రయం పొందరాదని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని సంబంధిత శాఖల అధికారులు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికలు, జిల్లా యంత్రాంగం జారీ చేసే సూచనలను ప్రజలు, రైతులు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఉమ్మడి జిల్లాలో సుల్తానాబాద్ ప్యాక్స్‌కు అగ్రస్థానం79 మార్కులతో రికార్డు ప్రతిభ

పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 25(లోకల్ గైడ్) : ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పనితీరు మూల్యాంకనంలో సుల్తానాబాద్ ప్యాక్స్ 79 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచిందని సంఘం పాలకవర్గం తెలిపింది. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల పరిధిలోని ప్యాక్స్‌ల పనితీరును పరిశీలించగా సుల్తానాబాద్ సంఘం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిందని పేర్కొంది. రైతులకు సకాలంలో రుణాల అందజేత, ఎరువులు, విత్తనాల సరఫరా, ధాన్యం సేకరణలో పారదర్శకత, వ్యాపార విస్తరణ, రుణాల వసూళ్లు, డిజిటలైజేషన్, ఉత్తమ నిర్వహణ ప్రమాణాల అమలులో ప్రతిభ కనబరిచినందుకు ఈ మార్కులు లభించాయని తెలిపింది.ఈ సందర్భంగా ప్యాక్స్ పీఏసీ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుల నమ్మకం, పాలకవర్గ సభ్యుల సహకారం, సిబ్బంది నిరంతర కృషితోనే ఈ ఘనత సాధ్యమైందన్నారు. భవిష్యత్తులోనూ రైతులకు మరింత వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సుల్తానాబాద్ ప్యాక్స్ సాధించిన విజయంపై సంఘ సభ్యులు, స్థానిక రైతులు, పాలకవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సంఘం అభివృద్ధికి సహకరించిన అధికారులు, సిబ్బంది, రైతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

క్షేత్ర పర్యటనలో విద్యార్థులు

పంటల్ని పరిశీలించిన ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాల పిల్లలు

పెద్దపల్లి జిల్లా అక్టోబర్25లోకల్ గైడ్) : కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఇంగ్లిష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పిల్లలు ఆదివారం ఉదయం ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటనకు వెళ్ళి, గ్రామంలోని వివిధ రకాల పంటల్ని పరిశీలించారు. పసుపు, పత్తి, మిర్చి, కంది, వరి మొదలైన పంటల్ని ప్రత్యక్షంగా పరిశీలించి, వాటికి సంబంధించిన విషయ పరిజ్ఞానాన్ని పొందారు. పంట మొక్కల పెరుగుదలకు అనుకూల, ప్రతికూల పరిస్థితులు, కావాల్సిన పదార్థాలు, మొక్కల బాగాలు, ఆహార, వ్యాపార పంటలు, అంతర పంటల గురించి ఈర్ల సమ్మయ్య పిల్లలకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలో పిల్లలతో రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి, వారితో మాట్లాడించారు.కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఎడ్ల స్రవంతి, బండారి సరిత, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.క్షేత్ర పర్యటనలతోనే ప్రత్యక్ష జ్ఞానంక్షేత్ర పర్యటనల వల్ల పిల్లలకు ప్రత్యక్ష జ్ఞానం కలుగుతుంది. చెప్పిన దాని వల్ల వచ్చే జ్ఞానం కంటే పిల్లలు పరిశీలన చేయడం ద్వారా పొందే జ్ఞానం ఎక్కువ కాలం ఉంటుంది. అందుకని తరగతి గదిలో చెప్పిన పాఠాలను క్షేత్ర స్థాయిలో పిల్లల చేత పరిశీలింపజేస్తున్నాం. పాఠశాల పనివేళల్లో బోధనకు, పిల్లల విద్యాభ్యాసానికి ఆటంకం కలుగకుండా క్షేత్ర పర్యటనను సెలవు రోజుల్లో ఏర్పాటు చేస్తున్నాం. క్షేత్ర పర్యటన వల్ల పిల్లలు చాలా సంతోషంగా, స్వేచ్ఛా వాతావరణంలో ప్రత్యక్ష అనుభవం ద్వారా చక్కగా అనేక విషయాలు నేర్చుకోగలుగుతున్నారు.

మన్ కి బాత్ వీక్షించిన బంగ్లా

నారాయణపేట అక్టోబర్ 25: నర్వ మండల కేంద్రంలో 139 వ మన్ కిబాత్ ప్రోగ్రాం ను మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, నర్వ మండల బిజెపి అధ్యక్షుడు టి అజిత్ సింహారెడ్డి ఆధ్వర్యంలో వీక్షించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి విజయ్ రామ్, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు సాకలి బొజ్జన్న , నర్వ మాజీ సర్పంచ్ డా. వెంకటేశ్వర రావు,నర్వ మండల బిజెపి నాయకులు వావిలాల వెంకటేశ్వర్ రెడ్డి , హోటల్ హనుమంత్ రెడ్డి, టి.రాంరెడ్డి, లంకల బూత్ అధ్యక్షుడు అయ్యప్ప స్వామి నర్వ బూత్ అధ్యక్షుడు కిష్టారెడ్డి టి. బుచ్చిరెడ్డి, గొల్ల రాంచంద్రీ, బోయ పెద్ద ఆంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.

గేట్ కారేపల్లిలో పట్టభద్రుల ఓటరు నమోదు సహాయ కేంద్రం!

ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశాలతో కేంద్రం ఏర్పాటు..

ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డికి మద్దతుగా నమోదు ప్రక్రియకు శ్రీకారం

కారేపల్లి, అక్టోబర్ 25 (లోకల్ గైడ్ న్యూస్): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన పట్టభద్రులందరికీ ఓటు హక్కు కల్పించాలనే లక్ష్యంతో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు కారేపల్లి మండలం గేట్ కారేపల్లిలో పట్టభద్రుల ఓటరు నమోదు సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి తిరుమల రావు నివాసం వద్ద ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల పరిధిలోని అర్హులైన పట్టభద్రులు ఓటరు నమోదుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కాంగ్రెస్ నాయకులు కోరారు.

నవంబర్ 6 చివరి తేదీ.. పట్టభద్రులు అప్రమత్తం కావాలి!

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియకు నవంబర్ 6 చివరి తేదీ కావడంతో అర్హులైన పట్టభద్రులు చివరి నిమిషం వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని నాయకులు సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డికి మద్దతుగా ఓటరు నమోదు ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

అవసరమైన పత్రాలతో సహాయ కేంద్రాన్ని సంప్రదించండి

ఓటరు నమోదుకు అవసరమైన డిగ్రీ లేదా ప్రొవిజనల్ డిగ్రీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, ఓటరు గుర్తింపు కార్డు వివరాలు, మొబైల్ నంబర్‌తో సహాయ కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. సంబంధిత ఎన్నికల నిబంధనల ప్రకారం అవసరమైన పత్రాలను సమర్పించి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు. పట్టభద్రులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావడం ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. నవంబర్ 6 గడువును గుర్తుంచుకొని ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రులు వెంటనే స్పందించి ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, కారేపల్లి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ), జిల్లా నాయకుడు గుగులోత్ భీముడు, కడియాల సుధాకర్, సామినేని తిరుపతిరావు, చందనూరి రాములు, నూకల మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ భరోసా..

నరేష్ కుటుంబానికి రూ.5.50 లక్షల ఆర్థిక చేయూత!

భద్రాచలం బ్రాంచి మేనేజర్ సాంబయ్య చేతుల మీదుగా బీమా చెక్కు అందజేత.. కుటుంబ భవిష్యత్తుకు జీవిత బీమానే రక్షణ కవచం

కారేపల్లి, అక్టోబర్ 25 (లోకల్ గైడ్ న్యూస్): అనారోగ్య సమస్యలతో తమకు అండగా ఉంటాడనుకున్న కన్న కొడుకును కోల్పోయిన తల్లిదండ్రులకు ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్థిక భరోసా కల్పించింది. కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అలియాతండాకు చెందిన వంకుడోత్ నరేష్ ఇటీవల అనారోగ్య సమస్యలతో మరణించగా, ఆయన కుటుంబానికి ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ రూ.5 లక్షల 50 వేల బీమా పరిహారాన్ని అందజేసింది. ఆదివారం మృతుడి తల్లిదండ్రులైన సరియా బద్రి దంపతులకు భద్రాచలం బ్రాంచి మేనేజర్ సాంబయ్య, యూనిట్ మేనేజర్ పొడుగు రాజు చేతుల మీదుగా బీమా చెక్కును అందించారు.

జీవిత బీమాతో కుటుంబానికి ఆర్థిక భద్రత

ఈ సందర్భంగా ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ భద్రాచలం బ్రాంచి మేనేజర్ సాంబయ్య మాట్లాడుతూ.. జీవితంలో ఎదురయ్యే అనుకోని పరిస్థితులు కుటుంబాలను ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తాయని తెలిపారు. ముఖ్యంగా కుటుంబానికి ఆధారంగా నిలిచే వ్యక్తి మరణించినప్పుడు కుటుంబ సభ్యులు ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో జీవిత బీమా పరిహారం బాధిత కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలుస్తుందని వివరించారు. జీవిత బీమా అనేది కేవలం ఒక పాలసీ మాత్రమే కాదని, కుటుంబ భవిష్యత్తుకు భరోసా కల్పించే రక్షణ కవచమని సాంబయ్య పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా తగిన జీవిత బీమా పాలసీని తీసుకోవాలని సూచించారు. పాలసీ తీసుకునే సమయంలో నిబంధనలు, ప్రీమియం చెల్లింపులు, నామినీ వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు సైతం జీవిత బీమా ప్రాధాన్యతను గుర్తించి తమ కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐఎస్ దారావత్ రాంబాబు, భూక్యా లక్ష్మణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తాం...

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

రూ. 38 కోట్లతో మద్దులపల్లి నుంచి గొల్లగూడెం వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణం

ఏదులాపురం మున్సిపాలిటీలో ఇప్పటికే రూ. 75.50 కోట్ల నిధులు మంజూరు

ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు

ఏదులాపురం మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

ఏదులాపురం, అక్టోబర్ -25: లోకల్ గైడ్ : ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనితతో కలిసి పర్యటించిన మంత్రి, రూ.38 కోట్లతో మద్దులపల్లి నుంచి గొల్లగూడెం రోడ్డు వరకు చేపట్టనున్న నాలుగు లైన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్, డివైడర్, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులతో పాటు రూ.కోటి వ్యయంతో చేపట్టిన జంక్షన్ల అభివృద్ధి పనులను ప్రార ంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రూ.38 కోట్లతో చేపట్టనున్న నాలుగు లైన్ల రహదారి నిర్మాణం పూర్తయితే ఏదులాపురం ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. మద్దులపల్లి నుంచి గొల్లగూడెం వరకు నిర్మించనున్న ఈ రహదారితో పాటు సెంట్రల్ లైటింగ్, డివైడర్, సీసీ డ్రైన్ల నిర్మాణం చేపడుతున్నామని, పని లను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే ప్రభుత్వం రూ.75.50 కోట్ల నిధులను మంజూరు చేసిందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఏదులాపురాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పటికే సుమారు రూ.100 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు కేటాయింపులు జరిగాయని వివరించారు. రహదారులు, డ్రైనేజీలు, జంక్షన్ల అభివృద్ధి తదితర మౌళిక సదుపాయాలను మెరుగుపరిచి పట్టణ ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తామని స్పష్టం చేశారు.

ఆర్థిక సవాళ్ల మధ్యనూ సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం సమాంతరంగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సవాళ్లతో కూడుకున్నప్పటికీ పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు.గత పాలకులు సృష్టించిన ఆర్థిక అవరోధాలను అధిగమిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, ఇందిరమ్మ ప్రభుత్వం పేద ప్రజలకు ప్రతి దశలో అండగా నిలుస్తుందని అన్నారు. ప్రజల అవస రాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. సూపర్ ఎల్‌నినో ప్రభావం ఒక్క తెలంగాణ రాష్ట్రానికే పరిమితం కాదని, ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలు ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని మంత్రి తెలిపారు. రానున్న రోజుల్లో నీటి లభ్యతపై అనిశ్చితి నెలకొనే అవకాశం ఉన్నందున ప్రజలు, రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వానాకాలంలో రైతులు సాగు చేసిన తొలి పంటను కాపాడేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చుకైనా వెనుకాడదని స్పష్టం చేశారు. పంటలకు అవసరమైన నీరు, విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. అయితే, రానున్న కాలంలో నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రైతులు రెండో పంట వేయవద్దని విజ్ఞప్తి చేశారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించాలని కోరారు. .

తెలంగాణకు కేంద్రం సహకరించాలి:

సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా అవసరమని మంత్రి పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ రాష్ట్రంలో అధికారంలో లేకపోయినా తెలంగాణకు ఎలాంటి వివక్ష లేకుండా కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణకు అవసరమైన సహాయం అందేలా బీజేపీ ఎంపీలందరూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి రాష్ట్రానికి తగిన మద్దతు లభించేలా కృషి చేయాలని కోరారు. కరువు పరిస్థితులను గతంలో ఎదుర్కొన్న అనుభవం రైతులకు ఉందని, ప్రస్తుత పరిస్థితులను అర్థం చేసుకుని నీటిని పొదుపుగా వినియోగిస్తూ ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించినట్లు తెలిపారు. గిరిజన భవన్, వసతి గృహం, వివిధ రహదారుల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. రూ.38 కోట్లతో చేపట్టనున్న రహదారి నిర్మాణం ఎంతో ప్రాధాన్యత కలిగిన పనిగా పేర్కొంటూ, మంజూరైన నిధులను సమర్థవంతంగా వినియోగించి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రజలకు దీర్ఘ కాలికంగా ఉపయోగపడేలా పనులు చేపట్టాలని తెలిపారు.ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నాయకత్వంలో ఏదులాపురం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. మంత్రి దూరదృష్టి, అభివృద్ధి పట్ల ఉన్న ఆలోచనలతో మున్సిపాలిటీలో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత లభిస్తోందని పేర్కొన్నారు. ఏదులాపురం అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ ఎన్. శ్రీనివాస్, ఏదులాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, మున్సిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: కాలకమల్ రెడ్డి

మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:ఎస్పీ వినీత్

నారాయణపేట అక్టోబర్ 25 : ప్రస్తుత సమాజంలో వివిధ రూపాల్లో జరుగుతు న్న చీటింగ్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకట నలో తెలిపారు. అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకు ని కొందరు వ్యక్తులు ఉద్యోగాలు, పెట్టుబడులు, రుణాలు, బంగారం, స్థలా లు, ఆన్‌లైన్ వ్యాపారాలు, లక్కీ డ్రాలు, విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాల కు పాల్పడుతున్నారని తెలిపారు.ముఖ్యంగా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు, సులభంగా లోన్, తక్షణ ఉద్యోగం, లాటరీ గెలుపు వంటి ఆశాజనక మాటలతో ప్రజలను నమ్మ బలికి డబ్బులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి ప్రకటనలు, సోష ల్ మీడియా పోస్టులు, ఫోన్ కాల్స్, మెసేజ్‌లను నమ్మి ఎవరూ మోసపోవద్దని హెచ్చరించారు.ఇటీవల కొందరు ఫేక్ డాక్యుమెంట్లు, నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలు చూపించి స్థలాలు, ఇళ్లు అమ్ముతున్నట్లు నటిస్తూ మోసాలకు పాల్పడుతున్నా రని తెలిపారు. ఆస్తుల కొనుగోలు సమయంలో సంబంధిత పత్రాలను పూర్తి గా పరిశీలించి, అధికారిక ధృవీకరణ తీసుకున్న తర్వాతే లావాదేవీలు చేయాలని సూచించారు. అలాగే సోషల్ మీడియా ద్వారా పరిచయాలు పెంచు కుని డబ్బులు అడగడం, ఫేక్ అకౌంట్లతో మోసాలు చేయడం, ూ= కోడ్ స్కాన్ చేయమని చెప్పి బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు దోచుకోవడం వంటి ఘటన లు పెరుగుతున్నాయని తెలిపారు. అపరిచితులపై నమ్మకం ఉంచి ఆర్థిక లావాదేవీలు చేయవద్దని సూచించారు.విద్యార్థులు, యువత ఉద్యోగాల కోసం ప్రయత్నించే సమయంలో ప్రభుత్వ గుర్తింపు ఉన్న సంస్థలను మాత్రమే సంప్ర దించాలని, ముందస్తుగా డబ్బులు అడిగే సంస్థల పట్ల జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. మహిళలు బంగారం, చిట్‌ఫండ్లు, ఆన్‌లైన్ షాపింగ్ వంటి విషయాల్లో ప్రత్యేక అప్రమ త్తతతో వ్యవహరించాలని సూచించారు.ప్రజలు ఎవరైనా మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వా లని కోరారు. చీటింగ్ కేసు లపై జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుం దని, మోసగాళ్లను చట్ట పరంగా శిక్షిస్తామని తెలిపా రు.ప్రజల అప్రమత్తతే మోసాలకు అడ్డుకట్ట వేయ గలదు. అనుమానం వచ్చి న వెంటనే పోలీసులను సంప్రదించాలి అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

బ్రహ్మణ శంఖారానికి తరలిన బ్రాహ్మణులు

నారాయణపేట అక్టోబర్ 25: ఉమ్మడి పాలమూరు జిల్లా జడ్చర్లలో ఆదివారం జరిగిన బ్రాహ్మణ శంఖారావం కు నారాయణపేట జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుంచి బ్రాహ్మణులు,మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.నారాయణపేట జిల్లా కేంద్రం నుంచి పలు బస్సుల్లో తరలి వెళ్లారు.

పట్టభద్రుల చూపు కాంగ్రెస్ వైపే

పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు....వెల్లడిలి

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్25(లోకల్ గైడ్ న్యూస్) :హనుమకొండ న్యూ శాయంపేట 31వ డివిజన్,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు అర్హులైన పట్టభద్రులను కలిసి ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ్రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.గత పది సంవత్సరాల్లో జరగని ఎన్నో అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల వ్యవధిలోనే చేపడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా బత్తిని శ్రీనివాస్ రావు తెలిపారు. అలాగే నిరుద్యోగ యువత కలలను సాకారం చేసే దిశగా గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, ఎస్ఐ, కానిస్టేబుల్, ఆరోగ్యశాఖ, ఇంజనీరింగ్ తదితర శాఖల్లో ఉద్యోగ నియామకాలపై ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి అర్హులైన పట్టభద్రుడిని కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధే లక్ష్యం... ప్రజాసేవే ధ్యేయం. పట్టభద్రుల ఆశలు- కాంగ్రెస్‌తోనే అభివృద్ధి పథం.పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో 31వ డివిజన్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ ప్రచారం జోరుగా కొనసాగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు, డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మామిండ్ల సురేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల ముదిరాజ్ భవనానికి 25లక్షలు

ఎంపీ గడ్డం వంశీకృష్ణ....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : ముదిరాజ్ సమాజం అభివృద్ధి,సంఘం పెండింగ్ సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ హామీ ఇచ్చారు. మంచిర్యాలలో ఆదివారం నిర్వహించిన ముదిరాజ్ సింహగర్జనకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ తో కలిసి పెద్దపల్లి ఎంపి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మంచిర్యాల పట్టణంలో ముదిరాజ్ భవన నిర్మాణానికి తన ఎంపీ నిధుల నుండి 25 లక్షలు కేటాయిస్తానని ప్రకటించారు.భవనానికి సంబంధించిన స్థల కేటాయింపు అంశంపై మంత్రి,జిల్లా కలెక్టర్ లతో మాట్లాడి త్వరితగతిన ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4వేల 800 ముదిరాజ్ సొసైటీలు ఉండగా,మంచిర్యాల ప్రాంతంలోనే వెయ్యికి పైగా సొసైటీలు ఉన్నాయని ఎంపీ పేర్కొన్నారు.సొసైటీలకు ఎన్నికలు త్వరగా నిర్వహించేలా సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తామని,ఎన్నికలు,చైర్మన్ల ఎంపిక ప్రక్రియలో ముదిరాజ్ సంఘానికి అండగా ఉంటామని తెలిపారు.ముదిరాజ్ సంఘ సభ్యులకు సంబంధించిన ఇన్సూరెన్స్ పథకాలలో కొన్ని కేసులు పెండింగ్‌లో ఉండటం,మరికొన్ని కేసుల్లో నిర్ణయాలు తీసుకోకపోవడం వంటి సమస్యలు తన దృష్టికి వచ్చాయని తెలిపారు.ఇన్సూరెన్స్‌కు సంబంధించిన పెండింగ్ సమస్యలపై న్యాయబద్ధంగా పరిష్కారం లభించేలా దృష్టి సారించి ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు.కాకా వెంకటస్వామిని గుర్తు చేసుకుంటు తనను పార్లమెంట్‌కు పంపించి ఆశీర్వదించిన ముదిరాజ్ సమాజం ప్రజలకు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు.వారి ఆశీర్వాదం ఎల్లప్పుడు తనపై ఉండాలని కోరుతు ముదిరాజ్ సమాజం బలోపేతానికి అవసరమైన ప్రతి అంశంలో తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వర్ధన్నపేట నియోజకవర్గ సమావేశం లో

హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి...వెల్లడి

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్25(లోకల్ గైడ్ న్యూస్) : డీసీసీ కార్యాలయంలో ఓటరు నమోదు డెస్క్.. సద్వినియోగం చేసుకోవాలి, హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి.నవంబర్ 6 లోగా ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు కావాలి. హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ డీసీసీ అధ్యక్షులు ఎండి అయ్యూబ్, టీపీసీసి మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, మల్లారెడ్డిపల్లి పి ఎ సి ఎస్ ఛైర్మన్ బయగొని కుమార స్వామి, హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కె.ఆర్.దిలీప్ రాజ్, జవహర్ బాల్ మంచ్ వరంగల్ జిల్లా ఛైర్మన్ జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, డివిజన్, మండల అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారిక అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించడమే మన ఏకైక లక్ష్యం కావాలి. ఈ ఎన్నికలకు సంబంధించి సెప్టెంబర్ 28 నుంచే ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమైంది, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి నవంబర్ 6 వరకు మాత్రమే గడువు ఉందని సూచించారు.పట్టభద్రులకు ఓటు నమోదు ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు డీసీసీ ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం నుండే హనుమకొండ డీసీసీ కార్యాలయంలో ప్రత్యేక 'ఓటరు నమోదు సహాయక డెస్క్' ను ఏర్పాటు చేశామని, జిల్లాలోని పట్టభద్రులందరూ, కాంగ్రెస్ కార్యకర్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరితో ఇక్కడికి వచ్చి ఓటు నమోదు చేయించాలని కోరారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షా సమావేశంలో వెల్లడైన వివరాల ప్రకారం.. వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గంలో పట్టభద్రుల ఓటర్ల నమోదు కేవలం 48 శాతంగానే ఉందని, ఈ విషయంలో మనం మరింత వేగంగా పుంజుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో ఓటు హక్కు ఉన్నవారైనా సరే, ఈసారి ఖచ్చితంగా మళ్లీ ఫామ్-18 పూరించి కొత్తగా నమోదు చేసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని డివిజన్లలో, గ్రామీణ ప్రాంతాల్లో ఓట్ల నమోదుపై ప్రత్యేక సమీక్షలు జరుపుతూ క్యాంపెయిన్ లను వేగవంతం చేయాలని, ప్రతిపక్షాల వ్యూహాలను తిప్పికొడుతూ క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని ముందంజలో నిలపాలని కోరారు. ప్రతి గ్రామం, మున్సిపాలిటీ, వార్డుల్లో ఉన్న పట్టభద్రులను, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులను గుర్తించి, ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ద్వారా లేదా మన డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు సహాయక డెస్క్ ద్వారా వారి ఓట్లను వంద శాతం నమోదు చేయించే బాధ్యతను మండల, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు భుజాన వేసుకోవాలని అన్నారు. గత ఎన్నికల కంటే ఈసారి వర్ధన్నపేటలో రికార్డు స్థాయిలో ఓట్ల నమోదు జరగేలా చూడాలని ఈ సందర్భంగా అన్నారు. ఎమ్మెల్యే సూచన మేరకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పనిచేసి మన అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేయాలి అని వెంకట్రామ్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఎస్ఐఆర్ కో ఆర్డినేటర్ ను పరామర్శించిన నాతరి స్వామి...

బెల్లంపల్లి (లోకల్ గైడ్) : బెల్లంపల్లి నియోజకవర్గ ఎస్ఐఆర్ కో ఆర్డినేటర్ ఎండి ఖాజా పాషా గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కన్వీనర్ నాతరి స్వామి ఆయన నివాసంలో కలిసి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఆయనకు మెరుగైన వైద్య సహాయ సహకారాలు అందించడానికి అందుబాటులో ఉంటామని భరోసా కల్పించారు.ఆరోగ్యం మెరుగుపడేంతవరకు వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని సూచించారు.ఆయన వెంట మైనార్టీ నాయకులు మునీర్ పాషా,ఓబిసి నాయకులు బండి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మంత్రి పొంగులేటికి ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల జేఏసీ నాయకుల వినతి

ఖమ్మం , అక్టోబర్ 25: లోకల్ గైడ్ : జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఖమ్మం జిల్లా ఎన్ హెచ్ ఎం జేఏసీ నాయకులు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు . రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టడానికి గల కారణాలను మరియు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు . రాష్ట్రంలో సుమారు 17,600 మంది ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నప్పటికీ , ఉద్యోగ భద్రత , వేతనాలు , వైద్య సదుపాయాలు , ఇతర సేవా ప్రయోజనాల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు . ఉద్యోగ భద్రత కల్పించడం , సమాన పనికి సమాన వేతనం అమలు , మహిళలకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు , ఈ హెచ్ ఎస్ ద్వారా నగదు రహిత వైద్యం , ప్రతి నెలా 5వ తేదీలోపు జీతాల చెల్లింపు వంటి డిమాండ్లను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు . అలాగే వార్షిక 5 శాతం ఇంక్రిమెంట్ , 8 శాతం లాయల్టీ బోనస్ , 2022 నుంచి పెండింగ్‌లో ఉన్న బకాయిల చెల్లింపు , రూ.20 లక్షల గ్రాట్యుటీ , ఉద్యోగి మరణిస్తే రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు అర్హులైన కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు . ఔట్‌సోర్సింగ్ విధానంపై పునఃపరిశీలన చేసి ఉద్యోగులను స్టేట్ హెల్త్ సొసైటీ పరిధిలో కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు . గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నిరంతర ఆరోగ్య సేవలు అందిస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలను మానవీయ దృక్పథంతో పరిశీలించి , న్యాయమైన డిమాండ్లను సానుకూలంగా పరిష్కరించాలని నాయకులు కోరారు . ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం జేఏసీ నాయకులు డాక్టర్ మాధవి , రఘురామ్ , డాక్టర్ వెంకట్‌లాల్ , డాక్టర్ వి.వి.రావు , డాక్టర్ మనోజ్ , డాక్టర్ కాశయ్య తదితరులు పాల్గొన్నారు .

భీమిని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : తీవ్ర వర్షా బావ పరిస్థితులలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న భీమిని మండలాన్ని కరువు జాబితాలో చేర్చాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ పేర్కొన్నారు.మంచిర్యాల జిల్లా భీమిని మండలంలోని అక్కలపెల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం భీమిని మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎల్ నినో ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని,పంటల సాగు చేసేందుకు అనుకూల పరిస్థితులు లేకపోవడంతో వ్యవసాయ రంగం సంక్షోభంలో పడుతుందని,కరువు పరిస్థితుల కారణంగా తాగునీరు,సాగునీటి సమస్యలు తీవ్రమైతున్నాయని అయినప్పటికీ ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆరోపించారు.రైతులకు సాగునీరు అందించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కరువు పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం రాజేష్,దుర్గం ఓంకార్,చాపిడి భీమయ్య,దుర్గం శివరాం,దుర్గం శంకర్,జాడి పోచం,జాడి లక్ష్మి,దుర్గం పద్మ,చాపిడి రాజన్న,దుర్గం వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు కు ప్రభుత్వ కార్యాలయాల వరుస.. అభివృద్ధికి కొత్త ఊపు!

త్వరలో ఆర్టీఏ కార్యాలయం, అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు

రూ.25 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభానికి సిద్ధం

లోకల్ గైడ్ -- ఆమనగల్లు అక్టోబర్ 25:రంగారెడ్డి జిల్లా : ఆమనగల్లు పట్టణంలో నూతన ప్రభుత్వకార్యాలయాల ఏర్పాటుతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్య నాయక్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృషితో పట్టణానికి మరిన్ని ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో శుభ్రత పనులను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్య నాయక్ పర్యవేక్షించారు. జేసీబీ సహాయంతో ప్రాంగణాన్ని శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ శంకరయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు గుర్రం కేశవులు, కౌన్సిలర్ సునీత ప్రశాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పత్య నాయక్ మాట్లాడుతూ.. గత నెల రోజుల వ్యవధిలోనే ఆమనగల్లు పట్టణానికి అదనపు కోర్టు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ఏసీపీ కార్యాలయం మంజూరై అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. రానున్న ఒకటి, రెండు నెలల్లో ఆర్టీఏ కార్యాలయం, అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కానున్నాయని వెల్లడించారు. అదేవిధంగా సుమారు రూ.25 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలో ప్రారంభించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలు, వైద్య సేవలు పట్టణ ప్రజలకు చేరువ కావడంతో వివిధ పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వ సేవలు ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుతో పాటు రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని పత్య నాయక్ తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. కొత్త ప్రభుత్వ కార్యాలయాలు, అభివృద్ధి పనులతో ఆమనగల్లు పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు పూసల సత్యం, ఫరీద్, సురేష్ నాయక్, శివ, మహేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్‌లో నందారం నరసింహ గౌడ్ నివాసంలో ప్రజాప్రతినిధుల ఆత్మీయ విందు

-ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యేలు మహిపాల్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి

అమీన్‌పూర్, అక్టోబర్ 25 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ విందు కార్యక్రమానికి పలువురు ముఖ్య ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ.. నందారం నరసింహ గౌడ్ నివాసానికి రావాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నానని, వివిధ కార్యక్రమాల కారణంగా ఇంతకాలం రావడం సాధ్యపడలేదని తెలిపారు. ఆదివారం సమయం కుదరడంతో ఇక్కడికి వచ్చి అందరితో కలిసి మధ్యాహ్న భోజనం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నాయకులు, కార్యకర్తలు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ ముఖ్య అతిథులకు సాదర స్వాగతం పలికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారితో కలిసి ఆత్మీయ మధ్యాహ్న విందులో పాల్గొన్నారు. స్థానిక అభివృద్ధి, ప్రస్తుత రాజకీయ పరిస్థితులతో పాటు ప్రజా సమస్యలపై నేతలు కొద్దిసేపు చర్చించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రాంరెడ్డి

భూగర్భజలాల పెంపునకు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టాలి

రావిచేడ్ సర్పంచ్ బొప్పిడి గోపాల్ పిలుపు

లోకల్ గైడ్ -- కడ్తాల్/ఆమనగల్లు, అక్టోబర్ 25: భూగర్భజలాల మట్టం పెంచేందుకు ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు, రావిచేడ్ గ్రామ సర్పంచ్ బొప్పిడి గోపాల్ సూచించారు. వర్షపు నీటిని వృథా చేయకుండా ఒడిసిపట్టి భూగర్భజలాలను పెంపొందించేందుకు ప్రజలు, రైతులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బొప్పిడి గోపాల్ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదయ్యే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఇంటి వద్ద, రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో, బోరుబావుల సమీపంలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. ఇంకుడు గుంతలతో పాటు రైతులు తమ పొలాల్లో నీటి నిల్వ కుంటలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవచ్చని పేర్కొన్నారు. తద్వారా భూగర్భజలాల పెంపునకు దోహదపడటంతో పాటు భవిష్యత్తులో నీటి కొరతను కొంతవరకు అధిగమించవచ్చని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి నీటిబొట్టును సద్వినియోగం చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచుతూ గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రవికుమార్, హనుమంతు నాయక్, అనిల్, నాయకులు పాండు, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్, క్షేత్ర సహాయకుడు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కోట మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న 'అక్షరం ఆయుధం' మీడియా బృందం!

ప్రజా సమస్యలే లక్ష్యంగా.. ప్రజల పక్షాన నిలుస్తాం: అధ్యక్షుడు ఆంగోత్ రాముడు

కారేపల్లి, అక్టోబర్ 25(లోకల్ గైడ్ న్యూస్): ప్రజల మధ్య ఉంటూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ, సమాజ శ్రేయస్సు కోసం అక్షరాన్ని ఆయుధంగా చేసుకుని పనిచేస్తున్న 'అక్షరం ఆయుధం' విలేకరుల మిత్రబృందం సభ్యులు ఈరోజు శ్రీ కోట మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు పొంది, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 'అక్షరం ఆయుధం' విలేకరుల మిత్రబృందం అధ్యక్షుడు ఆంగోత్ రాముడు, ఉపాధ్యక్షుడు భూక్య రవీందర్, కోశాధికారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు ఎక్కడ ఏ సమస్య ఎదురైనా వాటిని గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, ప్రజల గొంతుకగా నిలవడం తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని, నిష్పక్షపాతంగా వార్తలను ప్రజల్లోకి తీసుకెళ్తూ సమాజాభివృద్ధికి తోడ్పడతామని తెలిపారు.

ఎంగేజ్‌మెంట్ వేడుకలో బీఆర్ఎస్ జిల్లా మైనారిటీ నాయకుడు షేక్ గౌసుద్దీన్

కారేపల్లి ఐదో వార్డులో యాకూబ్ కుమార్తె నిశ్చితార్థానికి హాజరైన బీఆర్ఎస్ నాయకులు

కారేపల్లి,అక్టోబర్ 25 (లోకల్ గైడ్): కారేపల్లి మండల కేంద్రంలోని ఐదో వార్డుకు చెందిన బేకరీ యాకూబ్ కుమార్తె నిశ్చితార్థ వేడుకకు బీఆర్ఎస్ జిల్లా మైనారిటీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, నూతన జీవితంలోకి అడుగుపెడుతున్న జంట సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎండీ కలియుల్లా ఖాన్, షేక్ మోసి, తోహిద్, అజారుద్దీన్, అబ్దుల్ వాహిద్ తదితరులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. నిశ్చితార్థ వేడుక కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో సందడిగా జరిగింది.

దసరా సందర్భంగా సిఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ

-పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం.. బలరామ్ యాదవ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సిఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల సేవలను ఆయన అభినందించారు. ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతిరోజూ ఎలాంటి పరిస్థితుల్లోనైనా విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో విలువైనవని బలరామ్ యాదవ్ అన్నారు. పండుగల సమయంలో కూడా విధులకు హాజరై నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్న కార్మికులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. దసరా పండుగ సందర్భంగా కార్మికులకు తన వంతుగా చీరలను అందజేయడం ఆనందంగా ఉందన్నారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సమాజానికి నిరంతరం సేవలందించే పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం మరింత ప్రోత్సాహం, సంక్షేమ కార్యక్రమాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సిఎంసీ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులు బలరామ్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కాళేశ్వరం వైఫల్యాలపై కాంగ్రెస్ నాయకుల ప్రశ్నాస్త్రాలు

మోటార్లు కాలిపోయి, నీట మునిగింది ఎవరి పాలనలో?

భూపాలపల్లి :(లోకల్ గైడ్ ప్రతినిధి) : బ్యారేజీలు కూలిపోయింది ఎవరి హయాంలో కాలిపోయిన మోటార్లు, కూలిపోయిన బ్యారేజీలు నిర్మించిన కేసీఆర్‌ను వదిలేసి, కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని మహాదేవపూర్ మండల కాంగ్రెస్ నాయకులు మంచినీళ్ల దుర్గయ్య, లేతకారి రాజబాబు తీవ్రంగా ఖండించారు. లక్షల కోట్లు వెనకేసుకున్న కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే ముందు ఆత్మవిమర్శ చేసుకోవాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ నాయకులు రావడం కాదు. స్వయంగా కేసీఆరే మెడిగడ్డ, కన్నెపల్లికి వచ్చి, తెలంగాణ సమాజాన్ని ముంచినందుకు ముక్కు నేలకు రాసి, ఇదే మెడిగడ్డ సాక్షిగా ప్రజలకు క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

జోగు రామన్నను 50 వేల మెజార్టీతో గెలిపిస్తాం

యువ నాయకుడు భార్గవ్ దేశ్‌పాండే

కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక.. నవంబర్ 1న రైతు గర్జనను విజయవంతం చేయాలి: జోగు రామన్న పిలుపు

రైతు గర్జన వాల్ పోస్టర్లను విడుదల..

ఆదిలాబాదు లోకల్ గైడ్ అక్టోబర్ 25 : ఆదిలాబాద్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ మంత్రి జోగు రామన్నను 50 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించుకుంటామని యువ నాయకుడు భార్గవ్ దేశ్‌పాండే ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో జోగు రామన్న నాయకత్వానికి మద్దతు తెలుపుతూ భార్గవ్ దేశ్‌పాండే తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి జోగు రామన్న సమక్షంలో నిర్వహించిన విలేకరుల సమావేశానికి ముందు రైతు గర్జన పోస్ట పోస్టర్లను స్థానిక నాయకులతో కలిసి జోగు రామన్న విడుదల చేశారు.. అనంతరం సమావేశంలో భార్గవ్ దేశ్‌పాండే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతుల సంక్షేమాన్ని పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతుబంధు, రైతుబీమా పథకాలను కొనసాగించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. ఉద్యోగాలు కోరుతున్న యువతపై లాఠీచార్జీలు చేయడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజా సమస్యలను పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ పాలన తెలంగాణకు శ్రీరామరక్ష అని భార్గవ్ దేశ్‌పాండే పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు, ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు అమలయ్యాయని తెలిపారు. సర్పంచ్ స్థాయి నుంచి మంత్రి స్థాయికి ఎదిగిన జోగు రామన్న ఆదిలాబాద్ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన నాయకత్వంలో పనిచేయడం తమకు గౌరవంగా ఉంటుందని, ఆయన సూచనలు, ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వెల్లడించారు. బీఆర్ఎస్‌లో గ్రూపు రాజకీయాలు వస్తాయని ఆశించే కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఆ ఆలోచనలు మానుకొని ప్రజలకు సేవ చేయడంపై దృష్టి పెట్టాలని సూచించారు.

నవంబర్ 1న రైతు గర్జనను విజయవంతం చేయాలి: జోగు రామన్న

అనంతరం మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో చేరిన భార్గవ్ దేశ్‌పాండేకు, ఆయన అనుచరులకు ఘన స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. నవంబర్ 1వ తేదీన ఆదిలాబాద్‌లోని డైట్ మైదానంలో సాయంత్రం 5:30 గంటలకు కేటీఆర్ సమక్షంలో రైతు గర్జన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గ్రామాలు, పట్టణాల నుంచి రైతులు, ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాల పాలనలో రైతుల సంక్షేమం దెబ్బతింటోందని జోగు రామన్న విమర్శించారు. ఎల్‌నినో ప్రభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి అండగా నిలవడంలో విఫలమయ్యాయని అన్నారు. రైతు ఆత్మహత్యలు పెరిగిపోతున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చలనం రావడం లేదని వ్యక్తం చేశారు. రైతులకు రైతుబంధు, రైతుబీమా పథకాలను కొనసాగించాలని, రైతు రుణాలను మాఫీ చేయాలని, పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సమస్యలు, సాగునీటి కొరత కారణంగా పంటలు దెబ్బతింటున్నాయని, కనీసం ప్రాజెక్టుల ద్వారా నీటిని అందించడంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు అండగా నిలిచి భరోసా కల్పించేందుకే బీఆర్ఎస్ పార్టీ రైతు గర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వారి హక్కుల సాధన కోసం పార్టీ పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. రైతు గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని జోగు రామన్న కోరారు.ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, పట్టణ అధ్యక్షుడు అలాల్ అజయ్, ఫ్లోర్ లీడర్ వెనగంటి ప్రకాష్, ఆత్రం వెంకటేష్, సలీం, అన్నెల వసంత్, దిగుట్ల అనిల్, కొండ గణేష్, దమ్మాపాల్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి నియోజకవర్గంలో పట్టభద్రుల ఓటు నమోదుపై ప్రత్యేక దృష్టి

నవంబర్ 6లోపు అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపు

లోకల్ గైడ్ -- ఆమనగల్లు అక్టోబర్ 25: మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కల్వకుర్తి నియోజకవర్గం నుంచి అత్యధికంగా పట్టభద్రుల ఓట్ల నమోదు జరిగేలా నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఆదివారం ఆమనగల్లు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిగ్రీ పూర్తి చేసి మూడేళ్లు దాటిన అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తమ ఓటును నమోదు చేసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సామ రామ్మోహన్‌రెడ్డికి మద్దతుగా పట్టభద్రులను చైతన్యపరచాలని నాయకులకు సూచించారు. యువత సమస్యలపై అవగాహన కలిగిన నాయకుడిగా సామ రామ్మోహన్‌రెడ్డికి మద్దతు అందించేలా కృషి చేయాలని పేర్కొన్నారు. విద్యావంతుల సమస్యల పరిష్కారం, యువత అభివృద్ధి, ప్రజాస్వామ్య ప్రక్రియలో పట్టభద్రుల భాగస్వామ్యం పెంపొందించడంలో ఎమ్మెల్సీ ఎన్నికలు కీలకమని తెలిపారు.

ర్హులైన యువత ఓటు నమోదు చేసుకోవాలి

ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా అర్హులైన వారి ఓట్లు తొలగిపోకుండా నాయకులు, బూత్ స్థాయి ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. కొత్తగా ఓటు హక్కు పొందాల్సిన అర్హులైన యువతీ యువకులు సంబంధిత దరఖాస్తుల ద్వారా ఓటు నమోదు చేసుకునేలా సహకరించాలని తెలిపారు. అన్ని మండలాల్లో పట్టభద్రుల ఓట్ల నమోదు బాధ్యతను మరల అధ్యక్షులు, జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు సమన్వయంతో చేపట్టాలని అన్నారు. నవంబర్ 6వ తేదీలోపు అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎవరూ ఈ అవకాశాన్ని కోల్పోకుండా నాయకులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థి సామ రామ్మోహన్‌రెడ్డి గెలుపు కోసం పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని కోరారు.

సమావేశంలో పాల్గొన్న నాయకులు

ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ నేనావత్ పత్య నాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గూడూరు భాస్కర్‌రెడ్డి, వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, కాసు శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శులు చేగూరి వెంకటేష్, రఘురాములు, డీసీసీ కార్యదర్శి రమణారెడ్డి, రాష్ట్ర ఆదివాసీ నాయకుడు కృష్ణా నాయక్, విఠాయిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కాలే మల్లయ్య, అనిత, విజయ్, సర్పంచులు భాస్కర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, సాయిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఖాదర్, హీరాసింగ్, ఫరీద్, మహేష్, రాఘవేందర్, శ్రీకాంత్, ఎంగలి ప్రసాద్, కొప్పుల శేఖర్‌గౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును హరిస్తే సహించం.. ప్రజలారా ఉద్యమించండి!

13 కోట్ల ఓట్ల తొలగింపునకు మోదీ ప్రభుత్వమే బాధ్యత వహించాలి: సీపీఎం నేత కే. నరేంద్ర

కారేపల్లి, అక్టోబర్ 25 (లోకల్ గైడ్): రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని సీపీఎం సింగరేణి మండల కార్యదర్శి కే. నరేంద్ర పిలుపునిచ్చారు. ఎన్నికల్లో నేరుగా గెలవలేక ప్రతిపక్షాలు, మైనారిటీలు, వలస కార్మికుల ఓట్లను తొలగించి రాజకీయ లబ్ధి పొందేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. ఎన్నికల కమిషన్ స్వతంత్రతను దెబ్బతీస్తూ, కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యవహరిస్తున్న తీరుపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సీపీఎం సీనియర్ నాయకుడు, పోడు భూముల పోరాట యోధుడు కామ్రేడ్ మద్దెల నరసయ్య 21వ వర్ధంతి సభ ఆదివారం మల్లాయిగూడెంలో శాఖ కార్యదర్శి వల్లెబోయిన కొండలరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కే. నరేంద్ర మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ఓటర్ల జాబితా నుంచి కోట్లాది మంది పేర్లను తొలగించారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని, ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగం, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, ప్రజల కొనుగోలు శక్తి క్షీణిత వంటి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కులను కాలరాస్తూ, ప్రజా సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతోందని ఆరోపించారు. రాజ్యాంగ వ్యవస్థలను, చట్టాలను, పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రజలు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

మద్దెల నరసయ్యకు ఘన నివాళి

సభకు ముందు పార్టీ సీనియర్ నాయకుడు మెరుగు రాములు స్థూపం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కామ్రేడ్ మద్దెల నరసయ్య చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన పోడు భూముల పోరాటాలు, ప్రజా ఉద్యమాల్లో చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మద్దెల పుల్లారావు, మండల కార్యదర్శివర్గ సభ్యుడు అజ్మీర శోభన్‌బాబు, మండల కమిటీ సభ్యుడు యనమనగండ్ల రవిబాబు, సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ వినోద్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకులు మన్నెం బ్రహ్మయ్య, రాసబంటి పుల్లయ్య, షేరు వెంకటేశ్వర్లు, చేరు లలితమ్మ, భానోత్ వెంకటేష్, మాలోతు హనుమ, రెండో వార్డు సభ్యుడు సురభి నరేష్, మాచర్ల రమేష్, కోరం రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ రాజీవ్ గృహకల్పలో ఓపెన్ డ్రెయిన్‌ను పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్

డ్రెయిన్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం

కౌన్సిలర్ జైదుపల్లి లక్ష్మి

పూడికతీత, పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం

లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : వికారాబాద్ పట్టణ కేంద్రం లో 20వ వార్డు రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో నెలకొన్న ఓపెన్ డ్రెయిన్ (తెరిచి ఉన్న మురుగు కాలువ) సమస్యను వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ జైదుపల్లి లక్ష్మి, మాజీ కౌన్సిలర్ జైదుపల్లి మురళి ఆదివారం స్థానిక నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నాయకులు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలువలో పూడికతీత మరియు పారిశుధ్య పనులను వెంటనే వేగవంతం చేయాలని అధికారులను కోరారు.ప్రజా సంక్షేమమే మా ధ్యేయంఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ జైదుపల్లి లక్ష్మి మాట్లాడుతూ... "కాలనీవాసులకు ఎలాంటి రోగ్య సమస్యలు, ఇబ్బందులు తలెత్తకుండా డ్రెయిన్ పారిశుధ్య నిర్వహణను తక్షణమే మెరుగుపరచాలి. ఈ సమస్యకు తాత్కాలిక ముసుగు వేయకుండా శాశ్వత పరిష్కారం చూపించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించాం" అని తెలిపారు. అలాగే, "ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ పాలన సాగుతోందని... 20వార్డులో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని" ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు మరియు రాజీవ్ గృహకల్ప నివాసితులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపుల్ల రెడ్డి

చేగుంటలో జేవీకే కంపెనీ కాలుష్యంపై గ్రామస్థుల ధర్నా

ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్

మెదక్ ప్రతినిధి అక్టోబర్ 25(లోకల్ గైడ్) : జేవీకే కంపెనీ నుంచి వెలువడుతున్న కాలుష్యంపై ఆందోళన వ్యక్తం చేస్తూ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువకులు కలిసి కంపెనీ ఎదుట ధర్నా నిర్వహించారు. కాలుష్య సమస్యను పరిష్కరించి, ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.కంపెనీ పరిసర ప్రాంతాల్లో కాలుష్య సమస్యపై అధికారులు సమగ్రంగా పరిశీలన చేపట్టి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ధర్నాలో పాల్గొన్నవారు కోరారు. ప్రజల సమస్యలను సంబంధిత యాజమాన్యం, అధికారులు పట్టించుకొని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణే ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, సమస్య పరిష్కారమయ్యే వరకు ఐక్యంగా తమ ఆందోళనను కొనసాగిస్తామని వారు తెలిపారు.

ప్రజా తంత్ర రిపోర్టర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి.

ప్రజాతంత్ర రిపోర్టర్ కు నర్సింహా కు మాతృ వియోగం,

గాజుల మణెమ్మ మృతి పట్ల మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సంతాపం.

మహేశ్వరం, (లోకల్ గైడ్): మహేశ్వరం మండలం ప్రజాతంత్ర దిన పత్రిక రిపోర్టర్ గాజుల నర్సింహా కుటుంబాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. రిపోర్టర్ గాజుల నరసింహా మాతృమూర్తి కీర్తిశేషులు గాజుల మణెమ్మ ఇటీవల పరమపదించారు. ఈ విషయాన్ని తెలుసుకొన్న ఆమె ఆదివారం వారి నివాసానికి చేరుకుని మణెమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం గాజుల నర్సింహా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, మణెమ్మ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య , పోతర్ల అంబయ్య , స్వర్ణగంటి ఆనందం, సుధీర్ గౌడ్ , ఉపసర్పంచ్ జోరల రమేష్ , పి.ఎ.సి.ఎస్. డైరెక్టర్లు కాడమోని ప్రభాకర్, పోల్కం బాలయ్య , వార్డు సభ్యులు సున్నం కృష్ణ , ఆవులకాడి శ్రీశైలం, మహేశ్వరం మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిద్దింటి సిద్దార్థ, గ్రామ శాఖ అధ్యక్షుడు కటికల మహేందర్, దుడ్డు కృష్ణ యాదవ్ , నరేష్, మహేష్, సంగం, చింటూ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ గణపతి ఆటో ట్రాలీ యూనియన్ 10వ వార్షికోత్సవం

ఆటో ట్రాలీ కార్మికులకు ప్రత్యేక ఆటో అడ్డా స్థలం, బీమా సదుపాయాల కల్పనకు కృషి చేస్తా -- నన్నపునేని నరేందర్

వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, అక్టోబర్25(లోకల్ గైడ్ న్యూస్) : వరంగల్‌లోని మున్నూరు కాపు పరపతి సంఘం ఫంక్షన్ హాల్‌లో లక్ష్మీ గణపతి ఆటో ట్రాలీ యూనియన్ సంఘం 10వ వార్షికోత్సవం సందర్భంగా సంఘం అధ్యక్షులు ఆకుతోట రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ..లక్ష్మీ గణపతి ఆటో ట్రాలీ యూనియన్ పదవ వార్షికోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న అధ్యక్షులు ఆకుతోట రాజు కి, కార్యవర్గ సభ్యులకు, 51 మంది సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.సంఘాల ఐక్యతతో కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండటమే కాకుండా, ఆపద సమయంలో ఒకరికొకరు అండగా నిలుస్తూ నష్టాల్లోనూ, కష్టాల్లోనూ భాగస్వాములయ్యే గొప్ప అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ ఏడాది సభ్యులకు మూడు గ్రాముల బంగారు నాణేలు అందించడం అభినందనీయమని, వచ్చే ఏడాది ప్రతి సభ్యునికి తులం బంగారం అందించే స్థాయికి సంఘం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఆటో ట్రాలీ డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక ఆటో అడ్డా స్థలం, కార్మికులకు బీమా సదుపాయాలు, ఇతర అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీ గణపతి ఆటో ట్రాలీ యూనియన్ అధ్యక్షులు ఆకుతోట రాజు, కార్యవర్గ సభ్యులు, యూనియన్ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సింగతి సత్తన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎంపి...

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని బట్వాన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సింగతి సత్తన్న తండ్రి ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను కలిసి మృతికి గల కారణాలు కుటుంబ పరిస్థితులు,యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోవడం ఎంతో బాధాకరమైన విషయమని,ఆ లోటు ఎవరు తీర్చలేనిదని ఎంపి పేర్కొన్నారు.ఇలాంటి కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని,మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఎంపి వెంట నాయకులు సూరిబాబు,మునిమంద రమేష్,కె రాంచెందర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఏలో ముదిరాజుల చేర్పు ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలి

బీసీ ఏ ఐక్యకులాల పరిరక్షణ సమితి డిమాండ్

లోకల్ గైడ్ మహబూబాబాద్, అక్టోబర్ 25 : మహబూబాబాద్ వివేకానంద సెంటర్ లో బీసీ ఏ ఐక్యకులాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజులను బీసీ ఏ జాబితాలోకి చేర్చుతానని ప్రకటించడాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీసీఏ జాబితాలో 57 కులాలు ఉండగా, కేవలం 7% రిజర్వేషన్ తోనే తీవ్ర వెనుకబాటుకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు బి సి డి లో ఉన్న ముదిరాజులను బి సి ఏ లోకి తీసుకురావడం వల్ల బి సి ఎ కులాల్లో చిచ్చు పెట్టడమే అవుతుందని మండిపడ్డారు. బి సి ఏ కులాలు ఉద్యోగ, విద్యా, రాజకీయ రంగాల్లో ఇప్పటికీ వెనుకబడి ఉన్నాయని, తమను ఎస్సీ, ఎస్టీ జాబితాల్లో చేర్చాలని ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. 50% రిజర్వేషన్ దాటకూడదన్న కోర్టు తీర్పులు ఉండగా, ఒక కేటగిరీ నుంచి మరో కేటగిరీకి మార్చడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. గతంలో వైఎస్ఆర్ నుంచి కేసీఆర్ వరకు, ఇప్పుడు రేవంత్ రెడ్డి వరకు ఇలాంటి ప్రకటనలు చేయడం బీసీల ఐక్యతను దెబ్బతీస్తోందని ఆరోపించారు. ఈ ప్రకటనను తక్షణమే వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డోలి సత్యనారాయణ, దుగ్గి గోపాల్, ఎలగందుల.కృష్ణ ప్రసాద్, కంధరబోయిన. ఉపేందర్, దుగ్గి రమేష్, తక్కెళ్లపల్లి శ్రీనివాస్, మద్దెల రాజన్న, పిల్లి దశరథం, దేశబోయిన. రవి, దేశబోయిన .శ్రీనివాస్, డోలి. జగదీష్, గోపురాజు, దీటి శేషాద్రి, దేశబోయిన. రామ్మూర్తి, చుక్కల. పరమేశ్వర్ తదితరులు సుమారు 50 మంది పాల్గొన్నారు

కట్టంగూర్ లో జరిగే టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలి

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కార్యాలయంలో ఆ సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం ఆ సంఘం అధ్యక్షులు బక్కా శ్రీనివాస చారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 1, 2 తేదీలలో కట్టంగూరులో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, ప్రజాస్వామికవాదులు ఎక్కువ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యారంగ పరి రక్షణ, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం, విద్యార్థులందరికీ నాణ్యమైన ఉచిత విద్య అందించడం వంటి అంశాలపై మహాసభల్లో చర్చించనున్నారు.ఉపాధ్యాయుల హక్కులు, ఉద్యోగ సమస్యలు, విద్యారంగంలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించనున్నారు. మరొక ముఖ్య అతిథి రాష్ట్ర కార్యదర్శి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడేందుకు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల సాధనకు టీఎస్ యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తోందని వారు పేర్కొన్నారు. విద్యారంగంలో సమూల మార్పుల కోసం, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామిక విలువల పరిరక్షణ కోసం ఉపాధ్యాయులంతా ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. కట్టంగూరులో రెండు రోజులపాటు జరిగే ఈ మహాసభలో మొదటిరోజు ఎఫ్ ఎల్ ఎన్ - టి ఎల్ ఎం మేలా మరియు చైతన్య సదస్సులో భారత దేశ ఆర్థిక అభివృద్ధిలో మధ్యతరగతి ఎక్కడ అనే అంశంపై ప్రొఫెసర్ డాక్టర్ కె. నాగేశ్వరరావు ప్రసంగం విద్యాసంస్థలు విద్యార్థులను అభ్యసన సంక్షేమ కారణాలు పరిష్కారాలు అనే అంశంపై ప్రొఫెసర్ డాక్టర్ బెల్లి యాదయ్య ప్రసంగాలు ఉంటాయని రెండవ రోజు రక్తదాన శిబిరం డి.ఎస్.పి శివరాం రెడ్డి చే ప్రారంభం అనంతరం ప్రతినిధుల సభ నివేదికలు, చర్చలు - తీర్మానం అనంతరం జిల్లా నూతన కమిటీ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నవంబర్ 1, 2 తేదీలలో కట్టంగూరులో జరిగే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, నల్లగొండ జిల్లా మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ డబ్ల్యూ ఎస్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి, బడుగు అరుణ, రాష్ట్ర కమిటీ సభ్యులు జాల అరుణ జిల్లా కార్యదర్శులు చిక్కుల రామలింగయ్య, గేర నరసింహ, మోర్తాల శ్రీనివాస్ రెడ్డి, నలపరాజు వెంకన్న, అడావత్ చిన వెంకన్న, కోట్ల యాదగిరి, పగిళ్ళ సైదులు, గంటెల వెంకటయ్య, కొమర్రాజు సైదులు, గుండా వేదశ్రీ, ఆడిట్ కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మురళయ్య, సభ్యులు మధుసూదన్ రెడ్డి తాటిపాముల నరసింహమూర్తి, భాను ప్రకాష్, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ కన్వీనర్ దాసరి ప్రభాకర్, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ గిరి యాదయ్య, సోషల్ మీడియా కన్వీనర్ యరనాగుల సైదులు, స్టడీ సర్కిల్ కన్వీనర్ రాగి రాకేష్ కుమార్, ఎస్టిఎఫ్ఐ మహిళా కన్వీనర్ గోన శ్రీలత తదితరులు హాజరయ్యారు.

కూరగాయల సాగుతో రైతులకు అధిక ఆదాయం

-- పంట మార్పిడిని ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, (లోకల్ గైడ్) : కామారెడ్డి నియోజకవర్గం బిక్నూర్ మండలం గురజకుంట గ్రామంలో పంట మార్పిడి చేపట్టి కూరగాయల సాగు చేస్తున్న రైతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా ప్రత్యేక రాయితీలు అందిస్తోంది. ఇందులో భాగంగా కూరగాయల సాగుకు ఎకరాకు రూ.9,600, మల్చింగ్ విధానం కోసం ఎకరాకు రూ.8,000 చొప్పున మొత్తం రూ.17,600 వరకు రాయితీ అందించనున్నట్లు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తెలిపారు. గురజకుంట గ్రామానికి చెందిన 58 మంది రైతులకు ఈ పథకం కింద సుమారు రూ.4 లక్షల మేర ప్రభుత్వం నుంచి రాయితీలు మంజూరయ్యాయి. రాయితీలతో లబ్ధి పొందిన రైతులు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారిని కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రికి, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్నారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కూరగాయల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. పంట మార్పిడి ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవడంతో పాటు సాగులో కొత్త పద్ధతులను అనుసరించి మెరుగైన దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు.రైతులకు పెట్టుబడి భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం.రైతులు సాగు ప్రారంభించే సమయంలో ఎదుర్కొనే పెట్టుబడి భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం వివిధ రకాల ప్రోత్సాహకాలను అందిస్తోందని షబ్బీర్ అలీ గారు అన్నారు. కూరగాయల సాగుకు అందించే రాయితీలు రైతులకు ఆర్థికంగా తోడ్పడటంతో పాటు వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మల్చింగ్ విధానం వల్ల నేలలో తేమను కాపాడుకోవడం, కలుపు మొక్కల నియంత్రణ, నీటి వినియోగాన్ని సమర్థంగా నిర్వహించడం వంటి ప్రయోజనాలు ఉంటాయని వివరించారు.రైతులు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అవలంబిస్తూ, ఉద్యాన శాఖ అధికారుల సూచనలు పాటించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన సహకారం అందిస్తూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయంరైతులకు అండగా నిలవడం, వారి ఆదాయాన్ని పెంచడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. రైతులకు అందుతున్న రాయితీలు, సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు చేరేలా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గురజకుంట గ్రామ రైతులకు రాయితీలు మంజూరు కావడం సంతోషకరమని, భవిష్యత్తులోనూ రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు.ప్రభుత్వం అందించిన ప్రోత్సాహంతో కూరగాయల సాగును మరింత విస్తరించి మెరుగైన ఆదాయం సాధించేందుకు కృషి చేస్తామని రైతులు తెలిపారు. తమకు రాయితీలు అందేలా సహకరించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌కు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, బిక్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగన్నగారి నరేందర్ రెడ్డి, గురజకుంట గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి, తిప్పాపూర్ గ్రామ సర్పంచ్ కుంట లింగారెడ్డి, లబ్ధిదారులైన రైతులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నాయకులకు ఘన సన్మానం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని,అదేవిధంగా బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తు మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ కృష్ణ కాలనీ చెందిన యువకులు కాంపెల్లి విజయ్,శనిగరపు శ్రీకాంత్,కుంటాల కార్తీక్ లు ఎరవెల్లి వరకు పాదయాత్ర చేసి మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసి తిరిగి మంచిర్యాలకు చేరుకున్నారు.ఈ సందర్భంగా ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూస్కురి రామ్మోహన్ రావు ఆదివారం ఆ యువకుల నివాసానికి వెళ్లి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డబ్ల్యూ సి డి ఎస్ ఈ మంచిర్యాల జిల్లా చైర్మన్ అత్తి సరోజ,హాజీపూర్ గ్రామ సర్పంచ్ మాదవరపు శ్రీలత,నాయకులు యెడ్ల శంకర్,మాజీ కౌన్సిలర్ తాజుద్దీన్,రఫీక్,గంగులు,ఉమ తదితరులు పాల్గొన్నారు.

హమాలీ వర్క్స్ యూనియన్ దశబ్ది ఆవిర్భావ దినోత్సవ

పెద్దపెల్లి జిల్లా అక్టోబర్ 25 (లోకల్ గైడ్) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎంబీ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఆదివారం రోజున నిర్వహించిన తెలంగాణ హమాలీ వర్క్స్ యూనియన్ దశబ్ది ఆవిర్భావ దినోత్సవ సదస్సు కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, ఉద్యమ నాయకులు ఎమ్మెల్సీ కోదండరాం తో కలిసి పాల్గొన్న ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు హమాలీ సంఘం నాయకులు, హమాలీ లు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

-సీఐటి యూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జే. రుద్ర కుమార్.

రాజేంద్రనగర్, (లోకల్ గైడ్): కేంద్ర ప్రభుత్వం అములు చేసిన నాలుగు లేబర్ కోడ్ లు ఉపసంహరించే వరకు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమిస్తారని హెచ్చరించారు. లేబర్ కోడ్ లను వ్యతిరికిస్తూ ఇందిరా పార్క్ వద్ద సీఐటి యూ ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నా కార్యక్రమానికి కాటేదాన్ పారిశ్రామిక వాడ నుంచి పెద్ద ఎత్తున కార్మికులు, నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. సిఐటియు యూనియన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మల్టిపుల్ డేస్ మహా ధర్నా అనే నినాదంతో చలో ఇంద్ర పార్క్ మహాధర్నకు జిల్లా అధ్యక్షులు జాజాల రుద్రకుమార్, సిఐటియు జెండా ఊపి ప్రారంభించారు. అశోక్ లేలాండ్. కారులో బైకులు. బస్సులలో అధిక సంఖ్యలో కార్మికులు బయలుదేరారు. జిల్లా నాయకులు పిసికే భాస్కర్. బి వెంకటయ్య. బచ్చలకూర స్వామి. చుక్క మోహన్, గారు వీరి నేతృత్వంలో సుమారు 122 మంది కార్మికులను ఈ ధర్నాకు తరలించడం జరిగింది కావున ఈ ధర్నా యొక్క ఉద్దేశం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయడం ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించడం ప్రతి కార్మికుడికి నెలకు 42 వేల జీతం ఇవ్వాలని చెల్లించాలని కరువు వస్తే కరువు బత్యం గుణంగా చెల్లించాలని జీవో నెంబర్ 6 ను ఇండస్ట్రియల్ ఏరియాలో అమలు చేయాలి తదితర డిమాండ్ల పైన ఈ యొక్క మహాధర్నాను ఇందిరాపార్కు చేరుకొని విజయవంతం చేశారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు పై సమావేశం

బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి...వెల్లడి

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్25(లోకల్ గైడ్ న్యూస్) : బీజేపీ రాష్ట్ర సంయుక్త సంస్థాగత ప్రధాన కార్యదర్శి దశరథ్ జీ బైరక్ నిర్వహించారు. ఈ సమావేశంలో రానున్న వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధత, ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాల నిర్వహణ, పార్టీ శ్రేణులు చేపట్టాల్సిన కార్యాచరణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా శ్రీ దశరథ్ జీ పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు జయంత్ లాల్, సాంద్ర మధు, మేఘనాథ్ , మాజీ కార్పొరేటర్ అభినవ్ భాస్కర్ , జిల్లా ఉపాధ్యక్షులు కూతురు రాజు , రాధారపు శివ, ఎస్టీ మోర్చా రాష్ట్ర నాయకులు మాలోతు నాను నాయక్ , జిల్లా కార్యదర్శి అరణ్య రెడ్డి పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకమర్తి రంజిత్
www.localguidenews.com

మెరైన్ రోబో తయారుచేసిన ఐఐటీ పరిశోధకులు.. ఉపయోగాలివే..

సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో రోబో టెక్నాలజీకి ఆదరణ ఎక్కువవుతోంది. దాదాపు అన్నింట ఈ టెక్నాలజీని వాడుతున్నారు. మనుషులు వెళ్లలేని చోటుకు, ఒకవేళ కొన్ని పరిస్థితుల వల్ల వెళ్లినా అధిక ప్రమాదం పొంచి ఉండే ప్రదేశాల్లో ప్రత్యేక రోబోలను వినియోగిస్తున్నారు. సముద్ర గర్భంలో నిఘా పెట్టడం అంటే మాటలుకాదు. ఎన్నో సవాళ్లు ఎదుర్కొవాల్సి ఉంటుంది. కొన్ని మనిషి ప్రాణాలకే ప్రమాదం జరగొచ్చు. అలాంటి సందర్భాల్లో నీటి లోపల నిఘా కోసం ఐఐటీ మండి, ఐఐటీ పాలక్కడ్‌కు చెందిన పరిశోధకులు అధునాతన మెరైన్ రోబోను అభివృద్ధి చేశారు. సముద్ర జలాలు, ఇతర నీటి వనరుల్లో అట్టడుగుకు చేరుకొని పని చేసేలా ఈ రోబోను రూపొందించారు. ప్రస్తుతం సముద్రంలో నీటి లోపల నిఘా, అధ్యయనం కోసం పరిశోధన నౌకలను వినియోగించాల్సి వస్తుంది. ఇందుకు మనుషుల అవసరం కూడా ఎక్కువే. పైగా వీటి నిర్వహణ ఖర్చు అధికంగా ఉంటుంది. ఈ తరుణంలో తక్కువ ఖర్చుతో కచ్చితమైన నిఘా, అధ్యయనం కోసం ఈ మెరైన్ రోబో మెరుగ్గా పని చేస్తుందని ఐఐటీ మండిలోని సెంటర్ ఫర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ రోబోటిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జగదీశ్ కడియం తెలిపారు. మెరైన్ రోబోను వినియోగించడం ద్వారా సముద్ర జలాల్లో నిఘా కోసం పనిచేసే మనుషుల ప్రాణాలకు ఉన్న ముప్పును కూడా తగ్గించవచ్చని ఆయన తెలిపారు.

ఉపయోగాలివే..

మెరైన్ రోబో ద్వారా జలవిద్యుత్ కేంద్రాల్లో నీటి లోపలి నిర్మాణాలను పరిశీలించవచ్చని, పర్యావరణ సమస్యలను వేగంగా గుర్తించే అవకాశం ఉంటుందని ఐఐటీ పాలక్కడ్ ప్రొఫెసర్ శాంతకుమార్ మోహన్ తెలిపారు. ఈ మెరైన్ రోబోకు సంబంధించిన వివరాలు ఓషియన్ ఇంజినీరింగ్, జర్నల్ ఆఫ్ ఇంటెలిజెంట్ ఆండ్ రోబోటిక్ సిస్టమ్స్ అనే జర్నళ్లలో ప్రచురితమైనట్లు తెలిసింది.

పిండం వయసును నిర్ధారించే ఏఐ..
ఎవరు తయారు చేశారంటే..

గర్భంలోని పిండం వయసును అత్యంత కచ్చితత్వంతో లెక్కింటే ఒక కృత్రిమ మేధ (ఏఐ) పరికరాన్ని ఐఐటీ మద్రాస్ శాస్త్రవేత్తలు తయారుచేశారు. ఇది నిర్దిష్టంగా భారతీయ అవసరాలకు ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఇది మూడు నెలలు పైబడిన పిండం వయసును లెక్కించడానికి సాయపడుతుంది. పరిశోధనలో ఫరీదాబాద్‌లోని ట్రాన్స్‌లేషనల్ హెల్త్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్(టీహెచ్ఎస్‌టీఐ) పరిశోధకులు కూడా భాగస్వాములయ్యారు. పిండం వయసును కచ్చితత్వంతో నిర్ధారించడం చాలా అవసరం. దానివల్ల గర్భిణికి సరైన సంరక్షణ అందించేందుకు ఉపయోగపడుతుంది. అలాగే కాన్పు తేదీని కూడా నిర్దిష్టంగా అంచనా వేయవచ్చు. తాజా ఏఐ పరికరానికి 'గర్భిణి-జీఏ2' అని పేరు పెట్టారు. భారతీయ జనాభా డేటాను ఉపయోగించి రూపొందిన తొలి ఏఐ సాధనం ఇదే కావడం విశేషం. ప్రస్తుతం పశ్చిమ దేశాల జనాభా కోసం రూపొందించిన ఒక సూత్రం ఆధారంగా పిండం వయసును లెక్కిస్తున్నారు. మూడు నెలలు నిండాక దీన్ని వర్తింపజేస్తే.. ఫలితంలో తప్పు రావొచ్చు. భారతీయ జనాభాలో పిండం ఎదుగుదలలో ఉన్న వైరుధ్యాలే ఇందుకు కారణం. 'గర్భిణి-జీఏ2'తో ఈ ఇబ్బందిని అధిగమించొచ్చని శాస్త్రవేత్తలు వివరించారు. తద్వారా భారత్‌లో మాతా శిశు మరణాల రేటు తగ్గుతుందని చెప్పారు.

ఆండ్రాయిడ్‌లో రానున్న అద్భుతమైన అప్‌డేట్‌లు..

టెక్ కంపెనీలు తమ కొత్త మొబైల్ ఆవిష్కరణలు, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌లను మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ (ఎండబ్ల్యూసీ) వేదికగా ప్రపంచానికి పరిచయం చేస్తుంటాయి. అందులో భాగంగానే గూగుల్ ఆండ్రాయిడ్ వినియోగదారుల కోసం కొత్త ఫీచర్‌లను ప్రకటించింది. వాటికి సంబంధించిన వివరాల గురించి తెలుసుకుందాం.

గూగుల్ మెసేజ్‌లో 'జెమిని'

గూగుల్ మెసేజ్‌లను టెక్స్ట్ ద్వారా ఇతరులతో కమ్యునికేట్ చేయడానికి వినియోగిస్తుంటారు. అయితే అందులో జెమిని యాక్సెస్ చేసే అప్‌డేట్‌ను గూగుల్ అందిస్తుంది. దాంతో టెక్స్ట్ ఫార్మాట్‌లో ఏదైనా విషయాన్ని చెబితే ఫొటోలు, వీడియోల రూపంలో ఇతరులకు సందేశాలు వెళ్లే అవకాశం ఉంది. ఇది జనరేటివ్ ఏఐ ద్వారా ఎల్ఎల్ఎంలను ఉపయోగించుకుంటూ స్పందిస్తుంది.

ఆండ్రాయిడ్ ఆటో డ్రైవింగ్ కోసం ఏఐ

ఫోన్‌లో స్మార్ట్‌ఫోన్ మిర్రరింగ్ సిస్టమ్ కారు ఆటో డ్రైవింగ్‌కు ఎంతో ఉపయోగపడుతుంది. అయితే ఆ సందర్భంలో ఏదైనా టెక్స్ట్ మెసేజ్ వస్తే కొంత ప్రయాణంలో అంతరాయం కలగొచ్చు. దాంతో కొన్నిసార్లు ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. ఈ సమస్యను నివారించేందుకు వాట్సప్‌వంటి అధికంగా వినియోగిస్తున్న యాప్‌ల్లో ఇతరులు పంపించే మెసేజ్‌లకు తగ్గట్టు స్పందించేలా ఏఐ సహాయంతో ప్రిడిక్టివ్ రిప్లైలు జనరేట్ అవుతాయి.

అంధుల కోసం కొత్త యాక్సెసిబిలిటీ ఫీచర్‌లు

కళ్లు సరిగా కనిపించని, దృష్టిలోపం ఉన్నవారు మొబైల్ ఫోన్ వినియోగించేలా గూగుల్ చర్యలు చేపట్టింది. వారికి గూగుల్ లుక్‌అవుట్ ద్వారా కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దాంతో ఏదైనా ప్రదేశానికి వెళితే అక్కడి ప్రదేశాలు, డైరెక్షన్లు, ఇతర వివరాలను వాయిస్ రూపంలో జనరేటివ్ ఏఐ సహాయంతో వినియోగదారులకు అందిస్తుంది.



చేతిరాతతో గూగుల్ డాక్యుమెంట్

గూగుల్ డాక్స్‌లో చిన్న కామెంట్లను ఉపయోగించి పూర్తినోట్‌ను రాయలేము. కానీ కొత్త పీచర్‌తో మార్కప్‌టూల్‌ను వినియోగించి అనోటేషన్ల



ద్వారా గూగుల్ డాక్యుమెంట?ను తయారుచేయవచ్చు.

లాక్‌స్క్రీన్‌లో స్పాటిపై

మొబైల్ లాక్‌లో ఉన్నప్పుడు యూట్యూబ్ మ్యూజిక్‌ను అపరేట్ చేసే అవకాశం ఉంటుంది. అదే లాక్‌స్క్రీన్‌లో స్పాటిపై యాప్‌ను ఆపరేట్ చేసేలా గూగుల్ ఆండ్రాయిడ్ కొత్త ఫీచర్‌ను పరిచయం చేసింది.

2జీ, 3జీ, 4జీ, 5జీ.. తరాల్లో మతలబు



సాంకేతిక విప్లవంలో భారత్ మరికొద్ది రోజుల్లో కీలక ముందడుగు వేయబోతోంది. టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టే 5జీ టెక్నాలజీలోకి ఇప్పటికే అడుగుపెట్టింది. దీనికి సంబంధించిన ఇతర సేవలందించేలా స్పెక్ట్రమ్ వేలం ప్రక్రియ మే 20న ప్రారంభం కాబోతోంది. ఈ ప్రక్రియ పూర్తయిన కొన్ని నెలల్లోనే దేశంలో అత్యంత వేగవంతమైన టెలికాం సేవలు అందుబాటులోకి రానున్నాయని నిపుణులు చెబుతున్నారు. దీంతో సాంకేతికంగా దేశంలో మరిన్ని విప్లవాత్మక మార్పులు సంభవించబోతున్నాయి. ఈ నేపథ్యంలో అసలు 2జీ, 3జీ, 4జీ, 5జీ సాంకేతికల్లో తేడాలెందుకో ఈ కథనంలో తెలుసుకుందాం. మొదట్లో సెల్‌ఫోన్ బరువు కేజీ ఉండేది. తర్వాత కీ ప్యాడ్ ఫోన్ వచ్చింది. తర్వాత మడత పెట్టే ఫోన్లూ వచ్చాయి. ఆ తర్వాతి కాలంలో ఫోన్లు స్మార్ట్‌గా మారిపోయాయి. ఒకప్పుడు ఫోన్లు కేవలం కాల్స్ మాట్లాడడానికి మాత్రమే.. కానీ ఇప్పటి స్మార్ట్‌ఫోన్లతో దాదాపు అన్ని రకాల పనులూ చక్కబెట్టేయొచ్చు. అలాగే టెలికాం కమ్యూనికేషన్ రంగంలోనూ ఎప్పటికప్పుడు మార్పులు చోటుచేసుకుంటూ వస్తున్నాయి. అలా తొలి తరం నెట్‌వర్క్‌ను 1జీ అనే వారు. ఇక్కడ %+% అంటే జనరేషన్ అని అర్థం. ఈ నెట్‌వర్క్‌లో కేవలం ఫోన్ల మాట్లాడడానికి మాత్రమే పరిమితం. ఆ తర్వాత తరాన్ని బట్టి ఇంటర్నెట్ అందించే వేగంలో మార్పులు వచ్చాయి. ప్రస్తుతం 4జీ, 5జీ విస్తృత వినియోగంలో ఉన్నాయి.

ఏ తరం దేనికి

1జి: 1970ల్లో జపాన్‌లో తొలి తరం మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులోకి వచ్చింది. ఈ తరంలో కేవలం ఫోన్లు చేసుకోవడానికి మాత్రమే అవకాశం ఉండేది. సౌండ్ క్వాలిటీ కూడా అంతంత మాత్రమే. 2జి: టెలికాం రంగంలో చెప్పుకోదగ్గ మార్పు ఉన్న నెట్‌వర్క్ 2జీ. 1991లో ఈ సాంకేతికత అందుబాటులోకి వచ్చింది. తొలిసారి ఎస్సెమ్మెస్, ఎంఎంఎస్ అనేవి ఇక్కడి నుంచే ప్రారంభమయ్యాయి. డేటా వేగం గరిష్ఠంగా 50 కేబీపీఎస్ మాత్రమే. 3జి: 2001లో ఈ సాంకేతికత పరిచయం అయ్యింది. మనం ఇప్పుడు వాడుతున్న చాలా సదుపాయాలు ఈ సాంకేతిక నుంచి మొదలైనవే. వేగవంతమైన మొబైల్ ఇంటర్నెట్, వీడియో కాలింగ్, వెబ్ బ్రౌజింగ్ వంటి వాడుతున్నా పూర్తిస్థాయిలో ఇంకా దాన్ని సదుపాయాలు ఇక్కడి నుంచి వినియోగించట్లేదు. 4జి కంటే కొన్ని రెట్ల ప్రారంభమయ్యాయి. 4జి: వేగంతో ఇంటర్నెట్ పనిచేస్తుంది. 4జీలో దేశంలో చాలా వరకు ఒక సినిమా డౌన్‌లోడ్ కావాలంటే వాడుకలో ఉన్న నెట్‌వర్క్ కొన్ని నిమిషాలు పడితే.. ఇందులో ఇదే. వేగవంతమైన రెప్పపాటులోనే అల్ట్రా హెచ్‌డీ డేటా, వీడియో స్ట్రీమింగ్, సినిమాలు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ వీడియో కాలింగ్ వంటి సాంకేతికత అందుబాటులోకి వస్తే సదుపాయాలు ఈ నెట్ వీఆర్, ఏఆర్ సాంకేతికతలో వేగం వర్క్ సొంతం. ముఖ్యంగా పెరగనుంది. భద్రతతో కూడిన రవాణా జియో రాకతో చాలా వరకు వ్యవస్థ, రిమోట్ ప్రాంతాలకు ఆరోగ్యసేవలు, 2జీ, 3జీ దాదాపు వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత కనుమరుగైనప్పటికీ.. గ్రామీణ వినియోగం, సరకు రవాణాలో డిజిటల్ సేవలు వంటి ప్రాంతాల్లో మాత్రం ఇప్పటికీ ఈ నెట్‌వర్క్ ఎన్నో అంశాల్లో 5జీ కీలకం కానుంది. రిమోట్ ఆధారిత వాడుతున్నారు. 5జి: ఇప్పటికే ఈ టెక్నాలజీ కొన్ని ప్రాంతాల్లో సేవలు అందుబాటులోకి రానున్నాయి.

ఏఐకి చెప్తే..వెబ్‌సైట్ రెడీ!

ప్రపంచంలోనే మొట్టమొదటికృత్రిమ మేధ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్'డెవిన్' ఆవిష్కరణ

రూపొందించిన అమెరికా స్టార్టప్‌కంపెనీ కాగ్నిషన్

వెబ్‌సైట్లు, సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్‌లను పూర్తిస్థాయిలో తయారు చేయగలదు

సాఫ్ట్‌వేర్ కోడ్ రాయడంతోపాటుటెస్టింగ్, డీబగ్గింగ్, డిప్లాయ్ కూడా చేయగలదు

ఇప్పటికే వివిధ బెంచ్‌మార్క్‌టెస్టులను 'డెవిన్' పాస్ అయిందని తెలిపిన కాగ్నిషన్



కృత్రిమ మేధ (ఏఐ) ప్రోగ్రామ్‌లకు చిన్న సూచన చేస్తే.. మనకు కావాల్సినట్టుగా ఫొటోలను తయారు చేసిపెడుతున్నాయి.. కావాల్సినట్టుగా వీడియోలనూ రూపొందిస్తున్నాయి.. అడిగిన డేటాను నెట్‌లో సెర్చ్ చేసిపెడుతున్నాయి.. అనుమానాలు ఉంటే తీరుస్తున్నాయి.. ఇవన్నీ ఒక ఎత్తయితే.. ఇప్పుడు ఏకంగా వెబ్‌సైట్లను, సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్‌లను కూడా పూర్తిస్థాయిలో తయారు చేసిపెట్టగల 'ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్' వచ్చేసింది.

'డెవిన్' పేరుతో..

టెక్నాలజీ ప్రపంచంలో ఇటీవల వచ్చిన చాట్ జీపీటీ ఏఐ ప్రోగ్రామ్ ఎంతో కలకలం రేపింది. అది విద్యార్థులకు కావాల్సిన ఆర్టికల్స్ రాసిపెట్టడం నుంచి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు అవసరమైన కోడ్‌లనూ సిద్ధం చేసి ఇవ్వడం సంచలనం సృష్టించింది. కానీ ఇప్పుడు అమెరికాకు చెందిన కాగ్నిషన్ అనే స్టార్టప్ కంపెనీ 'ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్'ను సృష్టించింది. దానికి 'డెవిన్' అని పేరు పెట్టింది. వెబ్‌సైట్లను, సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్‌లను కూడా పూర్తిస్థాయిలో తయారు చేసి ఇవ్వగలదని ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలు ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీల ఇంటర్వ్యూలను, వివిధ బెంచ్‌మార్క్ టెస్టులను ఇది విజయవంతంగా పాస్ అయిందని తెలిపింది. ఇలాంటి పూర్తిస్థాయి ఏఐ ప్రోగ్రామ్ ప్రపంచంలోనే ఇదే మొదటిది కావడం గమనార్హం.

కోడ్ నుంచి డిప్లాయ్ దాకా..

సాధారణంగా ఒక సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్, వెబ్‌సైట్‌ను రూపొందించడంలో చాలా ప్రక్రియలు ఉంటాయి. కోడ్ రాయడం దగ్గరి నుంచి టెస్టింగ్, డీబగ్గింగ్ చేయడం, చివరికి దాన్ని డిప్లాయ్ చేయడం దాకా ఎన్నో క్లిష్టమైన పనులు చేయాల్సి ఉంటుంది. ఇప్పటివరకు ఉన్న చాట్ జీపీటీ వంటి ఏఐ ప్రోగ్రామ్‌లు.. కొంతవరకు సాఫ్ట్‌వేర్ కోడ్‌లను రాసి పెట్టగలుగుతున్నాయి కూడా. అయితే తాము అభివృద్ధి చేసిన 'డెవిన్'.. సాఫ్ట్‌వేర్ కోడ్ రాయడంతోపాటు.. టెస్టింగ్, డీబగ్గింగ్, డిప్లాయ్ కూడా చేయగలదని 'కాగ్నిషన్' కంపెనీ ప్రకటించింది. ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ చేయగల స్థాయిలో పూర్తిస్థాయిలో పనిచేసే వెబ్‌సైట్‌ను రెడీ చేసి పెడుతుందని వివరించింది. అది కూడా జస్ట్ ఒక చిన్న కమాండ్ ఇస్తే సరిపోతుందని తెలిపింది. ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీలను నేర్చుకోగలదని వివరించింది. కేవలం కంప్యూటర్‌లో సృష్టించడం కాకుండా.. వాస్తవంగా సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్స్ ఎంత సమర్థంగా పనిచేస్తున్నాయనేది తేల్చే 'ఎస్‌డబ్ల్యూఈ-బెంచ్‌మార్క్'లో డెవిన్ మంచి పనితీరు చూపడం గమనార్హం. ఈ బెంచ్‌మార్క్‌లో.. చాట్ జీపీటీ-3.5 ప్రోగ్రామ్ 0.52%, చాట్ జీపీటీ-4 ప్రోగ్రామ్ 1.74%, క్లాడ్ 4.8% సాఫ్ట్‌వేర్ సమస్యలను పరిష్కరించగలిగితే.. డెవిన్ ఏకంగా 13.86% పరిష్కరించగలిగింది.



తప్పులను గుర్తించి సరిదిద్దుకునేలా..

'డెవిన్' ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఎలా పనిచేస్తుందన్న దానిపై కాగ్నిషన్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ స్కాట్ వూ ఒక వీడియోను కూడా విడుదల చేశారు. ఈ ఏఐ ప్రోగ్రామ్‌కు కొన్నేళ్లుగా శిక్షణ ఇస్తున్నామని.. తాను చేసిన తప్పులను గుర్తించి సరిదిద్దుకునే సామర్థ్యం కూడా ఉందని ఆయన వెల్లడించారు. 'ఏఐ' ప్రోగ్రామ్‌ల రాకతో భారీగా ఉద్యోగాలు పోతాయన్న ఆందోళనలపైనా ఆయన స్పందించారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు ఉపయుక్తంగా ఉండేందుకు 'డెవిన్'ను రూపొందించామని.. దీనినే పూర్తిస్థాయిలో 'ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్'గా వినియోగించాలన్నది తమ ఉద్దేశం కాదని పేర్కొన్నారు. వెబ్‌సైట్లతోపాటు మనకు కావాల్సిన విధంగా వీడియో దృశ్యాలనూ 'డెవిన్' రూపొందించగలదని వెల్లడించారు.

ఒక్కో వ్యక్తికి వందల్లో సిమ్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు..!

- పెరుగుతున్న సైబర్ నేరాలు
- ఏఐ సాయంతో చెక్ పెట్టేలా పోలీసుల కసరత్తు
- ఇప్పటికే సిమ్ కార్డుల సర్వీస్ ప్రొవైడర్లు అప్రమత్తం
- టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు అధికమవుతున్నాయి.

సైబర్ నేరాల నియంత్రణకు పోలీసులు కృత్రిమ మేధను వాడుతున్నారు. దీని ద్వారా అనుమానిత సిమ్‌కార్డులు, బ్యాంకు ఖాతాలను గుర్తించి బ్లాక్ చేయించి.. సైబర్ నేరగాళ్ల ఆగడాలను అడ్డుకోవాలనేది వారి ఆలోచన. టెలికాం, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లతో ఇటీవల నిర్వహించిన సమావేశంలో దీనిపై చర్చ జరిగింది. సాంకేతిక పరిజ్ఞానం అందతో నేరాలకు పాల్పడుతున్నవారికి అదే ఆయుధంతో చెక్ పెట్టనున్నారు.

ప్రత్యేక ముఠాలు ఏర్పాటు

సైబర్ నేరాలు ఇటీవలి కాలంలో అడ్డూఅదుపు లేకుండా పెరిగిపోతున్నాయి. ఇవి సామాన్యులనే కాదు పోలీసులనూ ఇబ్బంది పెడుతున్నాయి. ఈ మోసాల బారిన పడకుండా ప్రజలను ఎన్ని రకాలుగా చైతన్యపరుస్తున్నా.. నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో దోపిడీకి పాల్పడుతూనే ఉన్నారు. ఇతర రాష్ట్రాలు, దేశాల్లో ఉండి మరీ.. ఇక్కడి వారి ఖాతాలు ఖాళీ చేస్తున్నారు. ఫోన్ కాల్‌తో బురిడీ కొట్టించి.. ఖాతాలో ఉన్న సొత్తు అంతా ఊడ్చేస్తున్నారు. తప్పుడు చిరునామాలతో సిమ్‌కార్డులు తీసుకొని, బోగస్ ఖాతాల్లోకి డబ్బు మళ్లించి.. కొల్లగొడుతున్నారు. ఒక్కో నేరగాడు వందల సంఖ్యలో సిమ్‌కార్డులు సమకూర్చుకుంటున్నాడు. సిమ్‌కార్డులు, బ్యాంకు ఖాతాలు సమకూర్చేందుకు ప్రత్యేకంగా ముఠాలే ఉన్నాయి. నిరక్షరాస్యులు, నిరుద్యోగులను నమ్మించి.. బ్యాంకు ఖాతా వాడుకునేందుకు అనుమతి ఇస్తే మంచి కమీషన్ ఇస్తామని ఆశపెడుతున్నారు. బాధితుల నుంచి కొల్లగొట్టిన డబ్బును ఈ ఖాతాల్లోకి, వాటిలో నుంచి వేరే ఖాతాలోకి మార్చి.. డ్రా చేసుకుంటున్నారు.

కష్టమ్మీద ఆచూకీ కనిపెట్టినా..

నేరగాళ్ల ఆచూకీని పోలీసులు అతికష్టమ్మీద కనిపెట్టినా ఇతర రాష్ట్రాలకు వెళ్లి.. వారిని పట్టుకోవడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో నేరగాళ్లు వాడుతున్న సిమ్‌కార్డులు, బ్యాంకు ఖాతాలను గుర్తించి.. వాటిని రద్దు చేయించగలిగితే వారిని కట్టడి చేయచ్చని అధికారులు భావిస్తున్నారు. సిమ్‌కార్డు లేకపోతే మోసం చేసేందుకు కాల్ చేయలేరు. బ్యాంకు ఖాతా లేకపోతే మళ్లించిన డబ్బు దోచుకోలేరు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా నేరగాళ్ల సిమ్‌కార్డులను అధికారులు గుర్తిస్తున్నారు. ఇప్పటివరకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు 28,610 సిమ్‌కార్డులను బ్లాక్ చేయించగలిగారు. వాటిని వాడిన ఫోన్ల ఐఎంఈఐ నంబర్‌ను గుర్తించి, వాటిని కూడా బ్లాక్ చేయిస్తున్నారు. దాదాపు 2 వేల బ్యాంకు ఖాతాలనూ రద్దు చేయించారు. తమకు వస్తున్న ఫిర్యాదుల ఆధారంగానే ఇవన్నీ చేయించారు.

ప్రక్షాళన షురూ..

సిమ్‌కార్డులు, బ్యాంకు ఖాతాలను ముందుగానే గుర్తించేందుకు కృత్రిమ మేధను వినియోగించుకోవాలని భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇండియన్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ)కు పెద్దఎత్తున ఫిర్యాదులు వస్తుంటాయి. బాధితులకు వచ్చిన ఫోన్ కాల్స్, డబ్బు మళ్లించిన బ్యాంకు ఖాతాల వివరాలన్నీ ఇక్కడ నమోదవుతుంటాయి. ఈ సమాచారంతోపాటు బ్యాంకింగ్ డేటా ఆధారంగా అనుమానాస్పద ఖాతాలను గుర్తించాలని అధికారులు భావిస్తున్నారు. ఇందుకోసం కృత్రిమమేధ సాయం తీసుకోనున్నారు. చాలాకాలంగా పనిచేయని బ్యాంకు ఖాతాలోకి ఒకేసారి ఎక్కువ మొత్తంలో డబ్బు జమ అయినా, ఒక ఖాతాలోకి దేశవ్యాప్తంగా వేర్వేరు ప్రాంతాల నుంచి డబ్బు జమ అవుతున్నా అటువంటి వాటిని గుర్తించి, ఆయా బ్యాంకులను అప్రమత్తం చేయనున్నారు. అలాగే సిమ్‌కార్డుల విషయంలో సర్వీస్ ప్రొవైడర్లను ఇప్పటికే అప్రమత్తం చేశారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

అనర్థాలు తప్పవు జాగ్రత్త..!

పోషకలోపంతో బాధపడేవారు, శరీరానికి కావాలసిన పోషకాలను అందించడానికి.. చాలా మంది మల్టీవిటమిన్ మందులు వేసుకుంటూ ఉంటాయి. అయితే, మల్టీవిటమిన్ ట్యాబ్లెట్స్ ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యానికి హాని జరిగే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. మన శరీరానికి విటమిన్లు అవసరం అయినప్పటికీ.. సమతుల్య, ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడానికి వాటిని తగిన మొత్తంలో తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. పోషకాహారాన్ని నిర్లక్ష్యం చేస్తే.. మల్టీవిటమిన్లపై ఆధారపడటం ఏమాత్రం మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.
మల్టీవిటమిన్లు అతిగా వాడితే.. ఎలాంటి దుష్ప్రభావాలు ఎదురవుతాయో ఈ స్టోరీలో చూద్దాం.
విషపూరితం కావచ్చు.. మల్టీవిటమిన్ ట్యాబ్లెట్స్ ఎక్కువగా వాడితే.. విటమిన్ వంటి కొవ్వులో కరిగే విటమిన్లు శరీరంలో పేరుకుపోతా యి. ఇవి అతిగా తీసుకుంటే విషపూరితం కావచ్చు. ఉదాహరణకు విటమిన్ ఏ అతిగా తీసుకుంటే.. మైకము, వికారం, చర్మంలో మార్పులు వంటి సమస్యలు ఎదురవుతాయి. ఈ సమస్య తీవ్రం అయితే.. లివర్ దెబ్బతింటుంది, ఎముకలు నొప్పికి కారణం కావచ్చు.
జీర్ణ సమస్యలు ఎదురవుతాయి.. మల్టీవిటమిన్‌లతో మీ శరీరాన్ని ఓవర్‌లోడ్ చేస్తే.. జీర్ణ సమస్యలు ఎదురవుతాయి. కొన్ని విటమిన్లు, మినరల్స్ అధిక మోతాదులో తీసుకుంటే.. ముఖ్యంగా ఐరన్, జింక్ వంటివి వికారం, కడుపులో తిమ్మిరి వంటి జీర్ణాశయాంతర సమస్యలను కలిగిస్తాయి. వేరే మందులతో రియాక్ట్ అవుతాయి.. కొన్ని విటమిన్లు, మినరల్స్.. వేరే మెడికేషన్‌తో రియాక్ట్ అయ్యే అవకాశం ఉంది. ఉదాహరణకు, విటమిన్ రక్తాన్ని పల్చగా మార్చే మెడిసిన్ రియాక్షన్‌లో జోక్యం చేసుకుంటుంది. కాల్షియం కొన్ని యాంటీబయా టిక్స్ శోషణను ప్రభావితం చేస్తుంది. ఇలాంటి రియాక్షన్స్‌ను నివారిండానికి.. అవి వాడే ముందు డాక్టర్‌ను సంప్రదించడం మేలు.
హైపర్విటమినోసిస్.. మన శరీరంలో ఏదైనా విటమిన్ స్థాయి ఎక్కువగా ఉంటే.. దాన్ని హైపర్విటమినోసిస్ అంటారు. ఆ విటమిన్ మీద ఆధారపడి.. వివిధ ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఉదాహరణకు, విటమిన్ 6 ఎక్కువైతే.. తిమ్మిరి, జలదరింపు వంటి నాడీ సంబంధిత సమస్యలు ఎదురవుతాయి.
రక్తస్రావం ప్రమాదం.. మన శరీరంలో విటమిన్ ఎక్కువైతే.. రక్తం గడ్డకట్టడంలో జోక్యం చేసుకుం టుంది. ఇది రక్తస్రావం రుగ్మతల ప్రమాదాన్ని పెంచుతుంది. రక్తం పలుచపడటానికి మెడిసిన వాడేవారిలో, రక్తం గడ్డకట్టే సమస్య ఉన్నవారికి.. ఇది మరింత ప్రమాదక రంగా మారే అవకాశం ఉంది. పోషక అసమతుల్యతకు దారితీస్తుంది.. ఒక పోషకాన్ని అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల.. కొన్నిసార్లు ఇతరుల పోషకాల అసమ తుల్యతకు దారితీస్తుంది. ఉదాహ ంణకు, అధిక మొత్తంలో కాల్షి యం తీసుకోవడం వల్ల మెగ్నీషి యం సమతుల్యత దెబ్బతింటు ంది, ఇది కండరాల తిమ్మిరి, గుండె దడ వంటి లక్షణా లకు దారితీస్తుంది.

అలసందలు తింటే ఈ సమస్యలు దూరం..

అలసందలు.. చాలా మంది వీటిని వాడతారు. వీటితో స్నాక్స్ చేయొచ్చు. పప్పు, కూరలు, గారెలు ఇలా ఎన్నో విధాలుగా తీసుకుంటారు. వీటితో పాటు కూడా ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయి. అలసందలు.. వీటిని చాలా మంది ఇష్టంగా తింటారు. అయితే, మిగతా గింజల్లో వీటిని ఎక్కువగా తినరు. కాబట్టి, కానీ, వీటిలోని పోషకాలు శరీరానికి చాలా మంచిది. అయితే, వీటిని ఎలా తినాలి. తింటే ఏయే లాభాలు ఉన్నాయో తెలుసుకోండి.
అలసందలు.. అలసందల్లో విటమిన్ ఎ, విటమిన్ సి, ఫోలేట్, ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని పెంచుతుంది. ప్రేగు కదలికలు మెరుగ్గా చేస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. వీటిలో కెరోటినాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్, యాంటీ ఆక్సడెంట్స్ పుష్కలంగా ఉంటాయి.
కంటి చూపు.. విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె, విటమిన్స్ బిలు సమృద్ధిగా ఉంటాయి. దీని వల్ల కంటి చూపు మెరుగ్గా చేసే విటమిన్ పుష్కలంగా ఉంది. ఇది కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా వయసు పెరిగా వచ్చే కంటి సమస్యల్ని దూరం చేస్తుంది.
బరువు తగ్గడం.. క్యాలరీలు తగ్గించుకోవాలనుకునేవారికి అలసందలు బెస్ట్. ఎందుకుంటే

ఇందులో కేలరీలు తక్కువగా ఉం టాయి. ఫైబర్ ఎక్కువగా ఉండడం వల్ల జీవక్రియ మెరుగ్గా ఉండి ఊబకాయాన్ని తగ్గిస్తుంది.
కండరాల ఆరోగ్యానికి.. అలసందల్లో ప్రోటీన్ ఉంటుంది. దీనిని తీసుకుంటే రోజువారీ ప్రోటీన్ అందుతుంది. కండరాల ఆరోగ్యానికి,

యాంటీ ఆక్సిడెంట్స్ ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి దీర్ఘకాలిక మంటను తగ్గిస్తుంది. సెల్ డ్యామేజ్‌ని తగ్గిస్తుంది. వీటిని ఎక్కువగా తీసుకుంటే కార్డియో వాస్కులర్ హెల్త్ బావుంటుంది.
అలసందల్లో కొవ్వు తక్కువగా ఉంటుంది. వీటిని తింటే గుండెకి చాలా మంచిది. రక్తపోటుని తగ్గిస్తుంది. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, ఐరన్ వంటి పెరుగుదలకి చాలా మంచిది.
గుండె సమస్యలకి.. అలసందలు తీసుకుంటే ఒత్తిడి తగ్గుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో

ఖనిజాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా పనితీరుకి చాలా మంచిది. వీటిని ఉడకబెట్టి బ్రేక్‌ఫాస్ట్ టైమ్‌లో తీసుకోవచ్చు. గ్రేవీ, కూరల్లా చేయొచ్చు. గుగ్గిల్లా తినొచ్చు. సూప్‌లో కూడా యాడ్ చేసుకోవచ్చు. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

కలోంజిని ఇలా తింటే...

బరువు తగ్గే విషయంలో చాలా మంది ట్రై చేస్తుంటారు. అలాంటప్పుడు కొన్ని ఫుడ్స్‌ని డైట్‌లో యాడ్ చేయాలి. వెయిట్ లాస్ అవ్వాలనే కోరిక చాలా మందికి ఉంటుంది. అందుకోసం మొదట ఫుడ్ తగ్గించడం, తర్వాత ఎక్సర్‌సైజ్ చేయడం ఇలాంటివి చేస్తుంటారు. వీటిపై కాస్తా విరక్తి వచ్చి సులభంగా తగ్గేందుకు ఆల్టర్నేటివ్స్ గురించి వెతుకుతుంటారు. అలాంటి ఫుడ్‌లో కలోంజి ఒకటి. మరి కలోంజిని ఎలా తింటే బరువు తగ్గుతారో ఈ ఆర్టికల్‌లో తెలుసుకోండి.
కలోంజి.. వీటినే నల్ల జీలకర్ర అంటారు.

ప్రాసెస్డ్ వాటర్. కాబట్టి, ఈ నీటిని అవాయిడ్ చేస్తే పొడి చర్మ సమస్య నుండి తప్పించుకోవచ్చు.
టెంపరేచర్.. పొడి చర్మం నుండి ఉపశమనం పొందడానికి మీరు స్నానం చేసే నీటి ఉష్ణోగ్రతని సరిగా చేయాలి. పెరిగిన చలితో వేడి వేడి నీటితో స్నానం చేస్తారు. దీని వల్ల చర్మం మరింత పొడి బారుతుంది. కాబట్టి, మరీ ఎక్కువగా వేడి ఉండకుండా గోరువెచ్చగా ఉండేలా చూడండి.
యాంటీ ఆక్సిడెంట్స్, ఒమేగా 3.. యాంటీ ఆక్సిడెంట్స్, ఒమేగా 3.. చర్మం పొడిగా ఉండకుండా ఉండేందుకు కొన్ని ఫుడ్స్ తీసుకోవాలి. మయో క్లినిక్ ప్రకారం, చర్మం ఆరోగ్యంగా కనిపించేలా చేసే ఒమేగా 3 ఫుడ్స్ ఎక్కువగా తినాలి. పొడి చర్మం ఉంటే.. చర్మం పొడిగా ఉన్నప్పుడు చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఈ టైమ్‌లో చాలా వరకూ ఉన్ని బట్టలు వేసుకోవడం మంచిది. దీని వల్ల చర్మం పొడి వాతావరణానికి ఎక్కువగా బహిర్గతమవ్వదు. అదే విధంగా చర్మాన్ని ఇబ్బంది పెట్టే స్కిల్క్ వంటి బట్టలు వేసుకోవద్దు. ఇక వీటితో పాటు హ్యూమిడి ఫైయర్ వాడడం, చేతులకి గ్లౌజెస్ వాడడం మంచిది. సాక్సులు వాడాలి. చర్మాన్ని ఎక్కువగా చలికి బహిర్గతవ్వనివ్వొద్దు. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధి చిన ఏ సమస్య ఉన్నా వైద్యు లను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

చలిలో చర్మం పొడిబారదు..

చలికాలంలో చాలా మంది చర్మం పొడిబారుతుంది. అలాంటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే సమస్య తగ్గుతుంది. అవేంటో తెలుసుకోండి.
చలికాలం రాగానే చాలా మంది చర్మ సమస్యలు ఎదుర్కొంటారు. చర్మం, పెదాలు, పాదాలు పగలడం వంటి సమస్యలతో బాధపడ తారు.
చలి పెరగ డం వల్ల చర్మం పొడిగా మారి దురద ఇతర సమస్యలకి కారణమవుతుంది. దీని నుంచి బయటపడేందుకు కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. అవేంటో తెలుసుకోండి. కొబ్బరినూనెలో గొప్పగుణాలు ఉంటాయి. ఇందులో ఎమోలియెంట్స్ చర్మ కణాలను మెరుగ్గా చేసి మృదువుగా చేస్తాయి. కొబ్బరి నూనెలో సంతృప్త కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి చర్మాన్ని తేమ, మృదువుగా చేస్తాయి. చలికాలంలో చర్మానికి నూనె రాసి పది నిమిషాల తర్వాత స్నానం చేయడం మంచిది.
పెట్రోలియం జెల్లీ.. పెట్రోలియం జెల్లీ ప్రోడక్ట్స్ పొడి చర్మాన్ని తగ్గిస్తాయి. ఈ వాసెలిన్ రాయడం వల్ల చర్మంపై ఓ లేయర్‌లా మాయిశ్చరైజేషన్ వస్తుంది. ఇది చర్మాన్ని పొడి బారే సమస్యని తగ్గిస్తుంది. చర్మాన్ని కాపాడుతుంది. దీంతో చర్మంపై పాచెస్ రాకుండా చూస్తాయి.
ఈ నీరు వద్దు.. పొడి చర్మానికి మరో కారణం క్లోరినేటెడ్, కెమికల్

యాసిడ్ రిఫ్లక్స్ తగ్గాలంటే..

యాసిడ్ రిఫ్లక్స్.. దీన్ని గ్యాస్ట్రో-ఓసోఫాగియల్ రిఫ్లక్స్ వ్యాధి అని కూడా పిలుస్తారు. ఇది చాలామంది ఎదుర్కొనే సాధారణ జీర్ణ సమస్య. కడుపులో యాసిడ్ అన్నవాహికలోకి తిరిగి వచ్చి గొంతు, ఛాతీలో మంటను కలగిస్తుంది.. ఈ చికాకునే యాసిడ్ రిఫ్లక్స్ అంటారు. లైఫ్‌స్టైల్ మార్పులు, చెడు ఆహార అలవాట్లు, మసాలాలు, కారం ఎక్కువగా తీసుకోవడం వంటి కారణాలు వల్ల.. యాసిడ్ రిఫ్లక్స్ సమస్య ఎదురవుతుంది. దీని వల్ల గొంతులో మంటగా ఉంటుంది, నోట్లో యాసిడ్ కనిపిస్తుంది, కడుపు నొప్పిగా ఉంటుంది, తేన్పులు కూడా బాగా వస్తుంటాయి, తీసుకున్న ఆహారం త్వరగా జీర్ణమవదు, ఛాతీ భాగంలో మంటగా అనిపిస్తుంది. యాసిడ్ రిఫ్లక్స్‌ను నివారించడానికి మీ డైట్‌లో కొన్ని ఆహార పదార్థాలు, డ్రింక్స్ చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు.
ఫైబర్ రిచ్ ఫుడ్స్.. ప్రతిరోజు మనం తీసుకునే డైట్‌లో ఫైబర్ కచ్చితంగా ఉండేలా చూసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మనం తీసుకున్న ఆహారం జీర్ణం అయ్యేందుకు ఫైబర్ అవసరం. మనం తగితంత ఫైబర్ తీసుకుంటే అధిక బరువు, కడుపులో గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు దూరం అవుతాయి. ఫైబర్ రిచ్ ఫుడ్స్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. మీ డైట్ ఫైబర్ అధికంగా ఉండే ఓల్ ఓట్స్, రైడ్ రైస్, పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు చేర్చుకోండి.

తేనె, నిమ్మరసం.. సిట్రస్ పండ్లు కొంతమంది వ్యక్తులలో యాసిడ్ రిఫ్లక్స్‌ను ప్రేరేపించినప్పటికీ, నిమ్మకాయను తక్కువగా తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది. నిమ్మకాయ నీళ్లలో తేనె కలిపి తీసుకుంటే శరీరంలోని %జూన% స్థాయిని సమతుల్యం అవుతుంది, తద్వారా ఎసిడిటీ తగ్గుతుంది. లేదా భోజనానికి ముందు ఖాళీ కడుపుతో దీన్ని తాగితే.. యాసిడ్ రిఫ్లక్స్‌కు చెక్ పెట్టవచ్చు.

అల్లం టీ.. అల్లంటీ.. యాసిడ్ రిఫ్లక్స్ సహా అనేక జీర్ణ సమస్యలకు గొప్ప ఔషధంలా పనిచేస్తుంది. అల్లం జీర్ణశయాంతర ప్రేగులలో మంటను తగ్గిస్తుంది, తద్వారా కడుపులోని యాసిడ్ అన్నవాహికలోకి తిరిగి ప్రవహించకుండా చేస్తుంది. అల్లంలో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు.. అజీర్తి సమస్యను కూడా దూరం చేస్తాయి. భోజనానికి ముందుగానీ, తర్వాత గానీ.. అల్లం టీ తాగితే.. జీర్ణక్రియకు మద్దతు ఇస్తుంది, యాసిడ్ రిఫ్లక్స్ తగ్గిస్తుంది, వికారంను నియంత్రిస్తుంది.

పైనాపిల్ జ్యూస్.. పైనాపిల్‌లో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియను ప్రోత్సహిస్తాయి, యాసిడ్ రిఫ్లక్స్‌ను నివారిస్తాయి. ఇందులో బ్రోమెలైన్ అనే ఎంజైమ్ ఉంటుంది, ఇది అన్నవాహిక, కడుపు లైనింగ్‌ను సున్నితంగా చేస్తుంది, యాసిడ్ రిఫ్లక్స్ వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. భోజనం తర్వాత ఒక చిన్న గ్లాసు పైనాపిల్ జ్యూస్ తాగితే.. జీర్ణక్రియకు సహాయపడుతుంది. యాసిడ్ రిఫ్లక్స్ అసౌకర్యాన్ని తగ్గిస్తుంది.



కిడ్నీల్లో రాళ్ళు తగ్గుతాయి..

మూత్రపిండాల్లో రాళ్ళు ఉంటే ఆ నొప్పి వర్ణనాతీతం. అనేక కారణాలతో ఈ సమస్య వస్తుంది. దీనికి ఆయుర్వేదంలో కొన్ని పరిష్కారాలు ఉన్నాయి. అవేంటో చూద్దాం. కిడ్నీల్లో రాళ్ళు చిన్నగా ఉన్నా వాటితో పడే ఇబ్బంది మామూలుగా ఉండదు. ఇవి చిన్నగా ఉన్నప్పుడు వెంటనే తగ్గించుకోవచ్చు. అదే పెద్దగా ఉంటే సర్జరీతో తగ్గించుకోవచ్చు. కిడ్నీల్లో రాళ్ళ సమస్యని దూరం చేసేందుకు కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. అందుకోసం ఆయుర్వేద డాక్టర్ కె.కులుదమన్ ఓ కషాయం గురించి చెబుతున్నారు. అదేంటో తెలుసుకోండి.
కావాల్సిన పదార్థాలు.. సంగన్ ఆకులు 2 గ్రాములు, పచ్చి ఉల్లిపాయ 2 టేబుల్ స్పూన్ల తరుగు, వరి గడ్డి 2 గ్రాములు, నీరు 300 మిల్లీ లీటర్లు, తయారీ విధానం.. నీటిని బాగా మరిగించి అందులో సంగన్ ఆకులు, పచ్చి ఉల్లిపాయ, వరి గడ్డి వేసి మరిగించాలి. ఇవన్నీ కూడా ఆయుర్వేద షాపుల్లో దొరుకుతాయి. వీటిని వేసి మరిగించి 100 మిల్లీ లీటర్లు అయ్యే వరకూ మరిగించండి. ఆ తర్వాత వడకట్టండి. ఈ డ్రింక్ తాగడం కాస్తా ఘాటుగా ఉంటుంది. అయితే, దీనిని తాగడం వల్ల చాలా వరకూ సమస్య తగ్గుతుంది.
బెనిఫిట్స్.. ఈ డ్రింక్ తాగితే నొప్పి, మూత్ర విసర్జనలో ఇబ్బంది వంటి సమస్యలు తగ్గుతుంది. దీనిని తాగిన 2, 3 రోజుల తర్వాత మూత్రనాళంలో నొప్పి తగ్గుతుంది. కిడ్నీల్లోని స్టోన్స్ తగ్గుతాయి. దీంతో పాటు..నీరు ఎక్కువగా తాగాలి. మంచి హెల్దీ డైట్ తీసుకోవాలి. లిక్విడ్స్ ఎక్కువగా తీసుకోవాలి. వీటితో పాటు బరువు తగ్గాలి. ఇక కిడ్నీ స్టోన్స్‌కి ఏదైనా చిట్కా వాడాలనుకు న్నప్పుడు ఆయుర్వేద నిపుణులని కలిసి వారి సలహా ప్రకారమే తీసుకోవాలి.



మందారపువ్వుతో టీ...

మందార పువ్వు మనందరికీ
తెలిసిందే. దీనిని తీసుకోవడం వల్ల అధిక రక్తపోటును కంట్రోల్ చేసుకోవచ్చు అని చెబుతున్నారు ఆయుర్వేద డాక్టర్. మందారపువ్వులో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. జుట్టు కోసం మందార నూనెని వాడుతున్నారు. దీనిని వాడడం వల్ల జుట్టు ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని వాడడం వల్ల ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద డాక్టర్ దీక్షా భావ్‌సర్ అంటున్నారు. మందారపువ్వు టీ తాగడం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయో తెలుసుకోండి. బెనిఫిట్స్.. ఈ మందారపువ్వుని వాడడం వల్ల షుగర్, ఆందళన, తలనొప్పి, కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేయడం, హార్మోన్ల సమస్యలు, హైబీపి, స్కిన్ ప్రాబ్లమ్స్‌ని దూరం చేస్తుంది. రక్తపోటు.. మందారపువ్వుల్లో ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి బాడీలోని కఫ, పిత్త దోషాన్ని బ్యాలెన్స్ చేస్తాయి. మందార పువ్వు మీ మనస్సుని ప్రశాంత పరుస్తుంది. మీ మనస్సుని తేలిగ్గా చేస్తుంది.
మందారపువ్వుల్లో ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి బాడీలోని కఫ, పిత్త దోషాన్ని బ్యాలెన్స్ చేస్తాయి. మందార పువ్వు మీ మనస్సుని ప్రశాంత పరుస్తుంది. మీ మనస్సుని తేలిగ్గా చేస్తుంది.
ఇతర బెనిఫిట్స్.. మందారలోని ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి మైగ్రేన్, మొటిమలు, చిగుళ్ళ సమస్యల్ని తగ్గిస్తుంది. రెగ్యులర్‌గా తాగితే జీర్ణ సమస్యలు, కడుపు సంబంధిత సమస్యలు దూరమవుతాయని చెబుతున్నా రు నిపుణులు.
కావాల్సిన పదార్థాలు.. మందారపువ్వు, అర్జున బెరడు, బెల్లం పొడి, నల్లమిరియాలు, యాలకులు. 1 మందారపువ్వు, 3 గ్రాముల బెరడు పొడి, 1 టీ స్పూన్ నల్లమిరియాల పొడి, 1 గ్రాము శొంఠి పొడి, 1 గ్లాసు నీటిలో వేసి అరగ్లాసు అయ్యే వరకూ మరిగించి.. దీనిని 12 వారాల పాటు తాగితే కచ్చితంగా బీపి లాంటి సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు.

100 ఏళ్లు గ్యారెంటీగా..!

బ్లూ జోన్‌లలో నివసించే వ్యక్తులు ప్రపంచంలోని ఇతర ప్రాంతాల ప్రజల కంటే ఎక్కువ కాలం జీవిస్తున్నారు. ఈ ప్రాంతంలో నివసించే వారికి.. గుండె జబ్బులు, క్యాన్సర్, డయాబెటిస్, అధిక బరువు వంటి సమస్యలు కూడా చాలా తక్కువగా ఉంటున్నాయి. బ్లూ జోన్ ఏరియాలో చాలా మంది ప్రజలు 100 ఏళ్లకు పైగా ఆరోగ్యంగా జీవిస్తున్నారు. ఈ బ్లూ జోన్‌లో 5 ప్రదేశాలు ఉన్నాయి. గ్రీస్‌లోని ఇకారియా, జపాన్‌లోని ఒకినావా, ఇటలీ సార్డినియాలోని ఓగ్లియాస్ట్రా ప్రావిన్స్, కాలిఫోర్నియాలోని లోమా లిండాలోని సెవెంత్-డే అడ్వెంటిస్ట్ కమ్యూనిటీ, కోస్టారికాలోని నికోయా పెనిన్సులా ఈ బ్లూ జోన్ కిందకు వస్తాయి. బ్లూ జోన్‌లో నివసించే వ్యక్తుల ఆహార అలవాట్లు, కుటుంబం, సామాజిక వర్గాలతో సంబంధాలు, విశ్రాంతి వంటి కార ణాల వల్ల ఎక్కువ కాలం నివసిస్తున్నారని నిపు ణులు అంచనా వేస్తున్నారు. బ్లూ జోన్‌లో నివ సించే.. ప్రజల ఆహార అలవాట్ల ఆధారంగా నేషనల్ జియోగ్రాఫిక్ ఫెలో, రచయిత డాన్ బ్యూట్నర్.. బ్లూ జోన్ డైట్‌ను ప్రతిపాదించారు. బ్లూ జోన్ డైట్‌లో ప్రధానంగా.. ఆ ప్రాంతాల్లో నివసించే ప్రజలు తినే ఆహారాలు ఉంటాయి. ఇది యాక్టివ్ లైఫ్‌స్టైల్‌ను మెయింటేన్ చేయడా నికి, దీర్ఘకాలం పాటు ఆరోగ్యంగా.. నివసించడానికి ఇది సహాయ పడుతుంది. మాంసం, డైరీ ఉత్పత్తులు ఎక్కువగా ఉంటాయి. ప్రాసెస్ చేసిన ఆహారాలు తీసుకోరు. ఎక్కువగా పచ్చి ఆహార పదార్థాలకు ప్రాముఖ్యత ఇస్తుంటారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకపల్లి రెండెప్ప

ఎమ్మెల్సీ అభ్యర్థి సామా రామ్మోహన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి-మంత్రి శ్రీధర్ బాబు

శంషాబాద్, (లోకల్ గైడ్): రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలు చూసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు మేధావులు, విద్యా వంతులు మద్దతునిస్తూ తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని గురువారం శంషాబాద్‌లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నరసింహా రెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామా రామ్మోహన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పాలనకు మద్దతుగా నిలుస్తూ విద్యావంతులు, ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి తమ అమూల్యమైన మద్దతు తెలపాలని కోరారు. రాబోయే ఎన్నికల కోసం పార్టీ శ్రేణులన్నీ సమన్వయంతో సన్నద్ధం కావాలని నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మండల, డివిజన్ కమిటీలు పూర్తి చేసుకొని పార్టీని బలోపేతం చేస్తూ అభ్యర్థి గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐపీసీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ గారు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, టి. రామ్మోహన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, మనోహర్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మేయర్ల్ మల్కాజ్ గిరి జిల్లా డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు దార సింగ్ జాదవ్, పీసీసీ నాయకులు, జిల్లా నాయకులు, మండల, డివిజన్ అధ్యక్షులు వివిధ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టస్సార్ పట్టు పురుగుల పెంపకం కేంద్రాలను పరిశీలించిన సర్పంచ్ హసీనా భాను అక్బర్ ఖాన్

పట్టు రైతులకు పంచాయతీ తరపున పూర్తి సహకారం -- సర్పంచ్ హామీ

భూపాలపల్లి :(లోకల్ గైడ్ ప్రతినిధి) : గ్రామంలో నిర్వహిస్తున్న టస్సర్ పట్టు పురుగుల పెంపక కేంద్రాన్ని మరియు పంట పొలాలను స్థానిక గ్రామ సర్పంచ్ హసీనా భాను అక్బర్ ఖాన్ గురువారం నాటి రోజున క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పట్టు పురుగుల పెంపకం, వాటి ఎదుగుదల విధానం మరియు రాబడి దిగుబడి వివరాలను రైతులకు అడిగి తెలుసుకున్నారు. పట్టు పురుగులకు సోకుతున్న రకరకాల వ్యాధులు, కీటకాల ఉధృతి గురించిన సమస్యలను రైతులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కార మార్గాలు మరియు రైతులకు ఎదురవుతున్న పలు ఇబ్బందులపై ఆమె వివరంగా మాట్లాడారు. సర్పంచ్ హసీనా భాను అక్బర్ ఖాన్ మాట్లాడుతూ మన గ్రామంలో పట్టు పరిశ్రమను నమ్ముకుని ఉపాధి పొందుతున్న రైతులకు పంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తాం. పట్టు పురుగులకు వ్యాధులు రాకుండా సంబంధిత సెరికల్చర్ శాఖ అధికారులతో మాట్లాడి, అవసరమైన మందులు, సలహాలు త్వరలోనే అందుబాటులోకి తెస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హసీనా భాను అక్బర్ ఖాన్, వార్డు సభ్యులు, మొహమ్మద్,నల్లబుగా సమ్మయ్య స్థానిక నాయకులు మరియు పట్టు రైతులు పాల్గొన్నారు.

టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్‌గా ఉన్నం సుబ్బారావు నియామకం.



హైదరాబాద్, **(లోకల్ గైడ్):** రాష్ట్రవ్యాప్తంగా న్యాయ విభాగాన్ని బలోపేతం చేయడం, న్యాయవాదుల భాగస్వామ్యాన్ని పెంపొందించడమే లక్ష్యమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) లీగల్ సెల్ వైస్ చైర్మన్ ఉన్నం సుబ్బారావు అన్నారు. గురువారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) లీగల్ సెల్ వైస్ చైర్మన్ గా ఉన్నం సుబ్బారావు నియమితులయ్యారు. ప్రస్తుతం ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ తెలంగాణ స్టేట్ హెడ్ (సి ఏ), టీపీసిసి ఇంటలెక్చువల్ సెల్ వైస్ చైర్మన్ గా ఉన్నారు.రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ న్యాయ విభాగాన్ని మరింత పటిష్ఠం చేయడం, సంస్థాగత కార్యకలాపాలను విస్తరించడం, న్యాయవాదులు, న్యాయ నిపుణుల భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో భాగంగా ఈ నియామకం చేపట్టారు. టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర, జిల్లా స్థాయి విభాగాల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడంతో పాటు, క్షేత్రస్థాయిలో న్యాయ విభాగం కార్యకలాపాలను మరింత విస్తృతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించనుంది. దీనిలో భాగంగా గాంధీభవన్లో తెలంగాణ స్టేట్ లీడర్ సెల్ ఆధ్వర్యంలో ఆల్ డిస్ట్రిక్ ఎగ్జిక్యూటివ్ కమిటీస్తో మీటింగ్ ఏర్పాటు చేసి భవిష్యత్తు ప్రకటించనున్నారు. టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ శ్రీ పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో సమన్వయంతో పనిచేస్తూ న్యాయ విభాగం సంస్థాగత బలోపేతం, న్యాయవాదుల సంక్షేమం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, న్యాయ అవగాహన కార్యక్రమాల విస్తరణకు ఉన్నం సుబ్బారావు కృషి చేయనున్నారు. ముఖ్యంగా రాజ్యాంగ విలువల పరిరక్షణ, ప్రజాస్వామ్య సూత్రాల పటిష్ఠత, సామాజిక న్యాయం, సామాన్య ప్రజలకు న్యాయ సహాయం అందుబాటులోకి తీసుకురావడం వంటి అంశాలకు టీపీసీసీ లీగల్ సెల్ ప్రాధాన్యం ఇవ్వనుంది. రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులతో బలమైన నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం, జిల్లా స్థాయి కమిటీలను క్రియాశీలకంగా తీర్చిదిద్దడం, న్యాయపరమైన అంశాలపై సమష్టిగా స్పందించే వ్యవస్థను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ముందుకు సాగనుందన్నారు. ఉన్నం సుబ్బారావు నియామకంతో టీపీసీసీ లీగల్ సెల్ సంస్థాగత నిర్మాణం మరింత బలోపేతమై, రాష్ట్రవ్యాప్తంగా న్యాయ విభాగం కార్యకలాపాల విస్తరణకు కొత్త ఊపు లభిస్తుందని భావిస్తున్నారు...ఈ సందర్భంగా అనునిత్యం అండగా ఉంటూ ప్రోత్సహిస్తున్న ఏ ఐ సి సి సెక్రటరీ & ఒడిస్సా స్టేట్ కాంగ్రెస్ ఇంచార్జ్ జెట్టి కుసుమ కుమార్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఉన్నం సుబ్బారావు కృతజ్ఞతలు తెలిపారు.

భర్త,బంధువుల దాడితో భార్య మృతి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి



చౌటుప్పల్, అక్టోబర్ 22, (లోకల్ గైడ్): చౌటుప్పల్ మండలం మల్కాపూర్ గ్రామంలో వివాహిత ప్రియాంక మాల్ (26) మృతి చెందారు. చౌటుప్పల్ సీఐ జి. మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం రాజస్థాన్ రాష్ట్రం బార్మేర్ జిల్లా సోమేసరా నయా గ్రామానికి చెందిన ప్రియాంక మాల్, తన భర్త పరాస్ మాల్‌తో కలిసి మల్కాపూర్‌లో నివాసం ఉంటూ కిరాణా దుకాణం నిర్వహిస్తున్నారు.ఈ నెల 21వ తేదీ రాత్రి భర్త, అత్తమామలు ఆమెపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడడంతో ఆమెను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని మలక్‌పేట యశోద ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం 22 ఉదయం 10:15 గంటలకు ప్రియాంక మృతి చెందారు.ఈ ఘటనపై గ్రామపంచాయతీ కార్యదర్శి జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకునేందుకు దర్యాప్తు చేపట్టినట్లు సీఐ మన్మధ కుమార్ తెలిపారు.

యాసంగిలో 'వరి' వద్దు ఆధునిక పద్ధతుల్లో ' ఆరుతడి ' పంటలతోనే లాభాల పంట

పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 22(లోకల్ గైడ్) : ప్రస్తుత ఎల్ నినో (ఎలా నీనోట్లో) పరిస్థితుల నేపథ్యంలో వర్షపాతం తగ్గడం, భూగర్భ జలమట్టాలు పడిపోవడంతో వ్యవసాయ శాఖ రైతులకు కీలక హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా రాబోయే యాసంగి (రబీ) సీజన్‌లో నీటి వినియోగం ఎక్కువగా ఉండే వరి పంటకు బదులుగా అందుబాటులో ఉన్న నీటి వనరులను బట్టి ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలను ఎంచుకోవాలని అధికారులు గట్టిగా సూచిస్తున్నారు. రైతులు ఈ కరువు పరిస్థితులను తట్టుకుని, పెట్టుబడి నష్టపోకుండా తక్కువ సాగు వ్యయం తో గరిష్ట లాభాలు సాధించేందుకు వీలుగా ఆయా ఆరుతడి పంటల కాలపరిమితి, సగటు దిగుబడి, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తాజా కనీస మద్దతు ధరల (ఎం స్ బి రేట్స్ 2026-27) వివరాలతో పాటు నీటిని, పెట్టుబడిని పొదుపు చేసే ఆధునిక సాగు పద్ధతుల సమగ్ర సమాచారం : ప్రత్యామ్నాయ పంటల వివరాలు & మద్దతు ధరల (యాసంగి 2026-27) నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పుడు, గరిష్ట మార్కెట్ ధర మరియు తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను ఎంచుకోవడమే రైతులకు లాభదాయకం. 1. నువ్వులు (సేశామ్యూమ్) --- అత్యధిక వాణిజ్య విలువ గల పంట మేలైన విత్తన రకాలు: శ్వేత (గౌరీ), యెలమంచిలి-1, యెలమంచిలి-61 పంట కాలపరిమితి & దిగుబడి: 80 -- 85 రోజులు । ఎకరానికి 3 -- 4 క్వింటాళ్లు మద్దతు ధర (ఎం స్ పీ 2026-27): క్వింటాలుకు ?10,346 (ప్రత్యామ్నాయ పంటలన్నింటిలో కెల్లా అత్యధిక ధర) కీలకమైన నీటి అవసర దశలు: పూత దశ కాయలు ఊరే దశ. యాసంగి చివర్లో వచ్చే ఉష్ణోగ్రతలకు ఇది బాగా తట్టుకుంటుంది. 2. పెసర (గ్రీన్ గ్రామ) మినుము (బ్లాక్ గ్రామ) --- భూమి సారాన్ని పెంచే పంటల్ను మేలైన విత్తన రకాలు: పెసర: ఎం జీ జీ 295, ఎం జీ జీ 348, గ్ 42। మినుము: ల్ బి జీ 752, ల్ బి జీ 787,ఖ్ఖ 31న్ పంట కాలపరిమితి & దిగుబడి: 65 -- 85 రోజులు । ఎకరానికి 5 -- 7 క్వింటాళ్లు మద్దతు ధర (ఎం స్ పీ 2026-27): పెసరకు ?8,780, మినుముకు ?8,200 (క్వింటాలుకు) కీలకమైన నీటి అవసర దశలు: పూత ప్రారంభ దశ మరియు కాయలు ఊరే దశ. 3. పొద్దుతిరుగుడు (సన్ఫ్లవర్) మేలైన విత్తన రకాలు: కే బి స్ హోయ్ 44, 53, 78, న్ డి స్ హోయ్ 1012, ణ=నాన 1 పంట కాలపరిమితి & దిగుబడి: 90 -- 100 రోజులు । ఎకరానికి 8 -- 10 క్వింటాళ్లు మద్దతు ధర (ఎం స్ పీ 2026-27): క్వింటాలుకు ?8,343 కీలకమైన నీటి అవసర దశలు: మొగ్గ దశ, పూత వికసించే దశ గింజ గట్టిపడే దశ. 4. వేరుశనగ (గ్రౌండనుట్) --- ఎకరానికి అత్యధిక ఆదాయం ఇచ్చే అవకాశం మేలైన విత్తన రకాలు: కే 6 (కదిరి-6), ఖ్ఘఒఅతీఅ-9, వశిష్ట(టీసీగ్స్ 1694) జీ 201, నారాయణి పంట కాలపరిమితి & దిగుబడి: 105 -- 115 రోజులు । ఎకరానికి 10 -- 12 క్వింటాళ్లు మద్దతు ధర (ఎం స్ పీ 2026-27): క్వింటాలుకు ?7,517 కీలకమైన నీటి అవసర దశలు: పూత దశ (25వ రోజు), ఊడలు దిగే దశ (45వ రోజు) కాయ ఊరే దశ. 5. శనగ (గ్రామ / చిక్కెపే) మేలైన విత్తన రకాలు: జె ఏ ఐ 9218, జె జీ 11, న్ బిఈ జీ 3, కే ఏ కే 2 పంట కాలపరిమితి దిగుబడి: 95 -- 110 రోజులు । ఎకరానికి 8 -- 10 క్వింటాళ్లు మద్దతు ధర (ఎం స్ పీ 2026-27): క్వింటాలుకు ?5,875 కీలకమైన నీటి అవసర దశలు: పూత దశ కాయ తొడుగు/గింజ కట్టే దశ. 6. తృణధాన్యాలు (జొన్న మొక్కజొన్న) రబీ జొన్న (సాఘుమ్): సి స్ ఎం 216=, వీ 35-1 (మల్దండి) । 110 -- 120 రోజులు । మద్దతు ధర ?4,023 (ఎకరానికి 12--15 క్వింటాళ్ల దిగుబడి) మొక్కజొన్న (మైజ్):డి హోయ్ ఎం -117, డి హోయ్ ఎం -121, డి హోయ్ ఎం -206 । 115 -- 125 రోజులు । మద్దతు ధర ?2,410 (ఎకరానికి 25--30 క్వింటాళ్ల భారీ దిగుబడి) ఖర్చు మరియు నీటిని ఆదా చేసే ఆధునిక సాగు పద్ధతులుఎల్ నినో వల్ల ఏర్పడే నీటి కొరతను అధిగమించేందుకు సాంప్రదాయ పద్ధతులకు స్వస్తి పలికి, ఈ క్రింది ఆధునిక పద్ధతులను ద్వారా నీరు వృధా చేయకుండా తక్కువ పెట్టుబడి తో మంచి లాభాలను పొందవచ్చు

ఎల్ నినో హెచ్చరిక

వాటి వివరాలు : మొక్కజొన్న, జొన్న పంటల్లో 'జోడు సాలు పద్ధతి' (పైరెడ్ రౌ సిస్టం)ఈ విధానంలో రెండు వరుసల మధ్య దూరాన్ని తగ్గించి (సుమారు 45 సెం.మీ.), ప్రతి రెండు వరుసల జంట తర్వాత ఎక్కువ ఖాళీ స్థలాన్ని (సుమారు 75 నుండి 90 సెం.మీ.) వదులుతారు. 30-35% నీటి ఆదా: వెడల్పాటి స్థలం ఉన్న వరుసల మధ్య మాత్రమే నీటి కాల్వలు చేయడం వల్ల నీరు వృధా కాకుండా ఆదా అవుతుంది. అదనపు ఆదాయం: మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో పెసర, మినుము లేదా నువ్వులను అంతర పంటలుగా వేసి అదనపు లాభాలు పొందవచ్చు. వరి పొలాలలో 'జీరో టిల్లేజ్' (భూమిని దున్నకుండా చేసే వ్యవసాయం)యాసంగిలో వరి వేయని వరి పొలాలలో (రైస్ ఫేల్లోస్) వరి కోతలు పూర్తికాగానే, నేలలోని పదును ఆరిపోకముందే ట్రాక్టర్లతో దున్నకుండా నేరుగా మొక్కజొన్న, జొన్న, మరియు పొద్దుతిరుగుడు పంటలను విత్తుకోవాలి. 4,000 - ?5,000 పెట్టుబడి ఆదా: దుక్కి దున్నడం, గట్లు వేయడం వంటి ఖర్చులు పూర్తిగా తప్పుతాయి. తేమ సంరక్షణ: భూమిని దున్నకపోవడం వల్ల నేలలోని సహజ తేమ ఆవిరి కాకుండా ఉంటుంది. దీనివల్ల ప్రారంభ దశలో 1-2 తడుల నీటి అవసరం తప్పుతుంది.కీలక సమగ్ర యాజమాన్య పద్ధతులువిత్తన శుద్ధి పోషకాలు: పప్పుధాన్యాల పంటలైన శనగ, పెసర, మినుములకు విత్తేటప్పుడే రైజోబియం సంస్కృతితో విత్తన శుద్ధి చేయడం ద్వారా సత్రజని స్థిరీకరణ జరిగి ఎరువుల ఖర్చు తగ్గుతుంది. వేరుశనగలో ఊడలు దిగే 40-45 రోజుల దశలో ఎకరానికి 200 కిలోల జిప్సం వేయడం వల్ల కాయ లోపల గింజ గట్టిగా ఊరుతుంది. సకాలంలో రక్షణ చర్యలు: మొక్కజొన్నలో ఆశించే ప్రధాన శత్రువైన కత్తెర పురుగు నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రా. లీటరు నీటికి కలిపి సుడులలో పడేలా పిచికారీ చేయాలి.పొద్దుతిరుగుడులో గింజ గట్టిపడటానికి పూత దశలో బోరాన్ 2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయడం.ఆమోదయోగ్యమైన చర్య. వరి పొలాలలో జీరో టిల్లేజ్ పద్ధతిని, నీటి లభ్యతను బట్టి జోడు సాలు పద్ధతిని పాటిస్తూ, తక్కువ నీటితో మరియు తక్కువ సాగు వ్యయం తో ఈ ఎల్ నినో కరువు సీజన్‌ను కూడా రైతులు లాభసాటిగా మార్చుకోవచ్చు.

ఎల్‌నినో ఎఫెక్ట్.. ఉపాధి హామీ పనులపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం..!

ఎల్‌నినో ప్రభావంతో ఎండల తీవ్రత పెరిగి, వర్షాలు తగ్గే పరిస్థితులు ఏర్పడితే ప్రజలకు నీటి ఎద్దడి తలెత్తకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సీతక్క తెలిపారు. తాగునీటి సరఫరాకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకునేలా అధికారులకు సూచనలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టి భవిష్యత్తు అవసరాలకు నిల్వ చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ములుగు: ఎల్‌నినో ప్రభావంతో ఎండల తీవ్రత పెరిగి, వర్షాలు తగ్గే పరిస్థితులు ఏర్పడితే ప్రజలకు నీటి ఎద్దడి తలెత్తకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సీతక్క తెలిపారు. తాగునీటి సరఫరాకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకునేలా అధికారులకు సూచనలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టి భవిష్యత్తు అవసరాలకు నిల్వ చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

రామప్ప చెరువులో 29 అడుగుల నీటి నిల్వ

ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని రామప్ప చెరువు, అక్కడి డీఫ్లోరైడేషన్ ప్రాజెక్టును మంత్రి సీతక్క పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువులో ప్రస్తుతం 29 అడుగుల మేర నీరు అందుబాటులో ఉందని తెలిపారు. గోదావరి నుంచి నీటిని పంపింగ్ చేసి చెరువులు, పరిసర ప్రాంతాలకు సరఫరా చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. నీటి నిల్వలు, సరఫరా అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరో రెండు రోజుల్లో నీటిని విడుదల చేసేలా సంబంధిత అధికారులను మంత్రి సూచించారు.రామప్ప చెరువులోని నీటిని డీఫ్లోరైడేషన్ ప్రాజెక్టు ద్వారా శుద్ధి చేసి ములుగు, వెంకటాపురం, గోవిందరావుపేట, మల్లంపల్లి పరిసర ప్రాంతాలతో పాటు భూపాలపల్లి జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గ్రామాల్లో నీటి లభ్యత, చెరువుల పరిస్థితి, భూగర్భ జలమట్టాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

ఉపాధి హామీ పనులతో నీటి సంరక్షణ

వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేయడం, భవిష్యత్తు అవసరాలకు నిల్వ చేసుకోవడం అత్యంత కీలకమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఇంకుడు గుంతలు, ఊటకుంటలు, నీటి కుంటలు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, చెరువుల పునరుద్ధరణ, బోర్ల రీచార్జ్ వంటి పనులను విస్తృతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో నీటి సంరక్షణ పనుల ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలను కూడా వినియోగించుకోవచ్చని తెలిపారు. సర్పంచులు, గ్రామస్థులు ఈ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కోరారు.

ప్రకృతి వైపరీత్యాలపై రాజకీయాలు వద్దు

అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి పరిణామాలను పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాదని సీతక్క అన్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ఎదురయ్యే సవాళ్లను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం సరికాదని వ్యాఖ్యానించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.

తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

సాగునీటి అవసరాలతో పాటు ప్రజలకు తాగునీరు అందించడమే ప్రథమ ప్రాధాన్యమని మంత్రి స్పష్టం చేశారు. రామప్ప--లక్నవరం కాలువ వంటి ప్రతిపాదిత ప్రాజెక్టులతో పాటు ప్రత్యామ్నాయ నీటి వనరుల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని ప్రజలకు మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు.

బేడ బుడగ జంగాల ఆధ్వర్యంలో ఖమ్మం పాకబండ బజార్‌లో ఘనంగా దుర్గామాత శోభాయాత్ర

శ్రీ నవదుర్గా ఉత్సవ కమిటీ చైర్మన్ కడవంచి బిచ్చాపతి, వైస్ చైర్మన్ వస్తం తిరుపతిరావు

లోకల్ గైడ్ (ప్రతినిధి)

ఖమ్మం, అక్టోబర్ 21: ఖమ్మం నగరంలోని పాకబండ బజార్ బేడ బుడగ జంగాల కాలనీలో శ్రీ నవదుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత విగ్రహాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. అమ్మవారి నామస్మరణలు, భక్తుల జయజయధ్వానాలతో నగరంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కోలాటాలు ఆడుతూ, అమ్మవారి పాటలకు డీజే నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా ముందుకు సాగారు. పాకబండ బజార్ నుంచి ప్రారంభమైన శోభాయాత్ర ఖమ్మం నగరంలోని వివిధ ప్రాంతాల మీదుగా కొనసాగింది. అనంతరం ధంసలాపురం చెరువు నిమజ్జన ఘాట్ వద్ద దుర్గామాత విగ్రహాన్ని నిమజ్జనం చేసి భక్తులు అమ్మవారికి భక్తిపూర్వకంగా వీడ్కోలు పలికారు. శ్రీ నవదుర్గా ఉత్సవ కమిటీ చైర్మన్ కడవంచి బిచ్చాపతి, వైస్ చైర్మన్ వస్తం తిరుపతిరావు ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించడంతో పాటు భవానీ స్వాములతో భజన కార్యక్రమాలు, కోలాటాలు ఏర్పాటు చేశారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు సిరిగిరి కృష్ణంరాజు, సాయి, మణికంఠ, చెర్రీ, తరుణ్, ఎస్. సాయి, దుర్గా, భవానీ, అన్నపూర్ణ, చాముండేశ్వరి, మారెమ్మ తదితరులు పాల్గొన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

పండుగ సాయన్న సేవలు చిరస్మరణీయం అదనపు కలెక్టర్: భాస్కరరావు

ఘనంగా 174వ జయంతి వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి భువనగిరి అక్టోబర్ 22, (లోకల్ గైడ్): గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ముఖ్య అతిథిగా హాజరై పండుగ సాయన్న చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పండుగ సాయన్న సమాజంలోని పేదలు, బలహీన వర్గాల ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన జీవితం, పోరాట స్ఫూర్తి, సమాజం పట్ల ఆయన చూపిన నిబద్ధత నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా బీసీ సంక్షేమ అధికారి సుబ్బారెడ్డి, కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, కుల సంఘ నాయకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\